వుదయం

పటాన్చెరు సర్కిల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

రామచంద్రపురం
అక్టోబర్ 17:(వుదయం)

పటాన్చెరు సర్కిల్ కార్యాలయంలో ఈరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ ఇన్చార్జి డిప్యూటీ కమిషనర్ కె. కావ్య పాల్గొని వేడుకలను నిర్వహించారు. కార్యాలయ
సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

ఆల్వాల్ శోభా గార్డెన్స్‌లో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రత్యేక డ్రైవ్

రాబోయే శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలను పురస్కరించుకొని, భారతీయ జనతా పార్టీ ఆల్వాల్ 195కాణాజిగూడ డివిజన్ అధ్యక్షులు శ్రీ గోగూరి శ్రీధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని శోభా గార్డెన్స్‌లో ప్రత్యేక పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలువురు పట్టభద్రులు తమ పేర్లను ఓటరుగా నమోదు చేసుకున్నారు. డివిజన్ ఎన్‌రోల్‌మెంట్ కన్వీనర్ శ్రీధర్ గారు, సందీప్ గారు, ఎస్సీ మోర్చా జిల్లా ex అధ్యక్షులు శ్రీ మురళీకృష్ణ గారు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు శ్రీ గోగూరి శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో విద్యావంతుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవడానికి ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.
డివిజన్ పరిధిలో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా నమోదు చేయించడమే లక్ష్యంగా బీజేపీ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి పట్టభద్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

దుద్దెడ లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో కల్కి యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

అన్నదాతలుగా నర్ర సంతోష్ యాదవ్, సాయి యాదవ్ బ్రదర్స్

వుదయం న్యూస్
కొండపాక ప్రతినిధి అక్టోబర్ 17

దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని కొత్త వాడకట్టు కాలనీలో కల్కి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నదాతలుగా నర్ర సంతోష్ యాదవ్, సాయి యాదవ్ బ్రదర్స్ వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

దాడి కేసులో నిందితుడి అరెస్ట్.. రిమాండ్

దుబ్బాక ప్రతినిధి,
అక్టోబర్ 17, వుదయం :

దాయాదుల మధ్య ఆస్తి తగాదాల నేపథ్యంలో వ్యక్తిపై దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపారు. శుక్రవారం దుబ్బాక పట్టణంలోని ఓ కల్లు కాంపౌండ్ లో ఆరేపల్లి గ్రామానికి చెందిన తోట్ల యాదగిరిపై అతని సమీప బంధువు తోట్ల సత్తయ్య కల్లు సీసాతో దాడి చేశాడు. ఆస్తి గొడవల నేపథ్యంలో తలపై, ముఖంపై దాడి చేయడంతో యాదగిరి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడి భార్య రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడు తోట్ల సత్తయ్యపై హత్యాయత్నం కేసు పెట్టి శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

నంగునూరు: బతుకమ్మ, దసరా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ఎస్ఐ

నంగునూరు
అక్టోబర్ 17 వుదయం

సద్దుల బతుకమ్మ, దసరా పండుగ, దుర్గామాత ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్ నంగునూరు మండల ప్రజలకు సూచించారు. వేడుకల్లో మహిళలను గౌరవించాలని, చిన్నారులను జాగ్రత్తగా గమనించాలని అన్నారు. వేడుకల్లో డీజే సౌండ్ తో ఇతరులకు ఇబ్బంది కలిగించొద్దని పేర్కొన్నారు. చెరువుల వద్ద నిమజ్జనం సమయంలో అప్రమత్తంగా ఉండాలని వివరించారు. వేడుకల్లో ఇబ్బందులు తలెత్తితే తక్షణమే డయల్ 112 కు కాల్ చేయాలని కోరారు. మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

చండి అవతారంలో అనుగ్రహించిన కనక దుర్గమ్మ అమ్మవారు

నిజాంపేట్,
అక్టోబర్ 17,(వుదయం ప్రతినిధి),

నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట గ్రామంలో వెలిసిన కనకదుర్గమ్మ అమ్మవారి దేవీ నవరాత్రులలో భాగంగా శనివారం రోజు చండీ అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారికి స్వాగతం పలికి ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి శేష వస్త్రముతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాసరెడ్డి , ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం పంతులు వేద ప్రవచనాల మధ్య అమ్మవారి దేవీ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఇక్కడి నవరాత్రి ఉత్సవాలను చూస్తూ ఉంటే బెజవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలను చూసినట్లు ఉందన్నారు.
అమ్మవారి అలంకరణ ఎంతో సర్వాంగ సుందరంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు. అమ్మవారి దయానుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుసి పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలన్నారు. దేశంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటిని, విద్యుత్తును వృధా చేయొద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొలన్ లీడర్ నరసింహారెడ్డి, ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావూరి మల్లేశ్వరరావు, నిజాంపేట సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, 275 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసు వరగాని 276వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి), గాజులరామారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు టేకుల ప్రవీణ్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కొలన్ లక్ష్మారెడ్డి, ఏలూరి సత్య నాని, లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి, రాజు, కృష్ణ, నాయుడు, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో శాంతిభద్రతలపై ప్రత్యేక నజర్

నూతన సీఐగా బాధ్యతలు
చేపట్టిన పి. కిరణ్
నేరాల కట్టడికి పటిష్ఠ చర్యలు
అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టీకరణ
ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం
చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

వుదయం ప్రతినిధి
ఘట్‌కేసర్ అక్టోబర్ 17

ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి. కిరణ్ బాధ్యతలు స్వీకరించారు. పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు. 2012 బ్యాచ్‌కు చెందిన కిరణ్ గతంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు విభాగాల్లో విధులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఘట్‌కేసర్‌కు వచ్చారు.నేరస్తులకు చెక్..ప్రజలకు భరోసా!పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పెద్దపీట వేస్తామని సీఐ కిరణ్ స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పేర్కొన్నారు.ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకతపోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తామని వివరించారు.ప్రజల సహకారంతోనే నేరాల కట్టడి!పోలీస్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిఘా పెంచుతామని సీఐ కిరణ్ వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే నేరస్తుల విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల రక్షణే ప్రధాన ధ్యేయంగా, చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తూ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని నూతన సీఐ పి. కిరణ్ తెలిపారు...

జుక్కల్‌లో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు

పతి పక్షం బురదజల్లే ప్రయత్నం, ఖీడ్ ను ఎప్పుడూ పట్టించుకున్నారు.
10 సంవత్సరకాలంలో ఎక్కడ అభివృద్ధి చేయలేరు,
ఇప్పుడు,మాపై బురద జల్లడమే మి పనిగా పెట్టుకున్నారు.
- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్,
అక్టోబర్ 17:(వుదయం)

నారాయణఖేడ్ మండల పరిధిలోని జుక్కల్ గ్రామ శివారులో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.జుక్కల్ గ్రామ శివారులో ఆధునిక క్రీడా సదుపాయాలతో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం నిర్మాణం కోసం గతంలో రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రతిపాదనల మేరకు 2026-27 ఆర్థిక సంవత్సరానికి తొలి విడతగా రూ.5 కోట్ల నిధులకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. మంజూరైన నిధులతో స్టేడియం నిర్మాణానికి అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ అధికారులను ప్రభుత్వం ఆదేశించినట్లు వివరించారు. పనులు ప్రారంభమైన అనంతరం మరో రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వం తెలిపినట్లు వెల్లడించారు. యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలుజుక్కల్ గ్రామ శివారులో స్టేడియం నిర్మాణం పూర్తయితే నారాయణఖేడ్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువతకు మెరుగైన క్రీడా సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ ప్రతిభను వెలికితీసి, వివిధ స్థాయిల్లో రాణించేందుకు ఈ స్టేడియం ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు.క్రీడల అభివృద్ధికి ఈ నిధుల మంజూరు కీలక ముందడుగు అన్నారు. ప్రతి మండలంలో ఒక మినీ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదం పెట్టినట్టు తెలిపారు.మానూర్ మండలం కమలాపూర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ మార్చడానికి ప్రతిపాదించామన్నారు.ఖీడ్ లో అంబేద్కర్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు సుమారు 10 కోట్ల రూపాయలు బడ్జెట్ కోసం ప్రతిపాదించాను అన్నారు. త్వరలోనే జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. త్వరలో ఒక ఎక్సైజ్ ఆఫీసును ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మనూరు మండలం బోరంచలో రెండు లక్షల రూపాయలతో బోట్ ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నామన్నారు. శంకరంపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రెండు కోట్ల రూపాయలతో నారాయణపూర్ లో బంజారా భవని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఖీడ్ లో షాది ఖానాపూర్ ఏర్పాటుకు ఖుషి చేస్తున్నామన్నారు.ఖీడ్ మున్సిపల్లి అన్ని కాలనీలకు మురికి కాల్వలు, సి సి రోడ్లు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.ప్రతి గ్రామంలో ప్రజలు విద్యుత్,మంచినీరు వృథాచేయకుండా వాడుకోవాలన్నారు. ఎలినో ప్రభావంతో మనవద్ద 19శాతం వర్షపాతం నమోదైందని తెలిపారు. పక్క రాష్ట్రాల్లో మైనస్ 30శాతం వర్షపాతం నమోదుకవడంతో మన సింగూర్ డ్యాంలో నిట్టి మట్టం తగ్గుతుందన్నారు.
అందుకు ప్రభుత్వం ఎక్కడకూడా నీటి కొరత లేకుండా ప్రథమయంతో నీటిని అందించడానికి ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాలలో ఉన్న ప్రజలు ఒక్క చుక్క నీటిని, మరియు విద్యాత్ కూడా వృధా చెయ్యకుండా వాడుకోవాలని తెలిపారు. రైతులకు సూచన,ఎలినో ప్రభావంతో మనవద్ద వర్షపాతం తకువ నమోదుకవడంతో ఈ సంవత్సరం ఆరుతడి పంటల సాగు చేయాలని, ఎక్కడైనా నీరు ఉంటే నిట్టి నీ తగ్గాట్టు పంటలు వేసుకోవాలని సూచించారు.నియోజక వర్గ ప్రజలకు బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈవారం రోజులలో భగవంతుని దయతో వర్షం కురవాలని భగవంతుని వేడుకుంటునాటు తెలిపారు.
ఈకార్యక్రమంలో మున్సిపల్ కాన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలోని పలు గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు....

వుదయం న్యూస్
శివ్వంపేట అక్టోబర్ 17....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని తిమ్మాపూర్. శివ్వంపేట. గూడూర్. ఏదుల్లాపూర్. గ్రామాలలో నేడు సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సద్దుల బతుకమ్మ అనేది తొమ్మిది రోజుల తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మలలో చివరి మరియు అత్యంత ప్రాముఖ్యత మైన రోజు. ఈ రోజున పూలన్నిటిని ఎంతో పెద్దదిగా అందంగా పేర్చి మధ్యలో పసుపుతో చేసిన గౌరమ్మ ను పార్వతీదేవి రూపం ప్రతిష్ఠించి పూజిస్తారు. ప్రధానంగా రకరకాల సద్దులను అంటే ఐదు రకాల అన్నం నైవేద్యాలను అమ్మవారికి నివేదిస్తారు. పులిహోర దద్దోజనం కొబ్బరి అన్నం నువ్వుల అన్నం పులగం వంటి వైవిధ్యమైన నైవేద్యాలు తయారు చేస్తారు. వర్షాకాలం లో చివరిలో శరదృతువు ఆరంభంలో చూసే తంగేడు గునుగు వంటి ఔషధ గుణాలున్న సహజ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు వీటిని నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా చెరువును గుంటల్లోనూ నీరు శుద్ధి అవుతుంది.
సాయంత్రం సమయంలో మహిళలంతా కొత్త బట్టలు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాట పాడుతూ కోలాటాలు వాడుతారు. ఆ తరువాత బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేస్తారు. నిమజ్జనానికి ముందు మహిళలు తాము తయారు చేసుకున్న సభ్యులను ప్రసాదాలను ఇరుగుపొరుగు వారితో పరస్పరం మార్చుకుంటారు ఇది కుటుంబాల మధ్య అనురాగాన్ని ఐక్యతను పెంచుతుంది. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిని ప్రపంచమంతా చాటుతుందని తెలంగాణకె మనీ కిరటంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు నాయకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో అన్నపూర్ణాదేవిగా గాయత్రీ మాత దర్శనం

వుదయం ప్రతినిధి
ఘట్కేసర్ అక్టోబర్ 17

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచారం డివిజన్ 8 అన్నోజిగూడ గాయత్రీ మాత ఆలయంలో శనివారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళహారతులు, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో నిండిపోయింది.అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భాగంగా గణపతి, లక్ష్మీ గణపతి, నవగ్రహ సహిత నవచండీ హోమాన్ని వేదపండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అమ్మవారికి నిత్య కుంకుమార్చనలు, విశేష హారతులు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఘనంగా అన్నదాన కార్యక్రమంపూజా కార్యక్రమాల అనంతరం పావులూరి నారాయణరెడ్డి, వనజ, వినోద్, రాజేష్, లోకేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లోకకల్యాణం, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అమ్మవారికి నిత్య కుంకుమార్చనలు, విశేష హారతులు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఘనంగా అన్నదాన కార్యక్రమంపూజా కార్యక్రమాల అనంతరం పావులూరి నారాయణరెడ్డి, వనజ, వినోద్, రాజేష్, లోకేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చిన రోజున అన్నదానం నిర్వహించడం విశేషంగా నిలిచింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.ప్రత్యేక పూజల్లో పాల్గొన్నప్రముఖులుఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పోచారం మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్,రాష్ట్ర గిరిజన నాయకుడు జితేందర్ నాయక్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐకృతను పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణంఈ కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ రెడ్డి, ఎట్టల్ రెడ్డి, శంకర్ రెడ్డి, మురళి, లక్ష్మణ్ యాదవ్, సంతోష్ నాయక్, వినయ్ రెడ్డి, రామానందం, శ్రీకాంత్, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కార్తిక్ పంతులు, కౌశిక్ పంతులు, రామ్మూర్తి పంతులు, ప్రసాద్ పంతులు, వేణుగోపాల్ పంతులు, వినీల్, కౌశల్, నవనీత్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అమ్మవారి నామస్మరణ, వేదమంత్రాల నడుమ జరిగిన ప్రత్యేక పూజలు ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది.అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం, నవచండీ హోమం, కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమాలతో అన్నోజిగూడ గాయత్రీ మాత ఆలయం భక్తిశోభను సంతరించుకుంది...

పైలెట్ రోహిత్ రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఖబడ్దార్

***వ్యక్తిగత దూషణలు సహించేది లేదు**
***ఫేక్ నోటీసుల ప్రచారంపై తాండూర్ డీఎస్పీకి బీఆర్ఎస్ ఫిర్యాదు**

తాండూర్, అక్టోబర్ 17:

తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నోటీసులు ఇచ్చిందంటూ నకిలీ నోటీసును సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫేక్ నోటీసును వైరల్ చేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం తాండూర్ డీఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పైలెట్ రోహిత్ రెడ్డిపై తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీ నుంచి సస్పెండ్ చేశారంటూ అసత్యాలను ప్రచారం చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. సోషల్ మీడియాలో INC, BRS, BJP, BSP, 'తాండూర్ గుసగుస' పేర్లతో వాట్సాప్ గ్రూపులు, ఛానెళ్లు ఏర్పాటు చేసి, బీఆర్ఎస్ పార్టీతో పాటు పైలెట్ రోహిత్ రెడ్డిపై అసభ్యపదజాలంతో దూషిస్తూ వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాండూర్‌కు ఏమాత్రం సంబంధం లేని వ్యక్తులను సైతం గ్రూపుల్లో చేర్చి, నకిలీ వివరాలతో కూడిన సిమ్ లు వాడుతూ, వాట్సాప్ లో కావాలనే తప్పుడు పోస్టులు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. ప్రొఫైల్ ఫొటోలు లేకుండా, ఏఐతో రూపొందించిన చిత్రాలు ఉపయోగిస్తూ అసత్య ప్రచారం చేస్తున్నఖాతాల వెనుక ఎవరున్నారో పోలీసులు గుర్తించాలని కోరారు.రాజకీయంగా విమర్శలు చేయడం వేరు..నకిలీ పత్రాలు సృష్టించి వ్యక్తిగత దూషణలకు దిగడం వేరని నాయకులు అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రశాంతంగా ఉన్న తాండూర్ వాతావరణాన్ని చెడగొట్టి, పార్టీల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించారు. ఇలాంటి వ్యవహారాల వల్ల కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు వస్తుందనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గమనించాలని సూచించారు. తాండూర్ డీఎస్పీ వెంటనే స్పందించి, నకిలీ నోటీసు ప్రచారం, అభ్యంతరకర పోస్టులు, సంబంధిత వాట్సాప్ గ్రూపులు, ఛానెళ్లపై విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధమైన కంటెంట్ ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలలో

సబ్ కలెక్టర్, మానూర్ అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్

నారాయణఖేడ్,
అక్టోబర్ 17 (వుదయం)

నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు.ఈ వేడుకలకు సబ్ కలెక్టర్ ఉమా హారతి, మానూర్ అడిషనల్ కలెక్టర్ ప్రతిభ శేఖర్, ఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి, ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరై, బతుకమ్మకు పూజలు నిర్వహించి, మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆట, పాటల్లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీక బతుకమ్మపండుగ అని, ప్రకృతిని ఆరాధించే గొప్ప పండుగ ఇది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడిపాడారు.

రామాలయ ధ్వజస్తంభం ప్రతిష్టకు విరాళం

వుదయం న్యూస్
శివ్వంపేట అక్టోబర్ 17.....

మెదక్ జిల

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ చేయూత

సేవా స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బేతంపూడి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో, రుద్రంపూర్‌కు చెందిన రాజ్ మొహమ్మద్ జాన్ బి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పాషా జునైద్ సహకారంతో గ్రామ ప్రజల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం, హైదరాబాద్‌లకు చెందిన డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొని గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడంలో సర్పంచ్ వాంకుడోత్ శ్రీకాంత్ చేస్తున్న కృషిని, అలాగే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించిన డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి వైద్య బృందం సేవలను వారు అభినందించారు.ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజలు కంటి పరీక్షలు చేయించుకుని వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది కె.దేవేందర్, అనిల్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు నూతన వస్త్రాల పంపిణీ

కోదాడ, అక్టోబర్ 17(వుదయం)

అంతర్జాతీయ పేదల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కోదాడ నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో మాజీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి యేసయ్య ఆధ్వర్యంలో పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. పేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఆపన్నులకు సహాయం చేయడమే నిజమైన దైవసేవ అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్లు, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు మృతి పబ్లిక్ క్లబ్‌కు తీరని లోటు



కోదాడ అక్టోబర్ 17(వుదయం)

కోదాడ: కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సీనియర్ సభ్యుడు కెమిస్ట్రీ వెంకటేశ్వర రావు (82) మృతి క్లబ్‌కు తీరని లోటని పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. శనివారం ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. క్లబ్ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. క్లబ్ సంప్రదాయం ప్రకారం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కత్రం సీతారాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, పాలకవర్గ సభ్యులు, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

జంగంపేటలో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

జిన్నారం

అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి)

వ్యవసాయ క్షేత్రాల సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు స్థానికులకు ఆందోళన కలిగిస్తున్నాయి.జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేటలో రోడ్డు పక్కనే ఈ పరిస్థితి నెలకొనడంతో రైతులు, వాహనదారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ లేకపోవడం, తీగజాతి మొక్కలు విపరీతంగా పెరగడంతో ప్రమాదం పొంచి ఉందని వారు వాపోతున్నారు. వ్యవసాయ క్షేత్రాల వైపు పాడి పశువులు సైతం సంచరిస్తుండటంతో ప్రమాద భయం వెంటాడుతోందని చెబుతున్నారు. అత్యవసర సమయంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆన్ లేదా ఆఫ్ చేయడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు. సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ఉన్న కంపచెట్లను తొలగించి, తగిన రక్షణ ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

దుర్గమ్మ సన్నిధిలో మాజీ కౌన్సిలర్ చంద్ర రెడ్డి ప్రత్యేక పూజలు

జిన్నారం

అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి)

బొల్లారం డివిజన్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానికులు ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, కార్మిక రాష్ట్ర నాయకులు వి.వరప్రసాద్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గామాత'కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఉత్సవ నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని వితరణ చేశారు. నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమణయ్య, వెంకటేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్, నాగిరెడ్డి, వెంకట్, కృష్ణ, సాయి, సురేష్, సుబ్బు, ఆశిష్, ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

గౌరమ్మ పాటలతో గోపిరెడ్డి నగర్‌లో బతుకమ్మ సంబరాలు

కోదాడ

అక్టోబర్ 17(వుదయం)

పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో ఏడవ రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు వేడుకలను ప్రారంభించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, మహిళా మండలి అధ్యక్షురాలు నూనె సులోచన మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తుమ్మల నాగేంద్రమ్మ, గంధం బాలేంద్ర పండు, వంగూరు గోపి, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, ఎర్నేని నిర్మల, మేదర లలిత తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కార్మిక కుటుంబానికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్..!

మానవత్వంతో స్పందించి అంత్యక్రియల కోసం రూ.75 వేల ఆర్థిక సాయం..

పటాన్చెరు (వుదయం):

పొట్టకూటి కోసం సొంత రాష్ట్రాన్ని, ఆత్మీయులను విడిచి వచ్చి పటాన్చెరులో కార్మికుడిగా జీవనం సాగిస్తున్న ఓ వ్యక్తి మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. కుటుంబ పెద్దను కోల్పోయిన విషాదంలో ఒకవైపు కన్నీరుమున్నీరవుతుండగా.. మరోవైపు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్థోమత లేక ఆ కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. ఈ విషాద సమయంలో విషయం తెలుసుకున్న పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మానవత్వంతో స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అంత్యక్రియల నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ.75 వేల ఆర్థిక సాయం అందించి మానవీయతను చాటుకున్నారు.వివరాల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని 24 పరగణాల జిల్లాకు చెందిన అమల్ ప్రమాణిక్ గత కొంతకాలంగా తన కుటుంబంతో కలిసి పటాన్చెరు ప్రాంతంలోని స్థానిక పరిశ్రమలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో శ్రమిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆయన.. శుక్రవారం రాత్రి అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని స్వరాష్ట్రానికి తరలించడం, అంత్యక్రియలు నిర్వహించడం మరింత భారంగా మారింది. కనీసం చివరిసారిగా తమ ఆత్మీయుడికి స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించాలన్న కుటుంబ సభ్యుల ఆకాంక్షకు ఆర్థిక ఇబ్బందులు అడ్డుగా నిలిచాయి.ఈ పరిస్థితిని ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి.. తన సొంత నిధుల నుంచి రూ.75 వేల ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, భవిష్యత్తులోనూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మినీ ఇండియాగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు జీవనం సాగిస్తున్నారని, వారి సంక్షేమం, భద్రత, ఆపద సమయంలో సహాయం అందించడం పట్ల తాము బాధ్యతతో వ్యవహరిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

పూల సోయగం.. బతుకమ్మ సంబరం!

మునగాల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

మునగాల,

అక్టోబర్ 17 (వుదయం):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మునగాల మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇన్‌చార్జి ఎంపీడీవో నరేష్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు.పూల సోయగాలతో కార్యాలయ ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులంతా ఒకచోట చేరి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వసంత, సీఈఓ మహాలక్ష్మి, ఏపీవో శైలజ, ఏఈఓ నాగలక్ష్మి, ఏఈ నాగరత్నమ్మతో పాటు జ్యోతి, అనిత, కవిత, అక్షిత, రజిత, విజయలక్ష్మి తదితర మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎద్దుమైలారంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



-పూల పండుగలో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

-ఆటపాటలతో మార్మోగిన గ్రామం..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు

కంది (వుదయం):

సంగారెడ్డి జిల్లా కంది మండలం ఎద్దుమైలారం గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూల పండుగగా ప్రసిద్ధి చెందిన బతుకమ్మ వేడుకల్లో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి తీసుకువచ్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు.బతుకమ్మ వేడుకల్లో భాగంగా మహిళలు తంగేడు, గునుగు తదితర పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి తీసుకువచ్చారు. పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మహిళల సందడి, బతుకమ్మ పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం విశేషం. ప్రకృతిలో లభించే పూలతో బతుకమ్మలను పేర్చి పూజించడం ఈ పండుగ ప్రత్యేకత. ఎద్దుమైలారం గ్రామంలో నిర్వహించిన వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని చాటిచెప్పాయి.బతుకమ్మ పండుగ మహిళలకు తమ సంప్రదాయాలను ఆచరించడంతో పాటు, గ్రామస్థులతో కలిసి ఆనందాన్ని పంచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. మహిళలు సమష్టిగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు చేసుకోవడం ద్వారా తరతరాలుగా వస్తున్న తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. ఇటువంటి వేడుకలు చిన్నారులు, యువతకు మన సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి.ఎద్దుమైలారం గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్థుల సమష్టి భాగస్వామ్యంతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ పూల పండుగను జరుపుకోవడం గ్రామంలో ఆత్మీయ వాతావరణాన్ని నింపింది.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భావితరాలకు అందించడంలో బతుకమ్మ వంటి పండుగలు విశేష ప్రాధాన్యతను కలిగి ఉన్నాయి. ఎద్దుమైలారం గ్రామంలో జరిగిన బతుకమ్మ సంబరాలు మహిళల ఐక్యతను, ప్రకృతిపై ఆరాధనాభావాన్ని, గ్రామీణ జీవనంలోని ఆత్మీయతను ప్రతిబింబించాయి. గ్రామస్థుల భాగస్వామ్యంతో పూల పండుగను వైభవంగా నిర్వహించారు.

ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు

తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటలు, ఉపాధి కల్పనపై అధికారుల సమీక్ష

మునగాల,

అక్టోబర్ 17 (వుదయం):

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావం, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించడానికి మండల ప్రత్యేక అధికారి సమక్షంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా నీటి వనరులను పర్యవేక్షించాలని, ప్రజలందరికీ తాగునీరు అందేలా చూడాలని సమావేశంలో సూచించారు. నీటి వృథాను అరికట్టి పొదుపుగా వినియోగించడంతో పాటు విద్యుత్‌ను అవసరమైన మేరకే వాడుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చర్చించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేయడంపై రైతులకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండించే మెట్ట పంటలను ప్రోత్సహించాలని, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూచనలు అందించాలని చర్చించారు.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిన సందర్భాల్లో కూలీలకు ఉపాధి కల్పించేందుకు వివిజి రాంజీ పథకం కింద అర్హులైన వారందరికీ పని కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సమావేశంలో చర్చించారు. గ్రామాల్లో చేపట్టగల పనులను గుర్తించి, నీటి సంరక్షణకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలను ముందుగానే గుర్తించి, కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు .ఈ సమావేశంలో ఎంపీడీవో, మండల తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారి, మిషన్ భగీరథ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, వెటర్నరీ డాక్టర్, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు (టీఏలు), పంచాయతీ కార్యదర్శులు, జీపీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి ..

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక పూజలు

పటాన్చెరు (వుదయం):



పటాన్చెరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం ఆరవ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని..పూజలు నిర్వహించారు.

అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సంక్షేమానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. దేవాలయం అభివృద్ధికి అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి, దయానంద్ చారి, వెంకటేష్, రాజు, రామ్మోహన్, విశ్వకర్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

2002 డీఎస్సీ ఉపాధ్యాయులకు 24 ఏళ్ల సేవా ప్రస్థానం

ఎస్జీటీలకు ప్రమోషన్లు, 30 ఏళ్ల స్కేలు కల్పించాలి

అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు

మునగాల,

అక్టోబర్ 17 (వుదయం):

2002 డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన ఉపాధ్యాయులు నేటితో 24 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్నారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గం, మునగాల మండలానికి చెందిన ఎస్జీటీ ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు తన సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, ఎస్జీటీ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం, ఉపాధ్యాయ సంఘాలు దృష్టి సారించాలని కోరారు.విద్యారంగంలో ఎస్జీటీ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, దశాబ్దాల సర్వీసు పూర్తి చేసినా ప్రమోషన్లు లేకుండా అదే హోదాలో కొనసాగాల్సి రావడం ఆవేదన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఇతర ఉపాధ్యాయ కేటగిరీలకు కల్పిస్తున్నట్లుగానే ఎస్జీటీ ఉపాధ్యాయులకు కూడా వారి సర్వీసుకు అనుగుణంగా తగిన అవకాశాలు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించి, ఎస్జీటీ ఉపాధ్యాయులకు 30 ఏళ్ల సర్వీస్ స్కేలు కల్పించడంతో పాటు ప్రమోషన్ల విషయంలో న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వక్కంతుల భరత్ బాబు 2024లో అక్షరా ఫౌండేషన్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, 2025లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాలల అభివృద్ధికి, సామాజిక సేవకు తన వంతు కృషి చేస్తూ ముందుకు సాగుతున్న ఆయన, సర్వీసులో 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కూడా ఇదే నిబద్ధతతో పనిచేస్తానని పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా 2002 డీఎస్సీ ద్వారా నియమితులై 24 ఏళ్ల సేవను పూర్తి చేసుకున్న ఎస్జీటీ ఉపాధ్యాయులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, తమకు తగిన న్యాయం చేయాలని ఆకాంక్షించారు.

ముబారస్ పూర్ లో కాంగ్రెస్ లో చేరిన పలువురు

*** మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం**

దౌల్తాబాద్,

అక్టోబరు 17 (వుదయం):

దౌల్తాబాద్ మండలం ముబారస్ పూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి ఆధ్వర్యంలో కోటి సత్తయ్య, కోటి నరసింహ, కోటి నరసయ్య, ఈదుగాని చంద్రం, ఈదుగాని సౌందర్య పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు. పార్టీలో చేరిన వారితో గ్రామంలో కాంగ్రెస్ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు డాకోల ఆంజనేయులు గౌడు, ప్రధాన కార్యదర్శి హిరగౌని శ్రీనివాస్ గౌడ్, ముబారస్ పూర్ గ్రామ అధ్యక్షుడు బిక్షపతి, షాదుల్లా, వెంకట చారి, కొంగర్ రాజుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీరందక.. వాన కురవక.. ఎండిన రైతు ఆశలు!

11 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టం..

పెట్టుబడి బూడిదేనా?

గూడెం గ్రామ రైతు మేకల సతీష్ యాదవ్‌కు తీరని నష్టం

చిన్నంబావి

మండలం 17 వుదయం రిపోర్టర్

ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పంట కళ్ల ముందే ఎండిపోతుంటే ఆ రైతు గుండె ఎంత తల్లడిల్లుతుందో! అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి, పంట చేతికొస్తుందన్న ఆశతో ఎదురుచూసిన అన్నదాతకు ప్రకృతి ప్రతికూల పరిస్థితులు కన్నీళ్లనే మిగిల్చాయి. నీరు లేక.. వర్షం కురవక.. పంటలుఎండిపోవడంతో రైతు ఆశలు ఆవిరవుతున్నాయి. చిన్నంబావి మండలం గూడెం గ్రామానికి చెందిన రైతు మేకల సతీష్ యాదవ్ పరిస్థితి ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. మేకల సతీష్ యాదవ్ సాగు చేసిన ఏడు ఎకరాల మొక్కజొన్న పంట, నాలుగు ఎకరాల మినుము పంట నీటి ఎద్దడి, వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయి. సుమారు 75 రోజుల మొక్కజొన్న పంటతో పాటు మినుము పంట కూడా ఎండుముఖం పట్టడంతో మొత్తం 11 ఎకరాల్లో సాగు చేసిన పంటల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. పంటలు ఏపుగా పెరిగి దిగుబడిచేతికందుతుందని భావించిన సమయంలోనే నీటి కొరత రైతు ఆశలపై నీళ్లు చల్లింది.పెట్టుబడులు ఎలా తీర్చాలి?విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, దుక్కి దున్నడం, ఇతర వ్యవసాయ ఖర్చుల కోసం రైతు పెట్టిన పెట్టుబడులు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. పంటలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతుకు దిగుబడి రాకపోతే కుటుంబ పోషణ, వ్యవసాయ ఖర్చులు, అప్పుల చెల్లింపులు ఎలా చేయాలన్నఆందోళన తప్పడం లేదు. పంటను కాపాడుకోవాలన్న తపన ఉన్నా, సాగునీరు అందుబాటులో లేకపోవడం, వర్షాలు కురవక పోవడం రైతును నిస్సహాయ స్థితిలోకి నెట్టాయి.అధికారులు స్పందించాలి.. రైతును ఆదుకోవాలిరైతు కష్టాన్ని గుర్తించి సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే గూడెం గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేయాలని రైతులును ఆదుకోవాలని కోరుతున్నారు.

రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ.. తెలంగాణ రక్షణ సేనలో చేరిన ఉప్పల నవీన్ గౌడ్



.నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిక.. ప్రతి గడపకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, సామాజిక న్యాయం అందించడమే లక్ష్యం

గండిపేట్,

అక్టోబర్ 17 (వుదయం)

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది. బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 123వ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు ఉప్పల నవీన్ గౌడ్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలో చేరారు. నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ రక్షణ సేనలో చేరడం సంతోషంగా ఉందని ఉప్పల నవీన్ గౌడ్ తెలిపారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఉద్యమ స్ఫూర్తి, సామాజిక సమానత్వం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలనే ఉద్దేశంతో తాను తెలంగాణ రక్షణ సేనలో చేరినట్లు నవీన్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉండాలని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి రాజకీయ నాయకత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.నీరుడు సర్వేష్ ముదిరాజ్ నాయకత్వంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని నవీన్ గౌడ్ తెలిపారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటం చేస్తామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ విధానం అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఉచిత విద్య, ఉచిత వైద్యం, సామాజిక న్యాయం ప్రతి గడపకు చేరాలి ప్రజలందరికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని నవీన్ గౌడ్ అన్నారు. అదేవిధంగా పేద కుటుంబాలు వైద్య ఖర్చుల భారంతో ఇబ్బందులు పడకుండా ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సామాజిక న్యాయం కేవలం నినాదాలకే పరిమితం కాకుండా సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించే విధంగా అమలు కావాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రకటిస్తున్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి కుటుంబానికి వాటి గురించి అవగాహన కల్పిస్తామని నవీన్ గౌడ్ తెలిపారు. విద్య, వైద్యం, సామాజిక సమానత్వం వంటి అంశాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పును తీసుకురావాలని, ముఖ్యంగా నిరుపేదలు, బలహీన వర్గాలు అభివృద్ధి ఫలాలను పొందేలా కృషి చేయాలని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేయడమే తమ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.రాజేంద్ర నగర్ గడ్డపై తెలంగాణ రక్షణ సేన జెండా ఎగురవేస్తాం రాబోయే రోజుల్లో నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసి, పార్టీ జెండాను ఎగురవేసే దిశగా పనిచేస్తామని ఉప్పల నవీన్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని యువత, ప్రజలు, సామాజిక వర్గాలను కలుపుకొని పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతూ, స్థానిక సమస్యలపై ప్రజల తరపున గొంతుకగా నిలుస్తామని పేర్కొన్నారు.రాజకీయాల్లో ప్రజల విశ్వాసం సంపాదించడం ముఖ్యమని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాల్సిన బాధ్యత అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, పేదల సంక్షేమం వంటి అంశాలపై నిరంతరం పోరాడే నాయకత్వం అవసరమని తెలిపారు. తెలంగాణ రక్షణ సేనలో చేరిన సందర్భంగా పార్టీ నాయకత్వంతో కలిసి ప్రజా సమస్యలపై పనిచేస్తానని స్పష్టం చేశారు. పాంచజన్య పచ్చజెండా నినాదంతో ముందుకు తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ పాంచజన్య పచ్చజెండా నినాదంతో ముందుకు సాగుతామని నవీన్ గౌడ్ పేర్కొన్నారు. పార్టీ ఆశయాలను ప్రజలకు వివరించి, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజల మద్దతును కూడగట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించి, ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళ్లడమే తమ లక్ష్యమని వివరించారు.బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 123వ డివిజన్‌లో ప్రజలకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని నవీన్ గౌడ్ తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం వంటి స్థానిక అవసరాల పరిష్కారానికి ప్రజలతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన మరింత ప్రజాదరణ పొందుతుందని, రాబోయే రోజుల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీకి బలమైన పునాది ఏర్పడుతుందని నవీన్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టి,సామాజిక న్యాయం సాధించే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు.చివరిగా, తెలంగాణ రక్షణ సేనలో చేరడం ద్వారా ప్రజా సేవకు మరింత అంకితభావంతో పనిచేసే అవకాశం లభించిందని ఉప్పల నవీన్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం,సామాజిక సమానత్వం,విద్యా వైద్య రంగాల్లో మెరుగైన అవకాశాల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ.. జై కవితమ్మ" అంటూ నినాదం చేశారు.

రిలయన్స్ మార్ట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

ఏసీ వినియోగం లేదు.. స్టోరేజ్ రూమ్ నిర్వహణపై అసంతృప్తి నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు: అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్

సంగారెడ్డి వుదయం :

ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఆహార పదార్థాల నాణ్యత, నిల్వలపై నిఘా పెట్టాల్సిన బాధ్యత ఉన్న వ్యాపార సంస్థల నిర్లక్ష్యంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా శనివారం రిలయన్స్ మార్ట్‌లో తనిఖీలు నిర్వహించారు. మార్ట్‌లో విక్రయిస్తున్న పండ్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువుల నాణ్యతతో పాటు వాటి నిల్వ విధానాన్ని పరిశీలించారు.నిర్వహణలో లోపాలు.. మేనేజర్‌కు సూచనలుతని ఖీల సందర్భంగా మార్ట్‌లో ఏసీ వినియోగించడం లేదని, స్టోరేజ్ రూమ్ గోడలకు రంధ్రాలు ఉండటంతో పాటు పైకప్పు సైతం పొక్కులు పడిన స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆహార పదార్థాల నిల్వకు సంబంధించిన పరిస్థితులపై స్టోర్ మేనేజర్‌కు అవగాహన కల్పించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ల్యాబ్‌కు శాంపిల్స్.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలుత నిఖీల్లో సేకరించిన నమూనాలను పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించనున్నట్లు అసిస్టెంట్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్ తెలిపారు.పట్టణంలోని సూపర్ మార్కెట్లు,మార్ట్‌ల నిర్వాహకులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల నాణ్యత, నిల్వల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహార పదార్థాలు అందించేందుకు వ్యాపార సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు సూచించారు.

మండల ప్రజలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు

ప్రజలంతా సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలి: మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం

దౌల్తాబాద్

అక్టోబర్ 17(వుదయం):

మండల ప్రజలందరికీ బతుకమ్మ, దసరా పండుగల శుభాకాంక్షలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని కోరారు. ప్రజలందరూ ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు.

శ్రీ హనుమాన్ దేవాలయ నూతన చైర్మన్‌గా ఆర్. శ్రీనివాస్ రెడ్డి

నియామక పత్రం అందజేసి సన్మానించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు,

అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

తాండూరు మండలం చెన్గేష్‌పూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయ నూతన చైర్మన్‌గా నియమితులైన ఆర్. శ్రీనివాస్ రెడ్డిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

దేవాలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నూతన చైర్మన్ కృషి చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్‌గా నియమితులైన ఆర్. శ్రీనివాస్ రెడ్డి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దారా సింగ్ జాదవ్, ఉత్తం చంద్.పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ల జనార్దన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మేస్త్రి ఒడ్డే శ్రీనివాస్,శ్రీశైలం గౌడ్, రాజు గౌడ్, వెంకటేష్, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

రైతులకు పంట మార్పిడి పై అవగాహన

లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కే లక్ష్మీపతి గౌడ్

ఉట్కూర్

అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ అధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ ఆదేశాల మేరకు ఉట్కూర్ మండలం పెద్దజట్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో చట్ట పరమైన అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ విజ్ఞాన సదస్సును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్ వ్యవసాయ చట్టాలు , రైతు సంక్షేమ పథకాలు, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నివారణ పై అవగాహన నిర్వహించారు.రైతులకు ఉన్న చట్టపరమైన హక్కులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు, వాటి పరిధి, ప్రయోజనాలు, పంటల బీమా, రైతుబంధు, రుణమాఫీ వంటి అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. రైతులు ఎలాంటి మోసాలకు గురికాకుండా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 గురించి వివరించారు. 18 ఏళ్ల లోపు బాలికలకు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అలా చేసిన వారికి 2 సంవత్సరాల జైలు శిక్ష , లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. బాల కార్మికులతో పని చేయించిన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నారాయణపేట జిల్లాలో వరి, పత్తి పంటలే ఎక్కువగా వేయడం వల్ల భూమి సారం దెబ్బతింటోందని, నీటి వనరులు తగ్గిపోతున్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి స్వప్న తెలిపారు. ఒకే పంట వల్ల భూమిలోని పోషకాలు హరించుకుపోతాయి. పప్పు ధాన్యాలు, నూనె గింజలు వేయడం వల్ల భూమి బలపడుతుంది.వరికి ఎక్కువ నీరు అవసరం. కందులు, మినుములు, పెసలు, వేరుశనగ, ఆవాలు వంటి పంటలకు తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి వస్తుంది.మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు వేయడం వల్ల రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుంది. ఒక పంట నష్టపోయినా మరో పంట ఆదుకుంటుందన్నారు.రైతుబంధు, రైతుబీమా, పి యం కిసాన్ సమ్మాన్ నిధి, పి యం ఫసల్ బీమా యోజన, వ్యవసాయ యాంత్రీకరణ పథకం, ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహక పథకాల గురించి వివరించారు.చైల్డ్ డి పార్ట్మెంట్ తిరుపతయ్య మాట్లాడుతూ అక్షరాస్యత ,చట్టపరమైన అవగాహన ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ పురుష అధికత్య, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, హోల్డింగ్ హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు గురించి వివరించారు. న్యాయ హన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉట్కూర్ ఏ ఎస్ ఐ సంజీవయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి స్వప్న , పంచాయతీ కార్యదర్శి భవిత, గ్రామ సర్పంచ్ వెంకటయ్య,గ్రామా పెద్దలు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ

మహబూబ్ నగర్

అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)

మహబూబ్‌నగర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌసల్య యోజన సౌజన్యంతో 3 నెలల వ్యవధి గల ఉచిత వృత్తి విద్యా కోర్సుల్లో ప్రాజెక్టు ఆధారిత ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్లు ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలు 26 అక్టోబర్ 2026 నుండి ప్రారంభమవుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, మల్టీ స్కిల్ టెక్నీషియన్, ప్లంబింగ్ ,శానిటేషన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల వయోపరిమితి కలిగి, 10వ తరగతి , ఇంటర్మీడియట్, లేదా డిగ్రీ అర్హత ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు దీనికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు అన్నారు. శిక్షణా కాలంలో అభ్యర్థులకు ఉచిత భోజనం, హాస్టల్ వసతితో పాటు, ఉచితంగా యూనిఫాం (టిషర్ట్, హెల్మెట్, షూస్, సాక్స్, బ్యాగ్) స్టడీ మెటీరియల్ (లాంగ్ బుక్, రికార్డులు, పెన్, పెన్సిల్ మొదలైనవి) అందజేయబడతాయి. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వ ధృవీకరణ పత్రంతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయి. ఆసక్తి గల అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్‌బుక్, విద్యార్హత సర్టిఫికెట్లు,6 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోల జిరాక్స్ కాపీలతో బోయపల్లి, సోమేశ్వర కాలనీ, నవాబ్‌పేట రోడ్డులోని ఎన్ ఎ సి వై టి సి కేంద్రంలో సంప్రదించవలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం 9440683583, 6304684819 నంబర్లలో లేదా జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

తాండూరులో కాంగ్రెస్‌దే హవా..

ఫేక్ సర్వేలతో బీఆర్ఎస్ పగటి కలలు

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ధ్వజం!

తాండూరు, అక్టోబర్ 17

తాండూరు గడ్డపై కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని, వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయధ్వజం కా మోగించడం తథ్యమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు సర్వేలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే బీఆర్ఎస్ నాయకుల పగటి కలలు కల్లలవుతాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలో జరిగిన రైతు సేవా సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్ర సంగించారు . ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గంలో నూతన రాజకీయ శకం ప్రారంభమైందని కొనియాడారు.ప్రజా సంక్షేమమే ధ్యేయం.. అభివృద్ధి శకం! ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తాండూరు అభివృద్ధికి తాము చేస్తున్న కృషినివరిస్తూ, నియోజకవర్గ ప్రజలకు పలు కీలక వరాలు ప్రకటించారు: పీఏసీఎస్‌గా ఏసీఎస్ఎన్ మార్పు: పెద్దేముల్ ఏసీఎస్ఎన్‌ను త్వరలోనే పీఏసీఎస్‌గా అప్‌గ్రేడ్ చేసి రైతులకు మరింత మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు: పెద్దేముల్‌లో నూతన డీసీసీబీ బ్యాంకు శాఖను ఏర్పాటు చేయడంతో పాటు, ఎల్డీ రుణాలు, ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. విదేశీ విద్యకు బాటలు: స్థానిక రైతుల పిల్లలు ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక రుణాలు ఇప్పిస్తామని, అలాగే రైతుల సౌకర్యార్థం ప్రత్యేక లాకర్‌ను ఏర్పాటు చేసి బంగారంపై రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని సంచలన ప్రకటన చేశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే! గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తాండూరు ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, 'జంగీల్‌రాజ్' వ్యవస్థను సృష్టించి అభివృద్ధిని అటకెక్కించారని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామని ప్రగల్భాలు పలుకుతున్న గులాబీ నేతలు, ఎంపీ ఎన్నికల్లో తాండూరులో బీఆర్ఎస్‌కు వచ్చిన 'గుండుసున్నా' ఫలితాన్ని గుర్తుంచుకోవాలని చురక లంటించారు. మున్సిపల్ ఎన్నికలు మరియు సర్పంచ్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు అఖండ విజయం సాధించారన్నారు.వేదుకల్లో ప్రముఖుల సందడిఈ అట్టహాస ప్రమాణ స్వీకార వేదుకలో నూతన పాలకవర్గ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్, పీఏసీఎస్ చైర్మన్ల మహిపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ అనిత, మధు లత, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు ఉత్తమ్‌చందు, కరణం పురుషోత్తం రావు, నారాయణరెడ్డి, శోభారాణి, లొంక నర్సిములు, సర్దార్ ఖాన్, రియాజ్, గోపాల్, అంజయ్య, బుజ్జమ్మ, డీవై నర్సిములు, ఆనంద్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అక్రమ వెంచర్, ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపలి,

నారాయణఖేడ్

అక్టోబర్ 17 (వుదయం)

అక్రమ వెంచర్, ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంపై సమగ్ర విచారణజరిపి, బాధ్యులైన పార్మలైండ్ ఓనర్లపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 22న అంబేద్కర్ చౌక్ వద్ద నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. శనివారం అంబేద్కర్ భవనం వద్ద విలేకరులతో మాట్లాడుతూ..ఫార్మ్ ల్యాండ్ వ్యవహారంలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరాహారదీక్ష ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.

స్వీయ గణనతో సమయం ఆదా, కచ్చితమైన జనాభా వివరాల సేకరణ

జనాభా గణనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి

రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి

సంగారెడ్డి, అక్టోబర్ 17:--వుదయం

జనాభా గణనలో స్వీయ గణన ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, సమయాన్ని ఆదా చేయడంతోపాటు కచ్చితమైన, నాణ్యమైన సమాచారాన్ని సేకరించాలని తెలంగాణ రాష్ట్ర సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళీ కేరి సూచించారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఛార్జ్‌క్లర్కులు, సాంకేతిక సహాయకులకు జనాభా గణన రెండో దశ (Population Enumeration)పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, జనాభా గణన నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగాభారతి హోళీ కేరి మాట్లాడుతూ, జనాభా గణన మొదటి దశలో గృహాల జాబితా తయారీ, గృహాల వివరాలు, కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన సమాచారాన్ని సేకరించినట్లు తెలిపారు. రెండో దశలో ప్రతి వ్యక్తికి సంబంధించిన వివరాలను నిబంధనల ప్రకారం కచ్చితంగా నమోదు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.స్వీయ గణనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సంబంధిత యాప్‌లో ముందుగానే నమోదు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. స్వీయ గణన పూర్తయిన అనంతరం ఎన్యూమరేటర్లు సంబంధిత కుటుంబాలను తోపాటు ప్రజల సమయం కూడా .జిల్లా జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్దిష్ట సమయంలో స్వీయ గణన లక్ష్యాలను సాధించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర శాఖల సిబ్బంది సహకారంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వివరాల కచ్చితత్వంగతంలో నిర్వహించిన హౌస్‌లిస్టింగ్ ఆపరేషన్ లో సేకరించిన వివరాలను ఆధారంగా తీసుకొని, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆమె సూచించారు. జనాభా పెరుగుదల, కొత్త నిర్మాణాలు, వలసలు, గుర్తింపునకు నోచుకోని నివాసాలు, సంస్థాగత గృహాలు, ఖాళీ గృహాలు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత వివరాలను నిర్దేశిత ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు. ఇళ్లు లేని వ్యక్తులతో సహా అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు జనాభా గణనలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బాధ్యతాయుతంగ

చారిత్రాత్మక బురుజుకు పునరుజ్జీవం!

పంచాయతీ పాలకవర్గం, యువత సమష్టి కృషి..
పూర్వవైభవం దిశగా అడుగులు
బురుజుపై పిచ్చిమొక్కల తొలగింపు

నంగునూరు,
అక్టోబరు 17:వుదయం

గ్రామ చరిత్రకు సాక్ష్యంగా నిలిచిన చారిత్రాత్మక కట్టడానికి మళ్లీ కొత్త కళ వచ్చింది. కాలక్రమంలో చెట్లు, పొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోయిన సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ లోని బురుజుకు గ్రామ పాలకవర్గం, యువత, గ్రామ పెద్దలు కలిసి పునరుజ్జీవం పోశారు. గ్రామానికి తలమానికంగా నిలిచిన ఈ చారిత్రక నిర్మాణాన్ని శనివారం శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దారు. బురుజుపై భారీ విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేశారు. దీంతో బురుజు మరోసారి గ్రామస్తుల దృష్టిని ఆకర్షిస్తోంది. మగ్దుంపూర్ గ్రామానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్న బురుజు స్థానికంగా ప్రాధాన్యం కలిగిన నిర్మాణం. కాలక్రమంలో బురుజుపై చెట్లు, పొదలు, గడ్డి, పిచ్చిమొక్కలు పెరిగాయి. దీంతో కట్టడం అందవిహీనంగా మారింది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నిర్మాణాన్ని సంరక్షించాలనే ఆలోచనతో గ్రామ పాలకవర్గం, యువత, గ్రామ పెద్దలు ముందుకొచ్చారు. బురుజుపై పేరుకు పోయిన పిచ్చిమొక్కలను తొలగించారు. పరిసరాలను శుభ్రం చేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. గ్రామ వారసత్వాన్ని కాపాడుకోవడంలో భాగంగా చేపట్టిన ఈ చర్య స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది. బురుజుపై భారీ విద్యుత్ దీపాన్ని ఏర్పాటు చేయడంతో రాత్రివేళల్లోనూ ఈ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామానికి వచ్చే వారికి బురుజు కనిపించేలా దీపం ఏర్పాటు చేయడం ద్వారా పరిసరాలకు కొత్త శోభ చేకూరింది. గ్రామ చారిత్రక గుర్తింపును మరింత అందంగా నిలబెట్టేందుకు ఈ చర్య దోహదపడనుంది.మగ్దుంపూర్ లో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను బురుజు వద్ద ఘనంగా నిర్వహిస్తారు. ఈ వేడుకలతో బురుజుకు గ్రామ ప్రజలతో ప్రత్యేక అనుబంధం ఏర్పడింది.పండుగల సమయంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి సంబరాలు చేసుకుంటారు. అలాంటి ప్రత్యేకత కలిగిన ప్రదేశాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దడం పండుగల శోభను మరింత పెంచనుంది. గ్రామంలోని చారిత్రక కట్టడాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రభుత్వ యంత్రాంగం, గ్రామ పంచాయతీ పాలక వర్గంతోపాటు యువత, గ్రామపెద్దలు ముందుకొస్తే వారసత్వ సంపదను పరిరక్షించడం సాధ్యమవుతుందని మగ్దుంపూర్‌లో చేపట్టిన కార్యక్రమం చాటి చెబుతోంది. ఇలాంటి ప్రయత్నాలు గ్రామానికి ప్రత్యేక గుర్తింపును తీసుకురావడంతోపాటు భావితరాలకు స్థానిక చరిత్రపై అవగాహన కల్పిస్తాయి.బురుజు పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం, నిర్మాణం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవడం, అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టడం కూడా ముఖ్యమే. గ్రామ చారిత్రక సంపదను కాపాడేందుకు ప్రజల భాగస్వామ్యం కొనసాగాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామ సర్పంచ్ పాకాల శ్రీనివాస్, వాసర యాదమల్లు, వాసరి శ్యామ్, జాప హరికృష్ణ, స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో ఆధునిక పోకడలు

సంప్రదాయానికి కొత్త సవాళ్లు!
డీజే హోరులో జానపద గేయాలకు ప్రాధాన్యం తగ్గుతోందా?
ప్రకృతి, సంస్కృతి, ఆధునికత మధ్య సమతుల్యతే కీలకం

నంగునూరు,
అక్టోబరు 17: వుదయం

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ కాలానుగుణంగా కొత్త రూపాలను సంతరించుకుంటోంది. ఆధునిక హంగులు, డీజేలు, సామాజిక మాధ్యమాల సందడి వేడుకలకు ఆకర్షణను పెంచుతున్నప్పటికీ, కొన్ని చోట్ల సంప్రదాయ బతుకమ్మ పాటలు, జానపద కళలు, ప్రకృతితో ముడిపడిన ఆచారాలకు ప్రాధాన్యం తగ్గుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మారుతున్న కాలానికి అనుగుణంగా వేడుకలు నిర్వహిస్తూనే, బతుకమ్మ అసలు స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకృతితో పెనవేసుకున్న పూల పండుగ బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదు.. ప్రకృతితో తెలంగాణ ప్రజలకు ఉన్న అనుబంధానికి ప్రతీక. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి స్థానిక పూలతో బతుకమ్మలను పేర్చడం, మహిళలు సమూహాలుగా చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటలాడటం ఈ పండుగ ప్రత్యేకత. కుటుంబ సభ్యులు, ఆడపడుచులు కలిసి వేడుకల్లో పాల్గొనడం ద్వారా సామాజిక బంధాలు బలపడతాయి. తరతరాలుగా మౌఖికంగా అందుతున్న బతుకమ్మ పాటల్లో తెలంగాణ యాస, పల్లె జీవనం, మహిళల అనుభవాలు, సామాజిక సంబంధాలు ప్రతిబింబిస్తాయి. అందుకే బతుకమ్మను ఒక పండుగగానే కాకుండా తెలంగాణ జానపద, సాంస్కృతిక వారసత్వంగా భావించాలి. నేటి బతుకమ్మ వేడుకల్లో డీజేలు, సినిమా పాటలు, భారీ సౌండ్ సిస్టమ్‌లు కొన్నిప్రాంతాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. యువత ఉత్సాహంగా పాల్గొనడం, కొత్త తరాలు పండుగకు చేరువ కావడం సానుకూల పరిణామాలే. అయితే ఆధునిక సంగీతానికే అధిక ప్రాధాన్యం లభించి, సంప్రదాయ గేయాలు వెనుకబడితే సాంస్కృతిక వారసత్వం క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. డీజేల వినియోగంలో సమతుల్యత పాటించడం అవసరం. వేడుకల్లో సంప్రదాయ బతుకమ్మ పాటలకు ప్రత్యేక సమయం కేటాయించాలి. స్థానిక జానపద కళాకారులను ప్రోత్సహించాలి. శబ్ద కాలుష్యం వల్ల ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆధునికత పండుగకు ఆకర్షణను జోడించాలి తప్ప, దాని మూలాలను మరుగునపడచకూడదు.ఆర్భాటం కంటే ఆత్మీయతే ముఖ్యంసామాజిక మాధ్యమాల ప్రభావంతో బతుకమ్మ వేడుకల్లో ఫొటోలు, వీడియోలు, ప్రత్యేక అలంకరణలు, పోటీ ప్రదర్శనలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందంగా బతుకమ్మలను అలంకరించడం, సామూహిక వేడుకలు నిర్వహించడం పండుగకు ప్రచారం కల్పిస్తున్నాయి. అయితే ప్రదర్శన, పోటీ, ఆర్భాటాలే ప్రధానమైతే పండుగ వెనుక ఉన్న సామాజిక సందేశం మరుగునపడే అవకాశం ఉంది. ఎవరి బతుకమ్మ పెద్దది, ఎవరి అలంకరణ ఆకర్షణీయమైనది అనే పోటీ కంటే మహిళల ఐక్యత, ప్రకృతి పట్ల కృతజ్ఞత, పరస్పర ఆత్మీయతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పండుగ గొప్పతనం ఖర్చులోనో, హంగుల్లోనో కాకుండా అందరినీ కలిపే సామూహిక స్ఫూర్తిలో ఉందని గుర్తించాలి.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యంప్రకృతితో ముడిపడిన బతుకమ్మ పండుగ పర్యావరణ పరిరక్షణకు కూడా సందేశాన్నివ్వాలి. స్థానిక పూలను వినియోగించడం, అవసరానికి మించి పూల సేకరణను నివారించడం, ప్లాస్టిక్ అలంకరణలను తగ్గించడం వంటి చర్యలు చేపట్టాలి. బతుకమ్మ నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటల్లో ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలి. నిమజ్జన ప్రాంతాల్లో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయడం, వ్యర్థాలను సేకరించి సక్రమంగా తొలగించడం స్థానిక సంస్థలతో పాటు ప్రజల బాధ్యత కూడా. పర్యావరణ హితమైన వేడుకల ద్వారా బతుకమ్మ పండుగలోని ప్రకృతి ప్రేమను ఆచరణలో చూపించవచ్చు.సంప్రదాయ పరిరక్షణలో యువత భాగస్వామ్యం బతుకమ్మ సంస్కృతిని భావితరాలకు అందించడంలో యువత కీలక పాత్ర పోషించాలి. పాఠశాలలు, కళాశాలల్లో సంప్రదాయ పాటల పోటీలు, జానపద కళా ప్రదర్శనలు నిర్వహించాలి. పెద్దల నుంచి పాత బతుకమ్మ పాటలను సేకరించి డిజిటల్ రూపంలో భద్రపరచాలి. వాటి అర్థాలను కొత్త తరాలకు వివరించాలి. గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించే ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు, యువజన సంఘాలు సమన్వయంతో పనిచేస్తే సంప్రదాయాలకు మరింత ప్రాచుర్యం లభిస్తుంది. సామాజిక మాధ్యమాలను కూడా జానపద గేయాల ప్రచారానికి, తెలంగాణ సంస్కృతి విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగించుకోవచ్చు. మార్పును ఆహ్వానిద్దాం.. మూలాలను కాపాడుకుందాం!కాలంతో పాటు పండుగల నిర్వహణలో మార్పులు రావడం సహజం. బతుకమ్మ వేడుకల్లోనూ ఆధునికతకు చోటుండాలి. అయితే ఆ మార్పుల మధ్య ప్రకృతి పట్ల ప్రేమ, జానపద గేయాల మాధుర్యం, మహిళల ఐక్యత, తెలంగాణ సంస్కృతి ప్రత్యేకత నిలిచివుండాలి.తంగేడు పూల పరిమళం, బతుకమ్మ పాటల మాధుర్యం, మహిళల సామూహిక ఉత్సాహం కలిసినప్పుడే ఈ పండుగ అసలైన వైభవం ప్రతిబింబిస్తుంది. ఆధునికతను ఆహ్వానిస్తూనే సంప్రదాయాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత.

రైతులకు ఫార్మర్ ఐడీ తప్పనిసరి

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు నమోదు చేసుకోవాలి..
ఏఈఓ అభిలాష్

దౌల్తాబాద్,
అక్టోబరు 17 (వుదయం):

మండలంలోని ప్రతి రైతు ఫార్మర్ ఐడీ (రైతు గుర్తింపు కార్డు) నమోదు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) అభిలాష్ సూచించారు.మండల పరిధిలోని దొమ్మాట రైతువేదికలో ఫార్మర్ ఐడీ నమోదు ప్రక్రియను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభతరంగా రైతులకు అందించేందుకు ఈ నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు.రైతుల భూముల వివరాలు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించే ప్రక్రియలో ఫార్మర్ ఐడీ కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ వ్యవసాయ పథకాలు, రైతు సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను పొందేందుకు ఈ గుర్తింపు భవిష్యత్తులో ఉపయోగపడుతుందని వివరించారు. రైతులకు సంబంధించిన సమాచారాన్ని ఒకే వేదికపై సమీకరించడం ద్వారా ప్రభుత్వ సేవల పంపిణీని సులభతరం చేయడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రైతులు సహకరించాలిమండలంలోని రైతులందరూ ఫార్మర్ ఐడీ నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఏఈఓ కోరారు. నమోదు సమయం పులో అవసరమైన వ్యక్తిగత, భూములకు సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలన్నారు. గ్రామాల్లోని రైతులకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

జగదేవ్‌పూర్‌లో పంటల క్షేత్రస్థాయి పరిశీలన:
రైతులకు చీడపీడల నివారణపై అవగాహన

***వరిలో బిపిహెచ్ , పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు సూచనలు**
***వర్షా భావ పరిస్థితులను తట్టుకునేలా తేమ సంరక్షణ పద్ధతులపై వివరింత**
***అధికారుల సిఫార్సుల మేరకు మాత్రమే పురుగుమందులు వాడాలని విజ్ఞప్తి**

జగదేవ్‌పూర్,
అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి వరి,పత్తి తదితర పంటల పరిస్థితులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొని పంటల ఎదుగుదల, చీడపీడల ఉధృతిని సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..వరి పంటలో బ్రౌన్ ప్లాంట్ హాపర్ (BPH సుడిదోమ) పురుగు ఉనికిని గుర్తించామని, పంటను క్రమం తప్పకుండా గమనిస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. అదేవిధంగా పత్తి పంటలో రసం పీల్చే పురుగుల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని, అనవసరమైన పురుగుమందుల మిశ్రమాలను వాడకుండా సిఫార్సు చేసిన మోతాదులోనే పిచికారీ చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు నేలలో తేమ సంరక్షణ చర్యలు చేపట్టాలని, నీటి వినియోగాన్ని నియంత్రిస్తూ కలుపు నివారణ పాటించాలని రైతులకు అవగాహన కల్పించారు.పంటల్లో ఏవైనా చీడపీడల లక్షణాలు కనిపిస్తే వెంటనే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి తగిన సలహాలు పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

గోమారంలో
దుర్గామాతకు ప్రత్యేక పూజలు....

వుదయం న్యూస్ శివ్వంపేట
అక్టోబర్ 17....

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గోమారం గ్రామంలో దుర్గామాతకు నేడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి విచ్చేసి పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాధవరెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా లతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన గడ్డం కార్తీక్ రెడ్డి అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోమారం సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు. గోమారం మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి. మాజీ ఉపసర్పంచ్ కామిని శ్రీనివాస్. ఎన్ సురేందర్. వెంకట్ రెడ్డి. వేణుగోపాల్ రెడ్డి. నాచారం నాగరాజు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర గంజాయి అక్రమ
రవాణా ముఠా పట్టివేత ముగ్గురు నిందితుల అరెస్ట్

నారాయణపేట టౌన్
అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)

జిల్లా పరిధిలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. ఈ క్రమంలో శనివారం మక్తల్ పట్టణంలోని రామ్‌లీలా మైదానం వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్కూటీపై వచ్చిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభించిందని ఎస్పీ తెలిపారు. పోలీసులు మొత్తం 1.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే గంజాయి రవాణాకు ఉపయోగించిన స్కూటీ, మూడు మొబైల్ ఫోన్లు, రూ.7,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.60,000 ఉంటుందని అంచనా వేశారు.నిందితులకు డ్రగ్ టెస్ట్ నిర్వహించగా ముగ్గురికీ పాజిటివ్‌గా వచ్చినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు... ఓం అశోక్ కొరాడి, వయస్సు 22 సంవత్సరాలు, రాయచూర్, కర్ణాటక రాష్ట్రం,రాజశేఖర్ రాంచందర్ హూనారావ్, వయస్సు 60 సంవత్సరాలు, దక్షిణ సోలాపూర్, మహారాష్ట్ర,ఎం.డి. యాసీన్ బందెనవాజ్ ముఖాన్ దార్, వయస్సు 37 సంవత్సరాలు, సోలాపూర్, మహారాష్ట్ర కు చెందిన వారుగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. దర్యాప్తులో వెల్లడైన వివరాలు....ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, నిందితులు మహారాష్ట్ర రాష్ట్రం నుంచి గంజాయిని కొనుగోలు చేసి, రాయచూర్ మీదుగా మక్తల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు తీసుకువచ్చి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ అక్రమ కార్యకలాపాల వెనుక మరికొందరి ప్రమేయం ఉందా, గంజాయి సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది, ఈ వ్యవహారంలో ఆర్థిక లావాదేవీలు ఎలా సాగుతున్నాయనే అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ .428/2026 నమోదు చేసి, సెక్షన్ 8(సి) ఆర్.బ్ల్యూ 20(బి)(ii)(బి), సెక్షన్ 27(కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.
మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి....డ్రగ్స్, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం వ్యక్తిగత జీవితాలతో పాటు సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తాయని, ముఖ్యంగా యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విద్య, ఉపాధి, క్రీడలు, ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల వినియోగానికి అలవాటు పడిన వారు వైద్యులు, నిపుణుల సహాయం తీసుకుని ఆ అలవాటు నుంచి బయటపడాలని కోరారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మక్తల్, టాస్క్ ఫోర్స్ పోలీసులకు అభినందనలు... డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో సమర్థవంతంగా నిఘా ఏర్పాటు చేసి, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన మక్తల్ సీఐ రామ్ లాల్, మక్తల్ ఎస్ఐ రాజు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ అభినందించారు.

షెట్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
ఘనంగా ఉల్లాసభరితమైన దసరా క్యాంప్ ముగింపు



నారాయణఖేడ్, అక్టోబర్ 17:

విద్యార్థుల్లో సాంస్కృతిక, నైతిక విలువలను పెంపొందించడంతో పాటు వారి సర్వతోముఖ అభివృద్ధే లక్ష్యంగా షెట్కార్ చారిటబుల్ ట్రస్ట్, మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్, శ్రేయత లయ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉల్లాసభరితమైన దసరా క్యాంప్ ఘనంగా ముగిసింది. షెట్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు శివాని షెట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని రాయపల్లి రోడ్డులో గల సాయిబాబా ఫంక్షన్ హాల్‌లో వారం రోజులపాటు విద్యార్థుల కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, వారి సతీమణి ఉమాదేవి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, వారి సతీమణి అనుపమ్మ హాజరయ్యారు.ఈ దసరా క్యాంప్‌లో విద్యార్థులకు సాంస్కృతిక నృత్యాలు, సంగీతం, బాలసభ, యోగా, ధ్యానం, లాజికల్ స్కిల్స్, సేవాభావం, గురుభక్తి, క్రమశిక్షణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. అంతరం ఎంపీ ఎమ్మెల్యే సంయుక్తంగా మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక, నైతిక విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, సేవాభావం, పెద్దల పట్ల గౌరవం, భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అభినందించారు.వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించి, విజయవంతంగా దసరా క్యాంప్‌ను ముగించిన షెట్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు శివాని షెట్కార్‌ను, నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం ఏ ప్రశాంతి, పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గిరిజ శెట్కార్, పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి, సీనియర్ నాయకులు తాహిర్ అలీ, జ్ఞానేశ్వర్ రెడ్డి, మాణిక్ రావు పటేల్, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

బవసార సమాజ్ ఆధ్వర్యంలో
ఘనంగా బతుకమ్మ సంబరాలు

నారాయణపేట
అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా నారాయణపేట శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరంలో బావ సార్, క్షత్రియ సమాజం వారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధమైన రంగురంగుల చీరలు ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.
ఈ వేడుకల్లో బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని మరింత శోభాయమానంగా మార్చారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని శ్రీ దత్తాత్రేయ స్వామి భవసార క్షత్రియ సమాజం వారు తెలిపారు.

తుల్జాపూర్ అంబాభవాని అమ్మవారిని
దర్శించుకున్న పులిమామిడి మమత రాజు దంపతులు

సదాశివపేట
అక్టోబర్ 17 (వదమం)

:సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలుతుల్జాపూర్‌లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పులిమామిడి రాజు
దేవి నవరాత్రుల మహోత్సవంలో భాగంగా మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తుల్జాపూర్‌లో కొలువుదీరిన శ్రీ తుల్జా భవాని అమ్మవారిని సంగారెడ్డి ఎమ్మెల్యే కాంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు, ఆయన సతీమణి, సదాశివపేట 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పండితులు రోహిత్ కదం పరమేశ్వర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, గోందళం, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తుల్జాపూర్‌కు విచ్చేసిన భక్తుల కోసం



పులిమామిడి రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ, సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలందరిపై తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.
ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో రైతులు పంటల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.మరోవైపు నిత్యాన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులిమామిడి రాజు దంపతులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించి, అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి రాజు మిత్రులు నర్సింలు, తాలెల్మ రాము, సోమ శంకర్, పీఎంఆర్ యువసేన నాయకులు, వారి కుటుంబ సభ్యులు గాండ్ల పద్మ, మనోజ్, మాధవి, రాణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు
తెలిపిన బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి

అక్బర్ పేట భూంపల్లి
అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా అక్బర్ పేటభూంపల్లి మండల ప్రజలకు, నియోజకవర్గ ప్రజలందరికీ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రవి హృదయపూర్వక బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్ర

ఖేడ్ అభివృద్ధి పనులకు రూ.45 కోట్లా నిధుల మంజూరు..

ఎమ్మెల్యే సంజీవరెడ్డి*

నారాయణఖేడ్ అక్టోబర్ 17 (వుదయం)

సంగారెడ్డి జిల్లా:నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు, వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల వెనుక రూ.5 కోట్లతో ఇండోర్,ఔట్‌డోర్ స్టేడియం నిర్మాణ పనులకు నిధులు మంజూరయ్యాయని,తదుపరి విడతలో మరో రూ.5 కోట్లు కేటాయించేందుకు కృషి చేస్తామని చెప్పారు.బోరంచలో ఎకో కాటేజీలకు రూ.2 కోట్లు,బోటింగ్‌కు రూ.2 కోట్లు మంజూరయ్యాయని,కమలాపూర్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. బంజారా భవన్‌కు రూ.2 కోట్లు,ఎస్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.1.5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.ఆర్డీవో,తహసీల్దార్,క్యాంప్ కార్యాలయాల సముదాయానికి రూ.12.5 కోట్లు మంజూరై టెండర్ దశలో ఉందన్నారు. మహిళల ఉపాధి కోసం సెట్విన్ కేంద్రం,నిజాంపేటలో రూ.10 కోట్లతో ఆధునిక పాఠశాల,మనూరు మండలంలో విద్యాసంస్థ ఏర్పాటు,అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ వంటి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

పూడూర్ అక్టోబర్ 18:-

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, శనివారం చెంగోముల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ నిర్వహణ, పోలీస్ సిబ్బంది విధులు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలు, లాకప్, రైటర్స్ రూమ్‌తో పాటు వివిధ విభాగాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో పరిశుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ,సిబ్బంది విధుల నిర్వహణకు సంబంధించిన అంశాలను పరిశీలించి, స్టేషన్ నిర్వహణలో నిర్దేశిత ప్రమాణాలను పాటించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లు, కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా ఐసీజే ఎస్ , సీసీటీఎన్ ఎస్ వ్యవస్థల్లో కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, డేటా అప్‌డేషన్‌లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తును వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఎన్ డి పి ఎస్ కేసుల దర్యాప్తు, నిందితులకు సంబంధించిన వివరాల నమోదు, సాక్ష్యాధారాల సేకరణ, కేసుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల కేసుల్లో ప్రమాద కారణాలను విశ్లేషిస్తూ, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా దర్యాప్తు చేపట్టాలని, ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే , పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను బాధ్యతా యుతంగా స్వీకరించి చట్టప్రకారం పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ దిశానిర్దేశం చేశారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో పారదర్శకత,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం,కేసుల త్వరిత పరిష్కారం, ప్రజలకు సమర్థవంత మైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యాలుగా పనిచేయాలని ఎస్పీ సూచించారు.
ఈ కార్యక్రమంలో పరిగి సీఐ కొండల్ రెడ్డి, చెంగోముల్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

పూల పండుగతో పులకించిన కలెక్టరేట్ ఘనంగా బతుకమ్మ సంబరాలు

నాగర్ కర్నూల్, అక్టోబర్ 17 (వుదయం బ్యూరో):

తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలతో నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణం శనివారం సాయంత్రం సందడిగా మారింది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక మహిళా సంఘాల భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు .ఈ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.చెన్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డీఆర్వో పాండు, పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, అదనపు పీడీ రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొని సందడి చేశారు.మహిళలు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ ఆడిపాడారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అన్నారు.ప్రకృతి పూలతో బతుకమ్మను పేర్చి మహిళలంతా కలిసి జరుపుకోవడం మన సంస్కృతి గొప్పదనమన్నారు. ఈ పండుగ మహిళల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతితో మనిషి అనుబంధాన్ని చాటుతుందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.
గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలు మహిళల్లో ఉత్సాహాన్ని నింపాయి.

సైబర్ మోసాలపై సమరశంఖం!

అత్యాశకు బలికావద్దు.. అప్రమత్తతే రక్షణ! సైబర్ నేరాలపై ప్రజా చైతన్యం అవసరం: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు

గద్వాల అక్టోబర్ 17 (వుదయం కరస్పాండెంట్)

సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోవద్దని, అత్యాశకు లోనై ఆర్థికంగా నష్టపోవద్దని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు సూచించారు. “ఆగండి.. ఆలోచించండి.. అడుగు వేయండి” అనే నినాదంతో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సైబర్ భద్రతా అవగాహన మాసోత్సవంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగంలో ఐడీఓసీ, పోలీస్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించి, సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, రుణ యాప్‌లు, లాటరీలు, ఆన్‌లైన్ ఆఫర్ల పేరుతో జరిగే మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. ఒకసారి వినియోగించే రహస్య సంఖ్య, ఏటీఎం రహస్య సంఖ్య, డిజిటల్ చెల్లింపుల రహస్య సంఖ్య, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని, గుర్తుతెలియని లింకులను తెరవవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సహాయ నంబరుకు ఫోన్ చేసి, సైబర్ నేరాల వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఇతరులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అదనపు ఎస్పీ కే. శంకర్, సైబర్ నేరాల విభాగం, పోలీస్, ఐడీఓసీ సిబ్బంది పాల్గొన్నారు.

పారామెడికల్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాలలో 60 సీట్లు.. ఈ నెల 24లోగా దరఖాస్తుల సమర్పణ

గద్వాల, అక్టోబర్ 17 (వుదయం బ్యూరో)

ప్రభుత్వ వైద్య కళాశాలలో పారామెడికల్ విద్యను అభ్యసించాలనుకునే అభ్యర్థులకు అవకాశం కల్పిస్తూ గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు. రెండేళ్ల వ్యవధి గల డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో 30, డిప్లొమా ఇన్ ఈసీజీ టెక్నీషియన్ కోర్సులో 30 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ బైపీసీ ఉత్తీర్ణులకు తొలి ప్రాధాన్యం ఇవ్వనుండగా, వారు అందుబాటులో లేని పక్షంలో ఎంపీసీ, ఇతర గ్రూపుల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అవకాశం కల్పించనున్నారు. అర్హులైన అభ్యర్థులు https://www.tgpmb.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తుతో పాటు ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతుల ఒక సెట్, రూ.100 ప్రాసెసింగ్ ఫీజును ఈ నెల 24వ తేదీ సాయంత్రం 4 గంటల్లోపు గద్వాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ సూచించారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం https://www.gmcjogulambagadwal.org/, https://www.tgpmb.telangana.gov.in వెబ్‌సైట్లను సందర్శించవచ్చని తెలిపారు. ఇతర సందేహాల నివృత్తికి 8008188253 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు తూడుకుర్తి విద్యార్థులు

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబర్ 17, (వుదయం ప్రతినిధి)

45వ రాష్ట్ర అంతర్‌జిల్లాల జూనియర్ ఖో ఖో పోటీలకు తూడుకుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో వీరు పాల్గొన్నారు.బాలికల విభాగంలో అచ్యుతాపురం నందిని, పిట్టల వైష్ణవి, కోట్ల పల్లవి, బాలుర విభాగంలో మహమ్మద్ గౌస్ పాషా, దాసరి నరహరి (రేహాన్) ఎంపికయ్యారు. విద్యార్థుల ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మొల్ల సత్యనారాయణ హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి తూడుకుర్తి గ్రామంతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, జాతీయస్థాయికి ఎంపికయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఎంపిక వివరాలను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ వెల్లడించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

నూతన ఆర్టీఏ కార్యాలయం ప్రారంభం

నాగర్ కర్నూల్ రూరల్, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో వాహనదారులకు శుభవార్త. జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీఏ కార్యాలయంలో సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. దీంతో జిల్లా ప్రజలు, వాహనదారులకు రవాణా శాఖ సేవలు మరింత చేరువ కానున్నాయి.ఇప్పటివరకు పాత కార్యాలయంలో ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు నూతన కార్యాలయం అందుబాటులోకి రావడంతో సౌకర్యవంతంగా సేవలు పొందే అవకాశం కలిగింది. విశాలమైన ప్రాంగణం, మెరుగైన వసతులతో నూతన కార్యాలయాన్ని అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ నూతన కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ, రెన్యువల్, వాహనాల రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, పన్నుల చెల్లింపు, ఇతర రవాణా సంబంధిత సేవలన్నీ అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి ఇమ్రాన్ అహ్మద్ మాట్లాడుతూ కొల్లాపూర్ చౌరస్తా వద్ద కలెక్టరేట్ సమీపంలో నూతన ఆర్టీఏ కార్యాలయాన్నిప్రారంభించామని,ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. నూతన కార్యాలయంలో అందిస్తున్న సేవలను జిల్లా ప్రజలు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సత్వర సేవలు అందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.నూతన కార్యాలయం ప్రారంభంతో జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు కలెక్టరేట్‌తో పాటు ఇతర శాఖల పనులతో పాటు ఆర్టీఏ సేవలు కూడా ఒకే ప్రాంతంలో పూర్తి చేసుకునే వెసులుబాటు కలిగిందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆధార్‌లో రాష్ట్రం పేరు మార్పునకు 60 రోజులే గడువు!

‘ఆంధ్రప్రదేశ్’ స్థానంలో ‘తెలంగాణ’గా సవరణకు అవకాశం

గద్వాల, అక్టోబర్ 17 (వుదయం బ్యూరో)

ఆధార్ కార్డుల్లో రాష్ట్రం పేరు ఆంధ్రప్రదేశ్’గా నమోదైన వారు అప్రమత్తం కావాలి.ఆ వివరాలను ‘తెలంగాణ’గా సవరించుకు నేందుకు 60 రోజుల గడువు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.
తెలంగాణ ప్రభుత్వం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ, భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ సమన్వయంతో ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు శనివారం వెల్లడించారు. ఖమ్మం మినహా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన తొమ్మిది జిల్లాలకు చెందిన ప్రభావిత నివాసితులకు ఈ అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.
ప్రజా నోటీసు జారీ చేసిన తేదీ నుంచి 60 రోజులలోపు ఆధార్ చిరునామాలో రాష్ట్రం పేరును సవరించుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత కూడా మార్పు చేసుకోని వారి ఆధార్ చిరునామాల్లో రాష్ట్రం పేరును భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ స్వయంచాలకంగా సవరించే ప్రక్రియ చేపడుతుందని తెలిపారు. ఈ సవరణ రాష్ట్రం పేరు వరకే పరిమితమవుతుందని, ఇతర చిరునామా వివరాల్లో మార్పులు ఉండవని స్పష్టం చేశారు. పిన్‌కోడ్‌ల ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు అధికారులు పరిశీలన చేపడుతున్నట్లు వెల్లడించారు. సంబంధిత ప్రజలు తమ ఆధార్ వివరాలను తనిఖీ చేసుకుని,గడువులోగా అవసరమైన సవరణలు పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

బస్టాండ్‌లో సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

తెలకపల్లి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో శనివారం పోలీస్ కమ్యూనిటీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రయాణికులకు సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు బాలకృష్ణ, ప్రభాకర్, నాగరాజు, శ్రీను నాయక్ పాల్గొన్నారు.

నల్లమల పుణ్యక్షేత్రాల నిలయం ఉమామహేశ్వరంలో మారుతి సాగర్ ప్రత్యేక పూజలు

అచ్చంపేట, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

శ్రీశైలం ఉత్తర ద్వారంగా భాసిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శనివారం సాయంత్రం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.ఈ సందర్భంగా మారుతి సాగర్ మాట్లాడుతూ నల్లమల ప్రాంతం పుణ్యక్షేత్రాలకు నిలయమని, ఎంతో గొప్ప చరిత్ర, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన ప్రాంతమని అన్నారు.ఇక్కడికి వచ్చినప్పుడల్లా సొంత కుటుంబ సభ్యులను కలుసుకున్నంత ఆనందం కలుగుతుందన్నారు.ఆయన వెంట యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వీధికుక్కల స్వైరవిహారం.. బాలుడిపై దాడి!

ఇందువాసిలో భయాందోళనలు.. అధికారుల స్పందన కోసం గ్రామస్తుల ఎదురుచూపులు

గద్వాల, అక్టోబర్ 17 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో వీధికుక్కల బెడద ఆందోళన కలిగిస్తోంది. శనివారం రమేష్‌కుమారుడు జగదీష్‌పై వీధికుక్క దాడి చేయడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో వీధికుక్కల సంచారం పెరగడంతో చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ఘటన జరగక ముందే గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు స్పందించి వీధికుక్కల బెడదను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఖాకీ కంటికి కునుకేది?

గద్వాల, అక్టోబర్ 17 (వుదయం బ్యూరో)

(ప్రత్యేక కథనం):పట్టణం నిమ్మళంగా నిద్రిస్తున్న వేళ... వీధి దీపాల నీడల్లో ఒక ఖాకీ నీడ జాగారంచేస్తుంటుంది. సమాజం పండుగ ఆనందాల్లో మునిగితేలుతున్న వేళ... అలజడులు రేగకుండా ఒక హస్తం అహర్నిశలూ కాపలా కాస్తుంటుంది. ఎండనక, వాననక, పగలనక, రాత్రనక ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీస్ దళాల త్యాగాలు వెలకట్టలేనివి. బూట్ల చప్పుడు వెనుక దాగిన మానసిక సంఘర్షణలు, నిద్రలేని రాత్రుల వెనుక ఉన్న కుటుంబ త్యాగాలు సమాజానికి కనిపించని నాణేనికి మరోవైపు! కర్తవ్య దీక్షలో... కుటుంబానికి దూరం! పోలీస్ ఉద్యోగం అంటే కేవలం యూనిఫాం ధరించి అధికారం చెలాయించడం కాదు. అదొక నిరంతర అగ్నిపరీక్ష. అనుక్షణం ఒత్తిళ్లు, అనిశ్చితి, ప్రాణసంకటమైన పరిస్థితుల నడుమ సాగే మహాయజ్ఞం. సొంత కుటుంబంతో గడపాల్సిన అమూల్యమైన సమయాన్ని సమాజ క్షేమానికే ధారపోస్తారు. పండుగలు, పర్వదినాలు, బంధోబస్తులు వచ్చినప్పుడు కనీసం ఇంట్లో పిల్లలతో గడిపే వెసులుబాటు కూడా వారికి ఉండదు. అత్యవసర వేళల్లో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి రంగంలోకి దిగడమే వారి వృత్తిధర్మం. మారిన నేరం.. వ్యూహాత్మక విరుచుకుపాటు! ఒకప్పుడు దొంగతనాలు, దోపిడీలు, శాంతిభద్రతల సమస్యలకే పరిమితమైన నేర ప్రపంచం... నేడు డిజిటల్ రూపు దాల్చింది. సైబర్ మోసాలు, సాంకేతిక నేరాలు సమాజానికి పెద్ద సవాలుగా మారాయి. మారుతున్న నేరాల ధోరణికి అనుగుణంగా పోలీసులు తమ శైలిని మార్చుకుంటున్నారు. ఆధునిక సాంకేతిక కేవలం నేరాల కట్టడి మాత్రమే కాదు... ప్రకృతి విపత్తులు, భారీ వర్షాలు, వరదలు, ప్రమాదాల సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజా సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యల్లో మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. సవాళ్లు అనేకం.. సంక్షేమం అత్యవసరం! మానసిక ఒత్తిడి, సిబ్బంది కొరత, అపరిమిత పనివేళలు, సరైన విశ్రాంతి లేకపోవడం నేడు పోలీస్ రంగాన్ని వేధిస్తున్న ప్రధాన సమస్యలు. ఇన్ని ఒత్తిళ్ల నడుమ పనిచేస్తున్న పోలీసులకు నిరంతర ఆరోగ్య పరీక్షలు, మానసిక కౌన్సెలింగ్, తగిన విశ్రాంతి, ఆధునిక పరికరాలు అందించడం తక్షణ అవసరం. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు సమాజం, ప్రభుత్వం నిరంతరం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజల భాగస్వామ్యమే కొండంత బలం! చట్టాలను గౌరవించడం, వదంతులను నమ్మకపోవడం, నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం అందించడం పౌరులుగా మన ప్రాథమిక బాధ్యత. ప్రజల సహకారం ఉన్నప్పుడే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. అలాగే, పోలీసు వ్యవస్థలోనూ పారదర్శకత, ప్రజాస్వామ్య బద్ధమైన జవాబుదారీతనం పెరిగినప్పుడే ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుంది.
ప్రజా భద్రత కోసం తమ సుఖసంతోషాలను త్యాగం చేస్తున్న ఖాకీ వ్యవస్థను గౌరవిద్దాం! వారి సమస్యలను గుర్తిస్తూ... సురక్షిత, భద్రమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములవుదాం!

పాలెం వెంకన్న ఆలయంలో వైభవంగా అమ్మ వారి పూజలు

లక్ష్మీ అవతారంలో అమ్మవారు

(బిజినపల్లి అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి)

మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలర్మేల్ మంగ సమేత శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయంలో దుర్గా పూజలు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు, శ్రీ పద్మావతి మాతృమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు . శనివారం అమ్మవారిని శ్రీ లక్ష్మీ దేవిగ అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మాజీ ఎంపిపి. శ్రీనివాస్ గౌడ్, సుమలత దంపతులు, రామ్మోహన్ రెడ్డి, మంజుల దంపతులు , సోమశిల శారద, ఆధ్వర్యంలో అమ్మ వారి ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. పూజారి జయంత్ ఆధ్వర్యంలో వీరికి ఆశీర్వాదాలు అందచేశారు. సాయంత్రం కుంకుమార్చన , అనంతరం లక్ష దీపారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం బతుకమ్మ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు జి. వెంకటేష్, వినయ్ కుమార్,సన్నీ,నాగిరెడ్డి,తేజ, శశాంక్, నితీష్,జశ్వంత్, వినయ్, శ్రీను, పూసల మోహన్, సాయి గౌడ్ మరియు పద్మావతి మాతృమండలి సభ్యులు రాజేశ్వరి, యాదమ్మ శారద,అరుణ, మంజుల, పుష్పలత, రాజేశ్వరి, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశనేశ్వర స్వామికి వైభవంగా తిలతైల అభిషేక పూజలు

పరమ-శివునికి రుద్రాభిషేకాలు

బిజినపల్లి అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుక్ల పక్షం సప్తమి అష్టమి మూలా పూర్వాషాఢ నక్షత్రము నాడు బీజినేపల్లి మండలం పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల శ్రీశనేశ్వర స్వామికి భక్తులచే శని గ్రహదోష నివారణకు స్వామివారికి తిలతైలా అభిషేకలు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తి శ్రద్ధలతో జరిగాయి.శ్రీస్వార్థా సప్తజేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం నాడు ప్రత్యేకంగా తిలతైల అభిషేకాల పూజలునిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ మాసంలో స్వామివారిని కొలిచిన సంతృప్తి పొంది విశేష ఫలితాన్ని భక్తులకు ఇస్తారని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు జన్మ రిత్యా,గోచార రీత్యా శని గ్రహ దోష నివారణకు స్వామివారిని శక్తిమేరకు పూజించాలని అన్నారు. ఈ ఆలయంలో గోన బుద్దారెడ్డి కాలంనాటి బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు, దీపారాధన నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక అర్చనపూజలు భక్తులచేనిర్వహించారు.అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఆలయ ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు, గ్రామ సర్పంచ్ టి.సుగుణమ్మ,కమిటీ సభ్యులు కెంచె రాజేష్, ప్రభాకరచారి ,పుల్లయ్య, అడ్వకేట్ వీర శేఖర్ చారి, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆట స్థలం వద్ద బోరింగ్ కు మరమతులు

ఐదో వార్డు సభ్యుడు గుండ్లపల్లి విజయ్.

ఖానాపురం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

మహిళకు అత్యంత ఇష్టమైన సద్దుల బతుకమ్మ ఆట స్థలం తుంగబంధం కాలువ వద్ద ఉన్న బోరింగ్ కు మరమ్మతులు చేయించి సద్దుల బతుకమ్మను ఆడే మహిళలకు

పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు గ్రామ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ సూచన మేరకు ఈ బోరింగ్ ను రిపేరు చేయించినట్లు ఐదవ వార్డు సభ్యుడు గుండ్లపల్లి విజయ్ తెలిపారు. ఈ బోరింగ్ రిపేరుతో ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులకు, పంట పొలాలకు వెళ్లే రైతులకు కూలీలకు నీటి ఇబ్బందులు తప్పినట్టు పలువురు వాహనదారులు రైతులు కూలీలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోరింగ్ మెకానిక్ ముడుసు రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి.

ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.

ఖానాపురం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఎమ్మెల్సీ ఇన్చార్జిలకు తెలిపారు. మండలంలోని కొత్తూరు, రంగాపురం గ్రామంలోని ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీ లించారు. ఈ సందర్భంగా పట్టభద్రులను ఉద్దేశించి ఏఎంసి వైస్ చైర్మన్ మాట్లాడుతూ కొత్తూరు, రంగాపురం గ్రామంలోని పట్టభద్రులందరూ త్వరగా ఓటు నమోదు చేసుకోవాలని లేదా మీ దగ్గరికి వచ్చే ఎమ్మెల్సీ ఇన్చార్జిలకు సంబంధిత ధ్రువ పత్రాలు అందజేస్తే ఉచితంగా ఓటు నమోదు చేస్తారని పట్టబదులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ కోడి మల్లేష్ యాదవ్, ఖానాపురం క్లస్టర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ చలిగంటి మల్లికార్జున్, సర్పంచులు జాటోత్ వినోద్ కుమార్, పిండి అనూషకుమార్, ఉపసర్పంచ్ అరే సంపత్ కుమార్, సోషల్ మీడియా ఇన్చార్జ్ నాంచారి కుమారస్వామి, నాయకులు సోగల స్టాలిన్, ఎర్రబెల్లి బలరాం, బాలు నాయక్, విజేందర్, సురేష్, ప్రశాంత్, రమేష్, జోసెఫ్, నరేష్, పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు ముందుకు రావాలి

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ శ్రీరామోజు శ్రీనాథ్ గారి ఆధ్వర్యంలో

కాజీపేట్ అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):-

అర్హులైన ప్రతి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని మాజీ ప్రభుత్వ చీ విప్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు కాజీపేట్ దర్గా 48 డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలను శాశ్వతమండలిలో సమర్థవంతంగా ప్రస్తావించడానికి వారి ఓటు హక్కు కీలకమన్నారు ఓటర్ నమోదుపై అవగాహన లేని అర్హులైన పట్టభద్రులకు సహకారం అందించేందుకు ఉచిత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు పట్టభద్రులు యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ 48 డివిజన్ ఇంచార్జ్ మాజీ డివిజన్ అధ్యక్షుడు సీనియర్ నాయకులు కార్యకర్తలు పట్టబద్రులు పాల్గొన్నారు

ప్రకృతి ఆరాధన, సాంస్కృతిక వైభవానికి ప్రతీక సద్దుల బతుకమ్మ

– డీసీసీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి

హనుమకొండ జిల్లా మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ అధ్యక్షులు

హనుమకొండ సిటీ, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు సజీవ ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను జిల్లాలోని మహిళలందరూ అంబరాన్ని తాకే ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని హనుమకొండ జిల్లా

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆయన శనివారం ఒక ప్రకటన ద్వారా జిల్లాలోని మహిళా సోదరీమణులందరికీ ఘనంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా పూలను దైవంగా పూజించి, ప్రకృతిని ప్రేమించే ఏకైక గొప్ప పండుగ మన బతుకమ్మ అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధించే మన అద్భుతమైన సాంప్రదాయాన్ని భక్తిశ్రద్ధలతో భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐక్యతతో పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి దసరా కానుకల పంపిణీ

పలిమెల, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

పలిమెల గ్రామపంచాయతీ లో దసరా పండుగ సందర్భంగా శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ పుష్పలతతిరుపతి సిబ్బందికి దసరా కానుకలను పంపిణీ చేశారు.గ్రామంలో ప్రతిరోజు వాడలఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు పండగవేళ సంతోషంగా ఉండాలని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అన్నారు. సిబ్బందిని పిలిచి బట్టలు పెట్టగానే ఆశ్చర్యానికి గురయ్యామని సంతోషం వ్యక్తం చేసి, గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాటు ఉప సర్పంచ్ కామేశ్వరిసురేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఆడే ప్లేస్ లను పరిశీలించిన అధికారులు.

ఖానాపురం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

నేడు ఆదివారం మహిళలకు అత్యంత ఇష్టమైన సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను మండల అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్లేస్ ల పద్ద లైటింగ్ ఏర్పాట్లను సంబంధిత ఏర్పాట్లును ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్లు కార్యదర్శులు సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పసపర్తి అద్వైత, ఎస్ఐ జి రామ్మోహన్, సర్పంచుల పోరం మండల కార్యదర్శి దాసరి రమేష్, ఎంపీఓ సునీల్ కుమార్, కార్యదర్శి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ బోడ పూలునాయక్, పోలీస్ సిబ్బంది సుమను, వీరాస్వామి, హోంగార్డ్ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ఆశయం.

పాకాల సరస్సు కాలువల మరమ్మతులకు 150 కోట్ల ప్రతిపాదనలు మంజూరుకు సిద్ధం. గ్రామపంచాయతీకి, మహిళా బిల్డింగు నిర్మాణం కోసం భూమి పూజ.

నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత దొంతి మాధవరెడ్డి.

ఖానాపురం, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ మండల గ్రామ ప్రజలకు తెలిపారు. మండలంలోని నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ బాలు తండా గ్రామపంచాయతీ నిర్మాణానికి 20 లక్షల రూపాయలతో నూతనంగా గ్రామపంచాయతీ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ బానోత్ సునీతబాలకిషన్, ఏఎంసీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్,ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాద్రాజు వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ధర్మరావు పేట గ్రామంలోని 10 లక్షల రూపాయలతో మహిళా బిల్డింగ్ కు మహిళా సంఘం వివో లు, సీఎల్ తో కలిసి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను వివిధ రంగాలలో ఆర్థికంగా అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వం ముఖ్యమంత్రి లక్ష్యమని ఎమ్మెల్యే తెలుపుతూ, మహిళా సంఘాల మహిళలను ఏ రంగాల్లో వారికి నైపుణ్యం ఉంటే ఆ రంగాలను ప్రోత్సహించుకుంటూ మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి కోటి రూపాయలకుపైగా వ్యాపారం చేసే విధంగా ప్రోత్సహించి మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. పాకాల సరస్సు చివరి ఆయకట్టు వరకు రైతుల పంట పొలాలకు నీరు అందించడమే లక్ష్యమని తెలుపుతూ, పాకాల సరస్సు కాలువల మరమ్మతుల కోసం 150 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తొందరలోనే మంజూరు కాగానే పాకాల సరస్సు కాలువలను ఈ యాసంగిలోనే రెండు కాలువలను సరస్సు వద్ద నుండి పూర్తిస్థాయిలో చివరి వరకు కాంక్రీట్ తో నిర్మాణం చేపడతామని తెలుపుతూ, మిగిలిన కాలువలను వచ్చే యాసంగిలో పూర్తి చేస్తామని రైతులకు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యప్రారంభం కాకముందే ప్రస్తుత పరిస్థితుల్లో ఏల్ నీనో ప్రభావంతో గ్రామాలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పాకాల వాగు వద్ద నుంచి పైప్ లైన్ వేసి నీటిని సప్లై చేసే విధంగా చూస్తామని గ్రామ ప్రజలకు తెలిపారు. రైతులకు పట్టాలు లేనందున రైతులకు ఎదురవుతున్నట్లు ఎమ్మెల్యే తెలుపుతూ, ఇట్టి విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి భూముల సర్వే అనంతరం ప్రభుత్వం ముఖ్యమంత్రి రెవిన్యూ మంత్రి హోమీ మేరకు రైతులకు పట్టాలు అందే విధంగా చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి గ్రామ మహిళలు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ గతంలో గ్రామానికి ఆర్టీసీ బస్సు ఎన్నిట్రిప్పులు వచ్చాయో ప్రస్తుతం కూడా అదే విధంగా వచ్చే విధంగా ఆర్టీసీ డిఎంతో మాట్లాడి సమస్యను సాల్వ్ చేస్తానని గ్రామ ప్రజలకు మహిళలకు ఎమ్మెల్యే తెలిపారు. నూతన గ్రామపంచాయతీ నిర్మాణము, మహిళా బిల్లింగ్ నిర్మాణం మూడు నెలలు పూర్తి చేయాలని నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో వసపర్తి అద్వైత, పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటి రంజిత్ రెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, సర్పంచులు జాడి అచ్యుతం, పెసరు రాణి, మూడు దేవేందర్, బోడ రమేష్, భానుప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ గట్టి సారంగపాణి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, సొసైటీ పర్సన్లు శివరాత్రి వెంకన్న, దేవినేని వేణు గోపాల్ రావు,

నాయకులు కార్యకర్తకు కార్యదర్శులు సంబంధించిన శాఖ అధికారులు వివోలు సిఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ విలువలను దిగజారుస్తున్న పాలక పార్టీలు

చట్టసభలకు వన్నె తెచ్చిన ప్రజానాయకుడు కామ్రేడ్ ఓంకార్.

ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.

నర్సంపేట వుదయం ప్రతినిధి

అక్టోబర్ 17.

కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలనువిస్మరిస్తున్నాయని, రాజకీయ విలువలను దిగజారుస్తూ ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అమర జీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ చూపిన బాటలో పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఎంసీపీఐ(యు) వ్యవస్థాపకుడు అమర జీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 18వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం నర్సంపేట పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుంచి అంగడి సెంటర్లోని కామ్రేడ్ ఓంకార్ విగ్రహం వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్య హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని, రాజ్యాంగ వ్యవస్థలకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ హక్కుల కోసం పోరాడితే నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, ప్రశ్నించే గొంతులను అణచివేసే ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరంగా పరిగణించే పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. మరోవైపు దేశంలో నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరలు, ప్రజల ఆర్థిక ఇబ్బందులు, ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి, తమ ఇష్టానుసారంగా పాలన సాగిస్తున్నాయని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన కామ్రేడ్ ఓంకార్ రాజకీయ జీవితాన్ని ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.నీతి, నిజాయితీ, ప్రజాసేవకు మారుపేరుగా నిలిచిన ఓంకార్ చట్టసభలకు వన్నె తెచ్చారని, అసెంబ్లీలో ప్రజల తరపున గళమెత్తి 'అసెంబ్లీ టైగర్'గా పేరుగాంచారని కొనియాడారు. ఆయన ఆశయాలు, ఆచరణ, త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబూరావు, వంగల రాగసుధ, సింగతి మల్లికార్జున్, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కల కోట్ల యాదగిరి, కేశెట్టి సదానందం, బుడిమె సురేందర్, గాజుల వెంకటయ్య, దామ సాంబయ్య,

జన్ను రమేష్, అల్లి సాబ్, అనుమాల రమేష్, పేరబోయిన ఐలోని, గీసపాక కొమురయ్య, కర్ని సాంబయ్య, పెద్దారపు కుమారస్వామి, నాగేల్లి భాస్కర్, ఉప్పుల పద్మ, బక్కయ్య, రామన్న, రాకేష్, ఏఐసీటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు సిరిబొమ్మల భాస్కర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నరకుడు రవీందర్ కుటుంబానికి అండగా ఉంటాం

ఏకశిలా ఆసుపత్రిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్‌ను పరామర్శించారు

టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా..

ప్రత్యేక చొరవ చూపిన వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ శ్రీనివాస్.

పర్వతగిరి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరకుడు రవీందర్ అనారోగ్యంతో ఏకశిలా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆసుపత్రికి వెళ్లి రవీందర్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను అడిగి రవీందర్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. రవీందర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని, ఆర్థికంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి, కుటుంబ ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ సిలువేరు శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న రవీందర్ కుటుంబానికి అండగా నిలిచేందుకు నాయకులు ముందుకు రావడం పట్ల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బండెల రాజభద్రయ్య, వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనిల్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ, దసరా మహోత్సవాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వానం

ఆహ్వాన పత్రిక అందజేసిన పర్వతగిరి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

పర్వతగిరి , అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ,మరియు విజయదశమి (దసరా) మహోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు పర్వతగిరి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఓటరు దరఖాస్తులు, నోటీసులను గడువులోగా పరిష్కరించాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితా తయారీలో అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి):

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, జారీ చేసిన నోటీసులను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతి, పెండింగ్ నోటీసులు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారం, ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితా తయారీకి సంబంధించిన ఫారం-18 దరఖాస్తుల పరిశీలనపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 ద్వారా అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హుల పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించారు. పేర్ల తొలగింపు, నమోదుపై అభ్యంతరాలకు సంబంధించి ఫారం-7 ద్వారా అందిన దరఖాస్తులపై నిబంధనల ప్రకారం విచారణ చేపట్టి నిర్ణయం తీసుకోవాలన్నారు.ఓటరు వివరాల సవరణ, చిరునామా మార్పు తదితర అంశాలకు సంబంధించి ఫారం-8 ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు.ఓటర్ల జాబితా సవరణలో భాగంగా జారీ చేసిన నోటీసులపై అవసరమైన విచారణ చేపట్టి, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దశలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితా తయారీకి సంబంధించి అందిన ఫారం-18 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారుల అర్హతలు, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించి, ఎన్నికల సంఘం నిర్దేశించిన అర్హత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. అర్హుల పేర్ల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాబితా తయారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ దరఖాస్తులు, నోటీసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, తొర్రూరు మహబూబాబాద్ ఆర్డివోలు గణేష్, రాజేశ్వరి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నితీష్, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్,, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించే ఉద్యోగులకు భద్రత కల్పించాలి

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం బీసీ యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు తిరుపతి జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 17 (వుదయం జిల్లా ప్రతినిధి):

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, బీసీ యునైటెడ్ ఫ్రంట్ నాయకులు సముద్రాల తిరుపతి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాటికంటి రవికుమార్‌లు డిమాండ్ చేశారు.ఎన్. హెచ్. ఎం. జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలకు శనివారం వారు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు 2022 నుంచి పెండింగ్‌లో ఉన్న 5 శాతం వేతన పెంపు, 8 శాతం వార్షిక వేతన పెంపును అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే 180 రోజుల ప్రసూతి సెలవులు, ఈ హెచ్ ఎస్./ఈ ఎస్ ఐ. సౌకర్యాలు, ప్రమాద బీమా కల్పించాలని, పెండింగ్ వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు బీసీ సంఘాల మద్దతు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నారగోని ఎల్ల స్వామి గౌడ్, ఎన్ హెచ్ ఎం. ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

బంగారం పాలిష్ పేరుతో మోసం... మహిళ పుస్తెల తాడు చోరీ



భాధితురాలు ఫిర్యాదుమేరకు కేసు నమోదు.

మొత్తం విలువ మూడు తులాలు అక్షరాల 1,50,000/-

పర్వతగిరి ఎస్ఐ. పి. రాజ్ కుమార్

పర్వతగిరి , అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో బంగారం, వెండి ఆభరణాలు పాలిష్ చేస్తామని నమ్మించి ఓ మహిళ పుస్తెల తాడు ను చోరీ చేసి ఇద్దరు వ్యక్తులు పరారైన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు రు. 1.50 లక్షల విలువైన బంగారాన్ని నూరికి గురైనట్లు పోలీసులు తెలిపారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదు రాలు /మాలోతు శాంతి ,భర్త హనుమ, 50 సంవత్సరాలు, గృహిణి ,లంబాడ గ్రామం .(బాజీ తండా) . దౌలత్ నగర్ ఇచ్చు దరఖాస్తు అనగా శుక్రవారం ఉదయం 10:30గంటలకు సమయంలో ఇద్దరు మగ వ్యక్తులు మోటార్ సైకిల్ పై వచ్చి బంగారు ,వెండి వస్తువులు పాలిష్ చేస్తామని చెప్పగా అది నమ్మిన ఫిర్యాదురాలు తన పుస్తెలు తా

ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో నాలుగు మండలాలు కరువు ప్రభావితంగా గుర్తింపు
సింగూరు తాగునీటి అత్యవసర ప్రణాళికకు రూ. 22.59 కోట్లు మంజూరు
జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):-

ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో నిలిచి ఉన్న పంటల పరిరక్షణ, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలు, నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, వ్యవసాయం, సాగునీరు, భూగర్భ జలాలు, తాగునీరు, పశుగ్రాసం అంశాలపై శాఖల వారీగా నివేదికలను పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖరీఫ్ 2026 సీజన్‌కు సంబంధించి వర్ష పాత లోటు, పొడి విరామాలు, ప్రభావ సూచికల ఆధారంగా మ్యాట్రిక్స్ విశ్లేషణ చేపట్టి, ప్రతి మండలంలో 10 శాతం గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా జుక్కల్ (37 శాతం పంట నష్టం), పెద్ద కొడప్‌గల్ (36 శాతం), సదాశివనగర్ (35 శాతం), మహమ్మద్‌నగర్ (34 శాతం) మండలాలను మధ్యస్థ కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించినట్లు తెలిపారు. 33 శాతానికి పైగా పంట నష్టం కరువు ప్రకటనకు అర్హత కాగా, 50 శాతం దాటితే తీవ్ర కరువుగా పరిగణిస్తారని వివరించారు. జిల్లాలో ఎండిపోయిన పంట విస్తీర్ణం పరిమితంగానే ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. 3,16,977 ఎకరాల వరి సాగులో 1,043 ఎకరాలు (ఇందులో రామారెడ్డి మండలంలో 442 ఎకరాలు), 45,043 ఎకరాల పత్తి సాగులో 476 ఎకరాలు మాత్రమే ఎండిపోయాయని, మొక్కజొన్న, సోయాబీన్, కంది పంటల్లో ఎలాంటి నష్టం లేదని తెలిపారు. ఇంకా 3,11,480 ఎకరాల్లో వరి కోతలు జరగాల్సి ఉండగా, 85,236 ఎకరాల సోయాబీన్‌లో 71,741 ఎకరాల కోతలు పూర్తయ్యాయని వెల్లడించారు. కోతలు పూర్తయ్యే వరకు నీటి లభ్యత అత్యంత కీలకమని, వ్యవసాయ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా: పొడి విరామం కారణంగా పంటలను కాపాడుకునేందుకు రైతులు పంపుసెట్లను నిరంతరం వినియోగించడంతో వ్యవసాయ విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిందని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ 2026లో 119.40 మిలియన్ యూనిట్ల కోటాకు గాను 168.78 మిలియన్ యూనిట్ల (141.35 శాతం) విద్యుత్ వినియోగం జరిగిందని, ఇదే నెలలో 2024లో 87.28 శాతం, 2025లో 63.49 శాతం మాత్రమే వినియోగం నమోదైందని వివరించారు. అక్టోబర్ 14 వరకు 80.72 శాతం వినియోగం జరగగా, గరిష్ఠ డిమాండ్ 635 మెగావాట్ల సామర్థ్యానికి గాను 455 మెగావాట్లుగా నమోదైందని తెలిపారు. జిల్లాలో 152 సబ్‌స్టేషన్లు, 34,905 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ద్వారా 4,50,861 ఎల్‌టీ, 195 హెచ్‌టీ సర్వీసులకు విద్యుత్ సరఫరా జరుగుతోందని, ఇందులో 1,18,153 వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 270 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, లోవోల్టేజీ నివారణకు అదనంగా 23 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (5 ఎంవీఏ) ఏర్పాటు చేశామన్నారు. 412 ట్రాన్స్‌ఫార్మర్లు నిల్వలో సిద్ధంగా ఉన్నాయని, 10 మరమ్మతు కేంద్రాలు, 13 వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మంజూరైన 20 కొత్త సబ్‌స్టేషన్లలో ఒకటి వినియోగంలోకి రాగా, 3 నిర్మాణ దశలో, 6 భూసేకరణ దశలో, 10 టెండర్ దశలో ఉన్నాయని వెల్లడించారు. ఫీడర్ ట్రిప్పింగ్‌లను తక్షణం గుర్తించి సరఫరాను పునరుద్ధరించేందుకు 140లో 64 సబ్‌స్టేషన్లలో రియల్ టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు.

సాగునీరు: నిజాంసాగర్, పోచారం, కౌలాస్‌నాలా ప్రాజెక్టుల ఆయకట్టులో పంటల పరిస్థితి సంతృప్తికరంగా ఉందని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం 1,59,474 ఎకరాలకు గాను ఈ ఏడాది 1,49,273 ఎకరాలకు (93.60 శాతం) సాగునీరు అందించినట్లు పేర్కొన్నారు. చివరి తడుల కోసం నిజాంసాగర్ నుంచి అక్టోబర్ 15 నుంచి 25 వరకు 1.710 టీఎంసీలు, పోచారం నుంచి అక్టోబర్ 21 నుంచి నవంబర్ 4 వరకు 0.259 టీఎంసీలు, కౌలాస్‌నాలా నుంచి అక్టోబర్ 14 నుంచి నవంబర్ 4 వరకు 0.145 టీఎంసీల నీరు అవసరమని తెలిపారు. పోచారం ప్రాజెక్టులో నిల్వ సగటు కంటే 23.57 శాతం తక్కువగా ఉన్నందున నీటి విడుదలను జాగ్రత్తగా పర్యవేక్షించాలని ఆదేశించారు. భూగర్భ జలాలు: జిల్లాలోని 69 పీజోమీటర్ల ద్వారా భూగర్భ జలాలను పర్యవేక్షిస్తున్నామని, సెప్టెంబర్ 2026 భూగర్భ జల కరువు సూచిక ప్రకారం 25 మండలాలకు గాను 19 మండలాలు సాధారణ స్థితిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. తాడ్వాయి, దోంగ్లి, బిచ్కుంద మండలాలు మధ్యస్థ ఒత్తిడిలో, రామారెడ్డి, రాజంపేట, నిజాంసాగర్ మండలాలు స్వల్ప ఒత్తిడిలో ఉన్నాయని, ఏ మండలమూ తీవ్ర స్థితిలో లేదని వివరించారు. జిల్లా సగటు భూగర్భ జలమట్టం సెప్టెంబర్ 2026లో 8.68 మీటర్ల లోతులో ఉందని, ఇది గత సంవత్సరం (5.93 మీటర్లు) కంటే లోతుగా ఉన్నప్పటికీ వర్షాకాలానికి ముందున్న సగటు 13.02 మీటర్లు, 2015-16 సంవత్సరాల స్థాయిల కంటే మెరుగ్గా ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని 92,977 బోరుబావుల్లో 1,167 (సుమారు 1.25 శాతం) ఎండిపోయాయని, ఎల్లారెడ్డి (150), బీబీపేట (142), తాడ్వాయి (126) మండలాల్లో వీటి సంఖ్య అధికంగా ఉందని తెలిపారు.

తాగునీరు: సింగూరు జలాశయం, మంజీరా బ్యారేజీ ద్వారా జిల్లాలోని 14 మండలాల పరిధిలో 536 గ్రామీణ ఆవాసాలకు, 3 పురపాలక సంఘాలకు తాగునీరు సరఫరా అవుతోందని కలెక్టర్ తెలిపారు. సింగూరు జలాశయంలో 29.917 టీఎంసీల సామర్థ్యానికి గాను ప్రస్తుతం 3.456 టీఎంసీల నిల్వ మాత్రమే ఉందని, ఇన్‌ఫ్లో లేదని, సగటున 352 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కొనసాగుతోందని వివరించారు. వార్షిక అవసరం 18.63 టీఎంసీలు కాగా మొత్తం నిల్వ 3.924 టీఎంసీలు ఉన్నందున, ప్రస్తుత నిల్వ డిసెంబర్ 15, 2026 వరకు మాత్రమే సరిపోతుందని అంచనా వేశామన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 84.14 కోట్లతో అంతర్‌జిల్లా అత్యవసర ప్రణాళికను రూపొందించిందని, ఇందులో కామారెడ్డి జిల్లాకు రూ. 22.59 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో ప్రైవేటు వ్యవసాయ బావుల అద్దె, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, అత్యవసర బోరుబావుల తవ్వకం, మోటార్ల మార్పిడి, పైప్‌లైన్ విస్తరణ పనులు చేపడతామని, పనుల వారీగా మంజూరు ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు.

జలసిరి: జలసిరి కార్యక్రమం కింద 2,210 ఫారం పాండ్ల లక్ష్యానికి 1,104, 1,09,274 మ్యాజిక్ సోక్ పిట్ల లక్ష్యానికి 2,436, 532 కమ్యూనిటీ సోక్ పిట్ల లక్ష్యానికి 628, సింగూరు- జుక్కల్ సెగ్మెంట్‌లో 650 అత్యవసర తాగునీటి సరఫరా పనులకు 620 పనులు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. మ్యాజిక్ సోక్ పిట్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి, సింగూరు సెగ్మెంట్ పనుల్లో జుక్కల్, ఫారం పాండ్ల పూర్తిలో దోమకొండ మండలాలు ముందంజలో ఉన్నాయని అభినందించారు.

కలెక్టర్ ఆదేశాలు: రానున్న 60 రోజుల పాటు ప్రతికూల పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ఈ క్రింది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు:

1. విద్యుత్ శాఖ అధికారులు సరఫరాను నిరంతరం పర్యవేక్షించి, వ్యవసాయ ఫీడర్లలో అంతరాయాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి.
2. ఒత్తిడిలో ఉన్న తాడ్వాయి, దోంగ్లి, బిచ్కుంద, రామారెడ్డి, రాజంపేట, నిజాంసాగర్ మండలాల్లో భూగర్భ జలమట్టాన్ని ప్రతి వారం పర్యవేక్షించాలి.
3. సింగూరు అత్యవసర ప్రణాళిక పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, ఏ ఆవాసానికీ తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలి.
4. జలాశయాల బ్యాక్‌వాటర్ నుంచి అనధికార పంపింగ్‌ను నియంత్రించాలి; చిన్ననీటిపారుదల చెరువుల్లో పశువుల కోసం డెడ్ స్టోరేజీ నీటిని కాపాడాలి.
5. మిషన్ భగీరథ ఇన్‌టేక్, పంపింగ్ కేంద్రాలకు టీఎస్ఎన్‌పీడీసీఎల్ 24 గంటలూ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలి.
6. భూగర్భ జల, వ్యవసాయ శాఖల అధికారులు బోరుబావుల నీటి దిగుబడిని తరచూ పరీక్షించి, పంపుసెట్లు కాలిపోకుండా నీటి పొదుపుపై రైతులకు అవగాహన కల్పించాలి. అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి

ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చింతనెక్కండ చెరువు కట్ట పై ఘోర రోడ్డు ప్రమాదం ఎదురెదురుగా ఢీకొన్న డీసీఎం, కారు

పర్వతగిరి,అక్టోబర్:17 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల పరిధిలోని చింతనెక్కొండ చెరువుకట్టపై శనివారం ఘోరరోడ్డు ప్రమాదం సంభవించింది. కారు ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఢీకొన్నతీవ్రతకు కారు ముందు భాగం నుజ్జు నుజ్జయింది. చెరువు కట్ట మార్గంలో మలుపు వద్ద గీత కార్మికులు కల్లు మండువ పెట్టటం వలన వేగాన్ని అదుపు చేయలేకపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు భావిస్తున్నారు. ప్రమాద శబ్దం విన్న వెంటనే సమీపంలోని స్థానికులు, బాటసారులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.



వేగంగా వస్తున్న డీసీఎం వాహనం,

ఆడుకుంటూ ట్రాక్టర్‌పై నుంచి పడి బాలుడి మృతి

లెంకాలపల్లిలో విషాదం.. కుటుంబంలో తీరని శోకం

నల్లబెల్లి అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

నల్లబెల్లి: అప్పటివరకు ఇంటిల్లిపాదితో సరదాగా గడిపిన ఆ చిన్నారి.. అంతలోనే ప్రమాదానికి గురై తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడు. ట్రాక్టర్‌పై నుంచి ప్రమాదవశాత్తూ కిందపడి నాలుగేళ్ల బాలుడు మృతి చెందిన విషాద ఘటన నల్లబెల్లి మండలం లెంకాలపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నానబోయిన కిరణ్ కుమారుడు చెర్రీ (4) శనివారం ఉదయం 10.40 గంటల సమయంలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్‌పై నుంచి కిందపడ్డాడు. తీవ్ర గాయాలైన బాలుడిని కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. బాలుడి తండ్రి నానబోయిన కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లబెల్లి ఎస్సై సాయి ప్రసన్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం గ్రామ అధ్యక్షులుగా ఎల్లయ్య

హసన్ పర్తి అక్టోబర్17 (వుదయం ప్రతినిధి):

షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం నాగారం గ్రామ కమిటీ అధ్యక్షులుగా బండారి ఎల్లయ్య నియమితులయ్యారూ.ఈ మేరకు హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలో హసన్ పర్తి మండల కమిటీ అధ్యక్షులు కుక్కముడి రాజారాం చేతుల మీదుగా బండారి ఎల్లయ్య నియామక పత్రాన్ని అందుకున్నారు. గ్రామ కమిటీ ఉపాధ్యక్షులుగా బండారి సాంబయ్య (చిన్న), ప్రధాన కార్యదర్శిగా తోట బాబు, కోశాధికారిగా కుక్కముడి సారంగం, కార్యవర్గ సభ్యులుగా కుక్కముడి రాజయ్య, బండారి అనిత, బండారి చంద్రయ్య, ఎలుకటి సాంబయ్య, తోట రాజు, ఎలుకటి సదానందం, మేకల సుమన్, మేకల అశోక్ లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజారాం మాట్లాడుతూ... ఎస్సీ ల హక్కుల సాధనకు,సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఎస్సీల సమస్యల పట్ల తాను చూపిన స్పందనను చూసి, తన సేవలను గుర్తించి కమిటీలో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డి సుదర్శన్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రవీందర్ ,రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణ, హసన్ పర్తి మండల అధ్యక్షులు కుక్కముడి రాజారాం లకు ఎల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు.

సద్దుల బతుకమ్మ, విజయదశమి పండగ శుభాకాంక్షలు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి ,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన సద్దుల బతుకమ్మ పండుగను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మహిళలందరూ ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు, ఆదివారం సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 20 విజయదశమి, పండుగను పురస్కరించుకుని జిల్లాలోని మహిళలు ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే పూలను పూజించి,ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని,చెడుపై మంచి విజయానికి నిదర్శనంగా జరుపుకునే విజయదశమి (దసరా) ప్రజలందరూ ఆనందోత్సాహాలు,భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆకాంక్షించారు. ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం ఈ బతుకమ్మ పండుగ అన్నారు. ప్రకృతిలో లో లభించే తీరొక్క పూలను సేకరించి వాటిని అందంగా పలయాకృతిలో పేర్చి అమ్మవారు ఆ పార్వతీ దేవికి ప్రతిరూపమైన గౌరమ్మను ప్రతిష్టించి కొలిచే అద్భుతమైన పండుగ ఈ బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో నే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే వుంది. తెలంగాణ ఆడ బిడ్డల ఆత్మ గౌరవం ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి గా నిలిచింది బతుకమ్మ పండుగ. అందుకే మాజీ సీఎం కెసీఆర్ గారు బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా నిర్ణయించి నిర్వహిస్తున్నారన్నారు.సీఎం కేసీఅర్ ఆడబిడ్డలకు పండుగ కానుకగా బతుకమ్మ చీరలు ఇచ్చారు. కానీ ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి హయంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరల ఇవ్వడంలో జప్యం చేస్తున్నారు. చీరులలో కుంటలలో బతుకమ్మను సాగనంపేందుకు నీళ్లు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ కు పాలన చేత కాక రాష్ట్రంలో కరెంట్ కష్టాలు వస్తున్నాయి స్వయానా నేను ఇప్పుడు బతుకమ్మ ఎత్తుకొని వస్తున్న సమయంలోనే కరెంట్ పోవడం జరిగింది. ఇలాంటి పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు

ఎమ్మెల్యే 'కవ్వంపల్లి' ని కలిసిన రాజభద్రయ్య

హసన్ పర్తి అక్టోబర్17 (వుదయం ప్రతినిధి):

టీపీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బండెల రాజభద్రయ్య శనివారం హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పర్వతగిరి మండల ఎస్సీ విభాగం మండల అధ్యక్షులు నరకుడు రవీందర్ అస్వస్థతకు గురై హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను కవ్వంపల్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వైస్ చైర్మన్ బండెల రాజభద్రయ్య, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు అయూబ్, కాంగ్రెస్ ఎస్సీ విభాగం హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఆరూరి సాంబయ్య, చిలువేరు శ్రీనివాస్, ఎస్సీ విభాగం నాయకులు పరుశరాములు, అర్షం అశోక్, ఆరూరి రాజు, మడికొండ శ్రీనివాస్, డబ్బేటి రమేష్, చిరంజీవి, వినోద్, కొయ్యడ సునీల్, చింత దేవేందర్, సర్దార్ రాజశేఖర్, విష్ణు, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల నీటి తొట్టెలు, ఇంకుడు గుంతలు నిర్మించాలి

- కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:

గ్రామాల్లో పశువుల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నీటి తొట్టెలు, వాటర్ ప్లాంట్ల వద్ద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. వి.బి.జి రామ్ జి పథకం కింద అవసరమైన పనులను క్షేత్ర స్థాయిలో గుర్తించి, అంచనాలు సిద్ధం చేయడంతో పాటు పరిపాలనా అనుమతులు పొంది, నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణానికి సంబంధించి వెటర్నరీ శాఖ అందించిన జాబితాలోని గ్రామాలకే పరిమితం కాకుండా, ఆయా మండలాల్లో అవసరమైన ఇతర గ్రామాలను కూడా గుర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, నిర్మాణాలకు అనువైన స్థలాలను గుర్తించాలని సూచించారు. అవసరమైన పనులకు అంచనాలు రూపొందించి, నిబంధనల ప్రకారం అనుమతులు పొందిన అనంతరం నిర్మాణాలు

చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లోని వాటర్ ప్లాంట్ల వద్ద నీటి వృథాను అరికట్టడంతో పాటు, భూగర్భ జలాల సంరక్షణకు కమ్యూనిటీ ఇంకుడు గుంతలు నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం వాటర్ ప్లాంట్లను పరిశీలించి, ఇంకుడు గుంతల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు. పనుల గుర్తింపు, అంచనాల తయారీ, అనుమతుల మంజూరు నుంచి నిర్మాణాల పూర్తివరకు ప్రతి దశను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పశువుల నీటి తొట్టెల నిర్మాణాలకు సంబంధించిన వివరాలు యుక్తధారలో ఇంకా అప్‌డేట్ కానందున, వాటి అంచనాలను వి.బి.జి రామ్ జి సాఫ్ట్‌వేర్‌లో నార్మల్ మోడ్‌లోనే సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదు, అంచనాల తయారీలో జాప్యం జరగకుండా చూడాలని తెలిపారు. పశువుల నీటి తొట్టెలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణాలను సాచురేషన్ విధానంలో చేపట్టి, అవసరమైన అన్ని గ్రామాల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి.

వర్ధన్నపేట, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

వర్ధన్నపేట మున్సిపాలిటీలో డిసి తండా యువకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఈ సందర్భంగా తాను క్రికెట్ ఆడుతూ అందరినీ ఆశ్చర్య పరిచారు, అనంతరం ఇరు జట్టులో ప్లేయర్లను పరిచయ కార్యక్రమం చేసి టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వ హయంలో గ్రామంలో పండుగలు అంటే ఆట పాటలతో ఉర్లు మొత్తం సందడిగా మారేది. వాటిని దృష్టిలో పెట్టుకుని కేసీఆర్ గారు గ్రామాల్లో యువతను చైతన్య పరిచేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి ఆటలు ఆడడం కొరకు పోటీలను నిర్వహించేవారని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు కనుమరుగైనవి. వ్యవసాయం, విద్యా, వైద్యం, క్రీడా రంగాలు అన్ని విచ్ఛిన్నమయాయిన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మండల నాయకులు, డిసి తండా ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నిజామాబాద్ బస్టాండ్ లో ' బేటీ బచావో బేటీ పడావో'

నిజామాబాద్, అక్టోబర్ 17:(వుదయం) :

మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం (DHEW) ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ బస్టాండులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బేటీ బచావో బేటీ పడావో లోగోతో పాటు అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన హ్యాండిల్స్‌ను బస్సుల్లో ఫిట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ వెంకటరమణ గారు , జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు , అర్బన్ సీడీపీఓ శ్రీమతి విజయలక్ష్మి గారు , డిపో AE శ్రీమతి వసుంధర గారు , జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శ్రీమతి స్వప్న గార్ల చేతుల మీదుగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి సౌందర్య గారు మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్య, మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్‌లైన్ సంబర్లను వినియోగించుకునేలా

ప్రజలను చైతన్యపరచడం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం (DHEW) సిబ్బంది పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి భరోసా

-ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. భీంపూర్ మండల కేంద్రంలో శనివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో కలిసి ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భీంపూర్ సర్పంచ్ జాదవ్ రంజన రవీందర్, ఆత్మ చైర్మన్ కౌదాల నారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ తన్వీర్ పాటిల్, భీంపూర్ మండల అధ్యక్షుడు సుదర్శన్, తలమడుగు మండల అధ్యక్షుడు సంతోష్, రమేష్, అను పటేల్, అశోక్, యువరాజ్, భీంపూర్ ఉప సర్పంచ్ నరేందర్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణ

భూపాలపల్లి, అక్టోబర్ 17 (వుదయం విలేకరి):

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పదవ తోపాటు ఇంటర్ థియరీ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎల్. లలిత, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోపాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సందర్శించి, ఉదయం, మధ్యాహ్నం పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు మరియు పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, త్రాగునీరు, విద్యుత్తు, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు మరియు పోస్టల్ శాఖ సహకారంతో పరీక్షలు విజయవంతమైనందుకు ఆయా శాఖలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్లు శ్రీనివాస్, సుధాకర్, డిపార్ట్‌మెంటల్ అధికారులు లక్ష్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ, దసరా మహోత్సవాలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆహ్వానం

ఆహ్వాన పత్రిక అందజేసిన పర్వతగిరి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

పర్వతగిరి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ,మరియు విజయ దశమి (దసరా) మహోత్సవాలకు హాజరుకావాలని కొరుతు వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కె. ఆర్. నాగరాజు కు పర్వతగిరి గ్రామపంచాయతీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు

బతకమ్మ సంబరాల్లో ఆదివాసి మహిళ జిల్లా నాయకురాలు

వెన్నముద్దల బతుకమ్మ శుభాకాంక్షలు .. తెలియజేసిన పద్దం విజయలక్ష్మి

దమ్మపేట అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

పూలను పూజించే పండుగ.. ఆడపడుచుల ఆనందాల పండుగ..తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక మన బతుకమ్మ పండుగ! అని ఆదివాసి మహిళా జిల్లా నాయకురాలు పద్దం విజయలక్ష్మి తెలియజేశారు ఆమె బతకమ్మ సంబరాలు పాల్గొని వెన్న ముద్దల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందంగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటా సిరిసంపదలను నింపాలని, ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను. మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలవాలి. ఆడపడుచుల జీవితాల్లో ఆనందాల వెలుగులు నిండాలి. బతుకమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఆమె తెలియజేశారు.

కల్లూరులో ఘనంగా దసరా ఉత్సవాలు..

ముఖ్య అతిథిగా పసుమర్తి చందర్‌రావు

కల్లూరు అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

పట్టణంలోని మధిర రోడ్డులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, 15వ వార్డు లక్కినేని వారి వీధిలో నిర్వహిస్తున్న దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐక్యతతో ఉండాలని ఆకాంక్షిస్తూ కల్లూరు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను సత్కరించారు.

పూల సోయగం.. బతుకమ్మ సంబరం!

మునగాల ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు

మునగాల, అక్టోబర్ 17 (వుదయం):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మునగాల మండల ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో నరేష్, కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు. పూల సోయగాలతో కార్యాలయ ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళా ఉద్యోగులంతా ఒకచోట చేరి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వసంత, సీఈఓ మహాలక్ష్మి , ఏపీవో శైలజ, ఏఈఓ నాగలక్ష్మి ,ఏఈ నాగరత్నమ్మతో పాటు జ్యోతి, అనిత, కవిత, అక్షిత, రజిత, విజయలక్ష్మి , మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా యువజన పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 17

నల్గొండ పట్టణ కేంద్రంలో నాగర్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బతుకమ్మ సంబరాలు చేపట్టి నిర్వహిస్తున్న జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్ పట్టణ మేయర్ బుర్రి చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు ఒక డిపార్ట్మెంట్ వాళ్ళు వచ్చి బతుకమ్మ ఉత్సవాలను మైదానంలో ఆటపాటలతో ఘనంగా నిర్వహిస్తున్నారు నేడు జిల్లా యువజన, క్రీడల అధికారి బాబర్ హలీ, పర్యాటక శాఖ అధికారి ఎం.ఏ. ఖలీక్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను చాటిచెప్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు పండుగల ద్వారా ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర పండుగల ప్రత్యేకతను కాపాడుతూ, సంప్రదాయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ, పర్యాటక శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాలు పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తోటి ఉద్యోగస్తులు జె వెంకటస్వామి సురేష్ రెడ్డి వెంకటేశ్వర్లు మల్లికార్జున్ రెడ్డి పి పద్మ కార్యవర్గ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ వీటి కాలనీ లో దుర్గమ్మ ఉత్సవాల్లో అన్నదానం

- **అన్నదాతలు బైరగోని శ్రీకాంత్ జ్యోతి అబి కుటుంబ సభ్యులు**
- **అభిషేకం దాతలు మసూద్ రెడ్డి లావణ్య లింగస్వామి కేశవ్**

నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 17

నల్లగొండ పట్టణంలోని ఓల్డ్ వీధి కాలనీలో దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. అన్నదాన 2000 మంది పైగా అన్నదాన కార్యక్రమానికి కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా అన్నదానం నిర్వహించడం ద్వారా సేవాభావాన్ని చాటుకోవడంతో పాటు, ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు నిర్వాహకులు కృషి చేశారు. భక్తుల సహకారంతో ఉత్సవాలు భక్తిపారవశ్యంతో కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు పవన్, సాయికుమార్, శ్రీకాంత్, కార్తీక్, దిలీప్, విజయ్, మింటూ, బాలు, లోకేష్, యోగేష్, చెర్రీ, సంజయ్, అభి, విశాంత్, సాయి చరణ్, శశాంక్, రాజు, శివ, శ్యామ్, మల్లికార్జున్, సైదా, విశాల్, చరణ్ కాలనీ ప్రజలు దుర్గామాత భక్తులు పాల్గొన్నారు.

శ్రీ వాణి విద్యానికేతన్‌లో ఘనంగా గీతా జయంతి బ్రోచర్ ఆవిష్కరణ

భగవద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

చర్ల, అక్టోబర్ 17: (వుదయం ప్రతినిధి)

భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని, ధర్మం, కర్తవ్యం, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలను పెంపొందించడంలో గీతా సందేశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని పలువురు పేర్కొన్నారు. గీతా జయంతిని పురస్కరించుకుని శ్రీ వాణి విద్యానికేతన్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించనున్న శ్రీ మద్భగవద్గీత జయంతి మహోత్సవం కు సంబంధించిన బ్రోచర్‌ను శనివారం ఘనంగా ఆవిష్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు బి.వి.ఎస్.ఎల్. నరసింహారావు చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భగవద్గీతలోని గొప్ప సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వకారణమని అన్నారు.

నేటి సమాజంలో గీతా బోధన లు ప్రతి ఒక్కరికీ అవసరమని, ముఖ్యంగా యువత ధర్మం, కర్తవ్యం, మానవీయ విలువలను అలవర్చుకోవడానికి భగవద్గీత మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

డిసెంబర్ 20న గీతా జయంతి మహోత్సవం

బ్రోచర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం, డిసెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు గీతా జయంతి మహోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు . డిసెంబర్ 20న ప్రధాన గీతా జయంతి మహోత్సవం జరగనుంది. ఈ వేడుకల్లో భాగంగా భగవద్గీత పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, ధార్మిక కార్యక్రమాలతో ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త శేశెట్టి సాంబశివరావు, రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు, చింతా నాగబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో హిందూ బంధువులు, మహిళలు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. ఈ సమావేశం అనంతరం తను విద్య నేర్చుకున్న గురువుకు, శ్రీ వాణి విద్యానికేతన్ ప్రధాన ఉపాధ్యాయురాలికి కొత్తపల్లి ఆంజనేయులు సాలువతో ఘనంగా సత్కరించారు.

వరి వద్దు... చిరుధాన్యాలే ముద్దు

- **బోర్లు కాపాడుకుందాం - ప్రత్యామ్నాయ పంటలేద్దాం**
- **జగన్నాధపురంలో రైతుల అవగాహన సదస్సులో మధిర ఏడిఏ ఐ వాణిశ్రీ**

చింతకాని, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామ రైతు వేదికలో శుక్రవారం ఎల్ నినో ప్రభావంపై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి మధిర సహాయ సంచాలకురాలు ఐ. వాణిశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని. ఆమె మాట్లాడుతూ ఎల్ నినో కారణంగా ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, బోర్లలో నీరు తగ్గుతుందని, నీటిని ఎక్కువగా వాడే వరి, మొక్కజొన్న పంటలను వేయవద్దని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలు వేస్తేనే కరువు నుండి బయటపడతామని, అవసరమైన విత్తనాలు, రాయితీలు అందిస్తామని తెలిపారు.మండల వ్యవసాయ అధికారి సతీష్ మాట్లాడుతూ వరికి 30 నుండి 35 తడులు, మొక్కజొన్నకు 6 నుండి 8 తడులు నీరు అవసరమని, నీటి కొరతలో వరి వేస్తే బోర్లు అడుగంటిపోతాయన్నారు. పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగి వంటి చిరుధాన్యాలు 1 నుండి 2 తడులతోనే చేతికి వస్తాయని, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సహాయ ఇంజనీరు శ్రీకాంత్, నీటి పారుదల శాఖ అధికారులు, జగన్నాధపురం సర్పంచ్ తాళ్లూరి స్వాతి, మాధేపల్లి సర్పంచ్ కంచం ద్రౌపది, బొప్పారం సర్పంచ్ షేక్ రహమతుల్లా, తిర్లాపురం సర్పంచ్ చపలమడుగు వీరబాబు, తిమ్మినేనిపాలెం సర్పంచ్ కొమ్ము ప్రభు, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సంచాలకురాలు తోటకూరి ప్రగతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ సంచాలకులు బందెల నాగార్జున, వ్యవసాయ విస్తరణ అధికారి బి. కార్తీక్, ఆయేషా ఫాతిమా, రైతులు పాల్గొన్నారు.

క్రియాశీలక ఉద్యమాల ద్వారానే సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడారు సాధ్యం

పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక

సూర్యాపేట అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి

తరాల నుండి సూర్యాపేటకు రైల్వే కారిడార్ సాధన కోసం ఎదురుచూస్తున్న సూర్యాపేట జిల్లా ప్రజలు క్రియాశీలక ఉద్యమాల ద్వారా మాత్రమే సాధించుకోగలుగుతారని పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిరసన శిబిరం వద్ద రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో భాగంగా 65వ రోజు శిబిరం వద్ద, 65వ నెంబర్ జాతీయ రహదారికి సమాంతరంగా రైల్వే కారిడార్ను సాధించుకోవాలని, పోరాటాలకు సంకేతమైన పోరు బతకమ్మను పూలతో అలంకరించి పోరు పాటలు పాడి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ సూర్యాపేటకు రైలు మార్గం కోసం ఎదురు చూసిన ప్రజలు తమ కలలు సాకారం చేసుకునేందుకు ఇదే సరైన సమయం అన్నారు. అంతర్గత,బహిర్గత విచ్ఛిన్న శక్తులు ఎన్ని కుట్రలు పన్నినా రైల్వే కారిడార్ సాధన ఉద్యమం ఆగదని ఆమె అన్నారు. తెలంగాణ ప్రజల ఆడబిడ్డ బ్రతకమ్మ ప్రజా పోరాటాలకు సంకేతం అని, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలకు అందించడం కోసం, తద్వారా రైల్వే కారిడార్ సాధించుకోవడం కోసం ప్రజలను సమాయత్తులను చేయడం కోసం ఈరోజు పోరు బతకమ్మని పేర్చటం జరిగిందని అన్నారు. పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేటకు ఉద్యమాలు కొత్త కావని, ఉద్యమాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి రైల్వే కారిడారు సాధించుకుంటామని ఆమె తెలియజేశారు. రైల్వే కారిడార్ సాధన కోసం ఇకముందు క్రియాశీలక ఉద్యమాలు నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్,డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రేపాక లింగయ్య , జిల్లా కార్యదర్శి పాల్వాయి భిక్షం గారు, జిల్లా అధ్యక్షులు ఉమర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, డా. భూమిరెడ్డి, పేర్ల నాగయ్య, ఎర్ర అఖిల్ కుమార్, గొడ్డలి నరసయ్య తదితరులు సంఘీభావం తెలియజేశారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షురాలు సూరం రేణుక,కోశాధికారి మోటకట్ల జయమ్మ, ఐతరాజు పద్మ, కట్టా కల్పన, పాల్వాయి అనసూయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దసరా సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

కల్లూరు.అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

దేశ ప్రగతిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతి మహిళ స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు.దసరా పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె సందేశం ఇచ్చారు.మహిళల అభ్యున్నతితోనే కుటుంబ, సామాజిక అభివృద్ధి సాధ్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ దసరా ప్రతి మహిళ జీవితంలో కొత్త ఆశలు, ఆత్మవిశ్వాసం, విజయాలను నింపాలని ఆకాంక్షించారు.

రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 17

నల్లగొండ పట్టణంలోని గాంధీనగర్ రోడ్ నంబర్ 2లో రుద్రసేన యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నాలుగో సంవత్సరం ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రుద్రసేన యూత్ సభ్యులు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలను నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు కాలనీలో ఐక్యత, సోదరభావాన్ని చాటిచెబుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ అధ్యక్షులు అఖిల్ ఉపాధ్యక్షులు మనీ బాలు కార్యదర్శి నిఖిల్ ట్రెజరర్ నాని చెర్రీ కమిటీ సభ్యులు హేమంత్ అభిరామ్ నందు ఫర్నిచర్ వేదాస్ నందన్ ఆకాష్ ప్రజ్ఞ శ్రీ గౌతమ్ ఆదిత్య శ్రీ చెర్రీ కాలనీ ప్రజలు దుర్గామాత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

దమ్మపేట అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాంధీ బొమ్మ సెంటర్లో ఏడవ రోజు మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి దర్శనం ఇచ్చారు ఈ కార్యక్రమంలో శనివారం ఉదయం ఎర్నగూడెం వాస్తవ్యులు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా కన్నులు పండుగగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు తదనంతరం అన్న ప్రసాదాన్ని స్వీకరించారు .

శరన్నవరాత్రులు.. కుంకుమ పూజ

అనంతగిరి అక్టోబర్ 17 వుదయం

మండల పరిధిలోని పలు గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు బొజ్జ గూడెం తండా గ్రామంలో దేవి నవరాత్రులలో భాగంగా మహిళలకు కుంకుమ పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు కుంకుమ పూజ చేయడం వలన వివాహిత స్త్రీలు తమ ముత్తైదువతనం కలకాలం నిలవాలని, భర్త ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి కుంకుమార్చన చేస్తారని. లలితా సహస్రనామాలు , దేవి అష్టోత్తరాలు పఠిస్తూ అమ్మవారి పాద పద్మాలపై కుంకుమను సమర్పించడం వల్ల మనస్సులోని కోరికలు నెరవేరుతాయని తెలిపారు.

పూజ చేసిన కుంకుమను నుదుట ధరించడం వల్ల శరీరంలో సానుకూల ప్రభావం ఏర్పడి, ఆటంకాలు తొలగిపోతాయి అని పూజలో పాల్గొన్న మహిళలకు వివరించారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేస్తా..

జాతీయ మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మద్దిశెట్టి సామేలు నియామకం

కల్లూరు అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)



షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి జాతీయ మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా మద్దిశెట్టి సామేలు నియమితులయ్యారు. సంస్థ జాతీయ నాయకత్వం ఆమోదంతో జాతీయ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.సి. బెర్వాల్ నియామక పత్రాన్ని జారీ చేశారు. సామాజిక సేవా రంగంలో మద్దిశెట్టి సామేలు అందించిన సేవలు, చేసిన కృషిని గుర్తించి ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించినట్లు సంస్థ వెల్లడించింది.

తెలంగాణలో సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీల విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సంక్షేమం కోసం సమర్థవంతంగా పని చేయాలని జాతీయ నాయకత్వం ఆకాంక్షించింది. ఈ నియామకంపై మద్దిశెట్టి సామేలు హర్షం వ్యక్తం చేస్తూ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంస్థ ఆశయాల సాధనకు, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. సంస్థ జాతీయ అధ్యక్షుడిగా ప్రవీణ్ మాంగరియా, జాతీయ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ ఫగ్గన్ సింగ్ కులస్తే, జాతీయ సంరక్షకుడిగా మాజీ కేంద్ర మంత్రి, ఎంపీ ముకుల్ వాస్నిక్, జాతీయ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.సి. బెర్వాల్ కొనసాగుతున్నారు.

శక్తి హిందూస్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత మూడో వార్షికోత్సవం

నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి , అక్టోబర్ 17

నల్లగొండ పట్టణంలో శక్తి హిందూస్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత మూడో వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నేడు సుమారుగా 1000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం చేపట్టి దుర్గామాత మండపం వద్ద భక్తి భజనలతో ఆటపాటలతో దుర్గామాతని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కోరికలు నెరవేర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో ఉత్సవ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భక్తులు ప్రార్థించారు. శక్తి ఇందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వరుసగా మూడో సంవత్సరం దుర్గామాత ఉత్సవాలను నిర్వహించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. భక్తి, ఐకమత్యం, ఆధ్యాత్మిక భావాలను పెంపొందించేలా ఉత్సవాలు కొనసాగాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు దేవేందర్ చారి సతీష్ శివరాంలాల్ గోపి చందు రవితేజ కార్తీక్ శ్రీకాంత్ అభిచంద్ర కాలనీ ప్రజలు దుర్గామాత భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీఐ అమలులో రాష్ట్రస్థాయి అవార్డు కలెక్టర్‌కు టీఎన్జీవోస్ అభినందనలు

జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా కార్యదర్శి శేఖర్‌రెడ్డి

నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 17

నల్లగొండ పట్టణ కేంద్రంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలులో రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, జిల్లా కార్యదర్శి శేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎడుదుల వెంకటరామ్‌రెడ్డి, నాయకులు రాజు, అకనూరి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు రణదీప్, రమ్యసుధ, గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, సుమలత, సుమన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజలకు సీఐ ప్రతాప లింగం సూచన

మునగాల, అక్టోబర్ 17 (వుదయం):

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మునగాల సీఐ ప్రతాప లింగం సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం మునగాల మండలంలోని నరసింహులగూడెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న మోసపూరిత పద్ధతులు, వాటి నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సీఐ ప్రతాప లింగం మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. బ్యాంకు అధికారులమని, పోలీసులమని చెప్పుకుంటూ ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు అడిగే వ్యక్తుల మాటలు నమ్మవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, ఏటీఎం కార్డు వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలను ఇతరులకు వెల్లడించకూడదని స్పష్టం చేశారు. లోన్ యాప్‌ల ద్వారా అధిక వడ్డీ ఆశ చూపడం, ఆన్‌లైన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేయడం, లాటరీలు తగిలాయని సందేశాలు పంపడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, అనుమానాస్పద యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని తెలిపారు. తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే ప్రకటనలను నమ్మి పెట్టుబడులు పెట్టడం వల్ల ఆ

పాత్రికేయులపై దాడులు సహించేది లేదు

- బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి
- కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్

కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

పాత్రికేయుల విధులకు ఆటంకం కలిగించినా వారిపై దాడులకు పాల్పడినా సహించేది లేదని కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్ లు హెచ్చరించారు రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏక్ ధమ్ న్యూస్ ఎడిటర్ శేఖర్ పాత్రికేయులు సంపత్ ల పట్ల పోలీసు అధికారులు అనుచితంగా ప్రవర్తించడాన్ని నిరసిస్తూ శనివారం కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ ప్రజలక ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న పాత్రికేయుల పట్ల అనుచితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు పాత్రికేయుల ఆత్మగౌరవాన్ని కాపాడటం తోపాటు విధుల నిర్వహణలో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందన్నారు సిరిసిల్ల గంభీరావుపేట ప్రాంతాల్లో పాత్రికేయుల పట్ల జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన పోలీసు అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీసు ఉన్న తాధికారులు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు ఈకార్యక్రమంలో పాత్రికేయులు సామల్ల శ్రీనివాస్ గజం శంకర్ బోగ నవీన్ వేముల పరంధామం అల్లె సతీష్ రాజేందర్ రమణ సాయి వెంకటేశ్వర్లు నారాయణ రాకేష్ శ్రీనివాస్ లక్ష్మణ్ నర్సయ్య గంగాధర్ ఆలీ సంతోష్ విజయ్ ప్రేమ్ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

దావన్నపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

- ఏఐఎఫ్‌బీ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్
- ఏఐఎఫ్‌బీ పార్టీలో చేరిన వార్డు సభ్యులు

పెద్దపల్లి,అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

దావన్నపల్లి గ్రామం ఐకమత్యానికి నిలువెత్తు ప్రతీక అని,రానున్నది బీసీల రాజ్యమేనని,ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా ఎల్లప్పుడూ మీ ముందుండి నిలబడతానని ఏఐఎఫ్‌బీ జిల్లా కన్వీనర్ కొలిపాక శ్రీనివాస్ ఉద్ఘాటించారు. తనపై అపారమైన నమ్మకంతో ఇంతటి ప్రేమాభిమానాలను కురిపిస్తున్న దావన్నపల్లి గ్రామాన్ని జిల్లాలోనే అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని,అభివృద్ధి దిశగా తనతో కలిసి నడవాలని ఆయన గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం గ్రామానికి చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు,కీలక నాయకులు,గ్రామస్తుల ముక్తకంఠంతో కొలిపాక శ్రీనివాస్ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.రానున్న 2028 శాసన సభ ఎన్నికల్లో కొలిపాక శ్రీనన్నను ఎమ్మెల్యేగా గెలిపించుకోవడమే లక్ష్యంగా,గ్రామం మొత్తం ఆయన వెంటే నిలుస్తుందని స్పష్టం చేస్తూ భారీ ఎత్తున ఏఐఎఫ్‌బీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక వార్డు సభ్యులు ఆసంపల్లి రామ్మోహన్, లక్ష్మి -రమేష్,దొడ్ల రిషిత-సతీష్,సర్పంచ్ అభ్యర్థి దొడ్ల రామకృష్ణ,దావన్నపల్లి ఆలయ చైర్మన్ మద్దెల మల్లయ్యలతో పాటు గ్రామ పెద్ద మనుషులు, యువకులు, మహిళలు కొలిపాక శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి,ప్రజా సంక్షేమానికి శ్రీనివాస్ నాయకత్వమే సరైన మార్గమని ఈ సందర్భంగా చేరిన నాయకులు స్పష్టం చేశారు.

గుండ్లకుంట చెరువు వద్ద బతుకమ్మ సంబురాలకు భారీ ఏర్పాట్లు!

ముత్తారం అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి):

మండల కేంద్రంలోని గుండ్లకుంట చెరువు వద్ద బతుకమ్మ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. స్థానిక సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో పనులు వేగవంతం చేస్తున్నారు. శనివారం ఈ ఏర్పాట్లను మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు సర్పంచ్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు.వేడుకలకు హాజరయ్యే మహిళలు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.బతుకమ్మ సంబురాలను సంప్రదాయబద్ధంగా,ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు సర్పంచ్ రవీందర్ రావు తెలిపారు.

దొంగతుర్తి గ్రామంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ

పెద్దపల్లి, (ధర్మారం) అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో గత ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల్లో సమస్యలు ఉన్న 191 మందికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేయడం జరిగింది. యాదవ సంఘం రాష్ట్ర నాయకులు సందెనవేని మహేందర్, జిల్లా నాయకులు సందేనవేని రాజేందర్ తోపాటు సర్పంచులు కొడారి మంగ ఆవుల మల్లయ్య ఉప సర్పంచ్ తమ్మడ వేణి రాజయ్యచేతుల మీదగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. పేదలకు కంటి చూపును రక్షించడం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం గొప్పదన్నారు... కన్న పిల్లలే తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజుల్లో, ఎన్నారై దామోదర్ ఇలాంటి సేవా కార్యక్రమం చేయడం అభినందనీయమన్నారు. ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ దామోదర్ కుటుంబం పై ఉంటుందని తెలిపారు. వారి ఫోటోకి పలాభిషేకం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తమ్మడ వేణి అంజి ఆవుల ఎల్లయ్య మరియు వార్డు సభ్యులు పాల్గొనడం జరిగింది.

మంథని గాంధీచౌక్ శరన్నవరాత్రి వేడుకలు

మంథని అక్టోబర్17 వుదయం ప్రతినిధి

మంథని గాంధీచౌక్ వద్ద భజరంగ్ యూత్ మంథని ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు మహాగౌరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది, యువ జనత ఫౌండేషన్ వ్యవస్థాపకులు బుద్ధార్తి నవీన్-హారిక దంపతులు గాంధీచౌక్ అమ్మవారి మండపాన్ని, సనాతన్ సంస్థాన్ మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. నిత్యం సేవా కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలుస్తున్న బుద్ధార్తి నవీన్ దంపతులు వేడుకల్లో పాల్గొనడం పట్ల స్థానిక యువకులు, భక్తులు అభినందనలు తెలిపారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 17: వుదయం ప్రతినిధి

దుర్గామాత ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. దుర్గాదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా మంథని పట్టణంలోని హనుమాన్‌నగర్ శ్రీ దుర్గాదేవి సంస్థాన్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారిని పుట్ట మధూకర్ తన కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. అనంతరం పుట్ట దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో దీక్షాపరులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా దీక్షాపరులు పుట్ట దంపతులను శాలువాతో సత్కరించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత.. యాసంగిలో వరి సాగు చేయవద్దు

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా
- సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆరు నెలల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- విద్యుత్, సాగునీటి వినియోగంపై నిరంతర పర్యవేక్షణ.. చివరి ఆయకట్టు వరకు కాలువ నీరు చేరేలా చర్యలు
- ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోరు రీఛార్జ్ పనులతో భూగర్భ జలాలను పెంపొందించాలి
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై కనీస మద్దతు ధర భరోసా కల్పించాలి
- వచ్చే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన ప్రత్యేక అధికారి

పెద్దపల్లి, (కరీంనగర్) అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీరు, విద్యుత్, సాగునీటి అవసరాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రానున్న పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు.

కరీంనగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు గరీమ అగర్వాల్, బి. సత్య ప్రసాద్, కోయ శ్రీహర్ష, చిత్ర మిశ్రాలతో కలిసి ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్యుత్, నీటిపారుదల, తాగునీటి సరఫరా, భూగర్భ జలాలు, నీటి సంరక్షణ, ఉపాధి హామీ, మున్సిపాలిటీల్లో అమృత్ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరాలు సమర్పించారు.

ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కామాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో వచ్చే ఏడాది ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గోదావరి, కృష్ణా నదుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, కొత్తగా నీటి ప్రవాహాలు లేని పరిస్థితుల్లో అందుబాటులో ఉన్ననీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల బోరు బావులు ఉండగా, వాటిలో 5 నుంచి 6 లక్షల వరకు పనిచేయని పరిస్థితి ఉందని, భూగర్భ జలాలు వేగంగా తగ్గుతున్నాయని తెలిపారు. యాసంగి సీజన్‌లో వరి సాగుకు నీటి లభ్యత ఉండే అవకాశం లేనందున రైతులను వరి సాగు నుంచి దూరంగా ఉంచేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయకుండా ఉండాలని, తక్కువ నీటితో, తక్కువ వ్యవధిలో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ఆదేశించారు.

మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి పంటలను ప్రోత్సహించాలని, కోతులు, ఇతర సమస్యలు లేని ప్రాంతాల్లో కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి,అందుబాటులో ఉన్ననీటి వనరులు, భూగర్భ జలాల పరిస్థితి, పంటల అవసరాలను వివరించాలని తెలిపారు. రైతులు నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా సాగు చేసి నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు.

సాధారణం కంటే 5 శాతం తక్కువ

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. జిల్లాలో 863 మి.మీ. వర్షపాతం నమోదై సాధారణం కంటే 5 శాతం తక్కువగా ఉందని తెలిపారు. సుల్తానాబాద్‌లో 33 శాతం, ఎలిగేడు మండలంలో 24 శాతం, జూలపల్లిలో 21 శాతం, మంథనిలో 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని,మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం ఉందని వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో డ్రై స్పెల్స్ నమోదు కాకపోవడంతో జిల్లాలో ప్రస్తుతం కరువు పరిస్థితులు లేవని తెలిపారు.ప్రస్తుతం పంటల పరిస్థితి సాధారణంగా ఉందని,పంటలకు నీటి ఎద్దడి లేదా ఎండిపోయిన పరిస్థితులు లేవని తెలిపారు. సెప్టెంబర్ 2026 నాటికి సగటు భూగర్భ జలమట్టం 4.54 మీటర్ల లోతులో ఉందని, 12 మండలాల్లో భూగర్భ జలమట్టం ఐదు మీటర్ల లోపు ఉందని పేర్కొన్నారు.శ్రీరామసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 2,12,036 ఎకరాల ఆయకట్టులో ప్రస్తుత ఖరీఫ్ పంటల రక్షణకు సుమారు 60 శాతం ప్రాంతానికి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో 18.17 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని వివరించారు.

యాసంగి సీజన్‌లో నీటి వనరులు సరిపోని ప్రాంతాల్లో వరి సాగును పూర్తిగా తగ్గించి, తక్కువ నీటితో పండే మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయి అధికారులు తగిన పంటల ఎంపికపై మార్గదర్శకత్వం చేస్తున్నారని వివరించారు. వరి సాగును తగ్గించేందుకు విత్తన దుకాణాలు, డీలర్ల ద్వారా కూడా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉంచి వరి విత్తనాల లభ్యతను తగ్గించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్‌లో విద్యుత్ వినియోగం 72.68 మిలియన్ యూనిట్లు పెరిగిందని తెలిపారు. వ్యవసాయ సర్వీసులకు రోజుకు సగటున 11 గంటల పాటు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని, విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతానికి 862 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 35 ఫీడర్లు, ఆరు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ, సాగునీటి, విద్యుత్, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల అధికారులు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ సాగునీటి వినియోగంపై నిరంతర పర్యవేక్షణ

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి స్పెషల్ చీఫ్ సెక్రటరీ బెనహుర్ మహేష్ దత్ ఎక్కా
- సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఆరు నెలల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి
- చివరి ఆయకట్టు వరకు కాలువ నీరు చేరేలా చర్యలు
- ఫామ్ పాండ్లు ఇంకుడు గుంతలు బోరు రీఛార్జ్ పనులతో భూగర్భ జలాలను పెంపొందించాలి
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై కనీస మద్దతు ధర భరోసా కల్పించాలి
- వచ్చే వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన ప్రత్యేక అధికారి

జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీరు విద్యుత్ సాగునీటి అవసరాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని తాగునీటికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ యాసంగి సీజన్‌లో వరి సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా అధికారులను ఆదేశించారు నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రానున్న పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నాలుగు జిల్లాల కలెక్టర్లు చిత్ర మిశ్రా బి సత్య ప్రసాద్ కోయ శ్రీహర్ష గరీమ అగర్వాల్ లతో కలిసి ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయం విద్యుత్ నీటిపారుదల తాగునీటి సరఫరా భూగర్భ జలాలు నీటి సంరక్షణ ఉపాధి హామీ మున్సిపాలిటీల్లో అమృత్ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరాలు సమర్పించారు ప్రత్యేక అధికారి బెన్హా హుర్ మహేష్ దత్ ఎక్కామాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా తీవ్రంగా మారుతున్న నేపథ్యంలో వచ్చే ఏడాది ఎదురయ్యే పరిస్థితులను ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు ప్రస్తుతం గోదావరి కృష్ణా నదుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని కొత్తగా నీటి ప్రవాహాలు లేని పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 లక్షల బోరు బావులు ఉండగా వాటిలో 5 నుంచి 6 లక్షల వరకు పనిచేయని పరిస్థితి ఉందని భూగర్భ జలాలు వేగంగా తగ్గుతున్నాయని తెలిపారు యాసంగి సీజన్‌లో వరి సాగుకు నీటి లభ్యత ఉండే అవకాశం లేనందున రైతులను వరి సాగు నుంచి దూరంగా ఉంచేందుకు గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయకుండా ఉండాలని తక్కువ నీటితో తక్కువ వ్యవధిలో పండే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని ఆదేశించారు ఆయిల్ పామ్ మొక్కజొన్న పప్పుధాన్యాలు నూనెగింజలు కూరగాయలు వంటి పంటలను ప్రోత్సహించాలని కోతులు ఇతర సమస్యలు లేని ప్రాంతాల్లో కూరగాయల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

అమృత్ పనులను వేగవంతం చేయాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే 9 శాతం తక్కువగా వర్షపాతం నమోదైందని తెలిపారు శ్రీరామసాగర్ ప్రాజెక్టు నుంచి అక్టోబర్ 10 నుంచి కాలువల ద్వారా నీటి విడుదల ప్రారంభమైనందున ప్రస్తుత ఖరీఫ్ పంటలకు సాగునీటి ఇబ్బందులు లేవని తెలిపారు భీమారం గొల్లపల్లి ఇబ్రహీంపట్నం మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందని జగిత్యాల రూరల్ జగిత్యాల అర్బన్ కోడిమ్యాల మండలాల్లో 34 నుంచి 41 శాతం వరకు దిగుబడి తగ్గే అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు ఈ మండలాలను మోస్తరు కరువు మండలాలుగా గుర్తించినట్లు వివరించారు జూలపల్లిలో 21 శాతం, మంథనిలో 20 శాతం లోటు వర్షపాతం నమోదైందని,మిగతా మండలాల్లో సాధారణ వర్షపాతం ఉందని వివరించారు. ఖరీఫ్ సీజన్‌లో డ్రై స్పెల్స్ నమోదు కాకపోవడంతో జిల్లాలో ప్రస్తుతం కరువు పరిస్థితులు లేవని తెలిపారు.ప్రస్తుతం పంటల పరిస్థితి సాధారణంగా ఉందని,పంటలకు నీటి ఎద్దడి లేదా ఎండిపోయిన పరిస్థితులు లేవని తెలిపారు. సెప్టెంబర్ 2026 నాటికి సగటు భూగర్భ జలమట్టం 4.54 మీటర్ల లోతులో ఉందని, 12 మండలాల్లో భూగర్భ జలమట్టం ఐదు మీటర్ల లోపు ఉందని పేర్కొన్నారు.శ్రీరామసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 2,12,036 ఎకరాల ఆయకట్టులో ప్రస్తుత ఖరీఫ్ పంటల రక్షణకు సుమారు 60 శాతం ప్రాంతానికి నీరు అందిస్తున్నట్లు తెలిపారు. శ్రీపాద ఎల్లంపల్లి జలాశయంలో 18.17 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని వివరించారు.

యాసంగి సీజన్‌లో నీటి వనరులు సరిపోని ప్రాంతాల్లో వరి సాగును పూర్తిగా తగ్గించి, తక్కువ నీటితో పండే మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఇతర వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయి అధికారులు తగిన పంటల ఎంపికపై మార్గదర్శకత్వం చేస్తున్నారని వివరించారు. వరి సాగును తగ్గించేందుకు విత్తన దుకాణాలు, డీలర్ల ద్వారా కూడా ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను అందుబాటులో ఉంచి వరి విత్తనాల లభ్యతను తగ్గించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్‌లో విద్యుత్ వినియోగం 72.68 మిలియన్ యూనిట్లు పెరిగిందని తెలిపారు. వ్యవసాయ సర్వీసులకు రోజుకు సగటున 11 గంటల పాటు త్రీ-ఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తున్నామని, విద్యుత్ నెట్‌వర్క్ బలోపేతానికి 862 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 35 ఫీడర్లు, ఆరు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, వ్యవసాయ, సాగునీటి, విద్యుత్, మిషన్ భగీరథ, భూగర్భ జలాలు, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖల అధికారులు, ఇతర సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఆయుష్ మిషన్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్. జి. ఎన్.అరుణ
- అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీ
- అక్టోబర్ 22, నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమం కింద ఆయుష్ పబ్లిక్ హెల్త్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడానికి, తెలంగాణ సికింద్రాబాద్ ఆయుష్ శాఖ డైరెక్టర్ పరిపాలనా నియంత్రణలో పనిచేయుటకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్. అరుణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

యుష్ మెడికల్ ఆఫీసర్ 03 పోస్టులు
వేతనం: రూ. 40,000/- (నెలకు)
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ, బోర్డు నుండి ఆయుర్వేద, యునాని, హోమియోపతి, నేచురోపతి విధానంలో కనీసం 4½ సంవత్సరాల క్రమబద్ధమైన విద్య నభ్యసించి, 1 సంవత్సరం విధిగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన డిగ్రీ కలిగి ఉండాలి.

ఫార్మాసిస్ట్ (01) పోస్ట్ వేతనం: రూ. 15,000 నెలకు అర్హత: డి.ఫార్మసీ ,బి.ఫార్మసీ, ఫార్మా-డి ఉత్తీర్ణులై ఉండాలని, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ అయి ఉండాలి.

సైకోసోషల్ కౌన్సెలర్ (01) పోస్ట్ , వేతనం: రూ. 500/- (ప్రతి సెషన్‌కు / సంవత్సరానికి కనీసం 200 విజిట్స్), అర్హత: మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (MSW) పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

యోగా ప్రొఫెషనల్ (01) పోస్ట్ ,వేతనం: రూ. 28,000/- (నెలకు), అర్హత: కనీసం 4 సంవత్సరాల క్రమబద్ధమైన విద్యతో పాటు 1 సంవత్సరం కంపల్సరీ ఇంటర్న్‌షిప్‌తో కూడిన నేచురోపతి డిగ్రీ, గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డు నుండి 'డిప్లొమా ఇన్ నేచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్ పూర్తి చేసి ఉండాలని సూచించారు .

అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య

వుదయం

ఎస్ ఐ ఆర్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

సి. సుదర్శన్ రెడ్డి

కరీంనగర్, అక్టోబర్17 (వుదయం ప్రతినిధి):

ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు.ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తుదారుల అసలు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తనిఖీ చేసి అర్హతలను నిర్ధారించాలని సూచించారు. నకిలీ, తప్పుడు, ద్వంద్వ దరఖాస్తులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యమెందుకు?

జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశం

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి) :



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు.ఫారం-6, 7, 8లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యక్రమంలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. పెండింగ్ విచారణలను పూర్తి చేసి, అవసరమైన వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను అక్కడే స్వీకరించాలని తెలిపారు.ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, జాబితాలో తప్పులు, అనర్హుల పేర్లు, డూప్లికేట్ నమోదులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక రూపంలో భద్రపరచాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో కేవీఎస్‌బీ కుమారి, తహసీల్దార్ జయంత్, ఎన్నికల విభాగం అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యవర్గ సమావేశం

జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు నూతన కార్యవర్గ సభ్యులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల పట్టణ ఎల్ ఎల్ గార్డెన్స్ లో రైతు సేవా సంకల్ప సభ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాలనియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మార్కెట్ల అభివృద్ధికి పలు చర్యలు చేపట్టినట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు దశాబ్ద కాలంగా నిరుపయోగంగా ఉన్న రైతు బజార్‌ను తిరిగి వినియోగంలోకి తీసుకురావడంతో ప్రస్తుతం అది రైతులకు లాభసాటిగా మారిందని పేర్కొన్నారు చలిగల్ వ్యవసాయ మార్కెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1.80 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు అదేవిధంగా జగిత్యాల బీట్ బజార్‌లో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు బీట్ బజార్ ఎల్ ఎల్ గార్డెన్స్ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కొందరు ప్రతిపక్ష సీనియర్ నాయకులు కావాలనే అడ్డంకులు సృష్టించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఎన్ని అడ్డంకులు ఎదురైనా జగిత్యాల అభివృద్ధిని ఆపడం ఎవరి వల్లా కాదన్నారు జగిత్యాల పట్టణ ప్రజలు రైతుల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తెలిపారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నూతన కార్యవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేయాలని ఆకాంక్షించారు రానున్న ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసే విధంగా చొరవ చూపాలన్నారు ఎల్ నీ నో ప్రభావం వల్ల వర్షాలు తగ్గాయని కరెంటు ఉత్పత్తి సైతం తగ్గిందని రైతులు ఆలోచన చేయాలని కోరారు రైతుల పక్షాన ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం రెతు గంగాధర్ రవీందర్ రావు మాజీ జడ్పీటీసీ పెండెం రాములు మాజీ మార్కెట్ చైర్మన్ నక్కల రవీందర్ రెడ్డి మాజీ పాక్స్ చైర్మన్ సదాశివ రావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ చిక్కుల భూమయ్య పాక్స్ డైరెక్టర్ లు అదరవేని రాజయ్య మంచాల మల్లేశం నట్టి వెంకటేశం బల్లని సారయ్య రేగుంట దుబ్బవ్వ పునుగోటి పురుషోత్తం రావు నీరటి గంగారెడ్డి జుంబర్తి శంకర్ బొల్లె గంగయ్య కేతి రెడ్డి సత్యనారాయణ రెడ్డి నాగిరెడ్డి గంగారెడ్డి చమిల్ల మంజుల కౌన్సిలర్ లు సర్పంచులు రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూల పండుగ.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ!

కలెక్టర్ గరిమ అగర్వాల్

రాజన్న సిరిసిల్ల, అక్టోబరు 17 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. కలెక్టర్ మహిళా సిబ్బందితో కలిసి బతుకమ్మ పాటలకు ఆడిపాడారు.పోటీల్లో జిల్లా వ్యవసాయ శాఖ బతుకమ్మకు మొదటి బహుమతి, రెవెన్యూ శాఖకు రెండో బహుమతి, తంగళ్లపల్లి ఎంపీపీఎస్‌కు మూడో బహుమతి లభించాయి. విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేసి అభినందించారు. జిల్లా ప్రజలకు బతుకమ్మ, ముందస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. వేములవాడలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించామని, ఆదివారం సిరిసిల్లలో వేడుకలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, వేములవాడ ఆర్డీవో కేవీఎస్‌బీ కుమారి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమ్మ వారిని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కోరుట్ల పట్టణం మండలంలోని మాదాపూర్ ధర్మారం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ డబ్బా తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మండలంలోని సర్పంచులు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో ఉన్న నాయకులు యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ ఎం ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లి దండ్రులను విస్మరిస్తే జైలుకే

జగిత్యాల ఆర్డీవో మధు సూదన్

జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ సంరక్షణ భాద్యత పిల్లలదేనని విస్మరిస్తే జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వ ఉద్యోగులయితే వారి వేతనంలో నుంచి ప్రతి నెల 10 వేల రూపాయలు వారి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని జగిత్యాల డివిజన్ ఆర్డీవో వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి) సెక్షన్ 4(1) సెక్షన్ 24 ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం 2926 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు కోడళ్ళు కూతుర్లు వారసులను విచారించారు ధర్మపురి మండల కేంద్రం లోని చాడ కిషన్ గుండి శశికళ కొడిమ్యాల మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన గాదె మల్లేశం జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ కు చెందిన ఎదురుగట్ల లచ్చవ్వ గొల్లపల్లి మండలం లోత్తునూర్ కు చెందిన గాలిపెల్లి మల్లప్ప జగిత్యాల పట్టణంకు చెందిన బెజ్జారపు బ్రహ్మయ్యల కొడుకులు కూతుర్లను కోడళ్ళను వారసులను విచారించారు సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ వృద్ధ తల్లిదండ్రుల పక్షాన వాదనలు వినిపిస్తు న్యాయం చేయాలని కోరారు విచారణ కు హాజరు కాని వారికి సైతం చట్ట రీత్యా చర్యలకు నోటీసులు జారీ చేశారు ఈ విచారణల్లో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ చట్టం సెక్షన్ సీనియర్ సహాయకులు రాజ శేఖర్ లు పాల్గొన్నారు.

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో ఐక్య కూటమి విజయం

మంథని అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ యూనియన్ ఐక్య కూటమి విజయం సాధించడంతో మంథని ఆర్టీసీ డిపోలో శనివారం సంబరాలు నిర్వహించారు. డిపో కార్యదర్శి కేకే రెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ జెండా ఎగురవేసి, స్వీట్లు పంపిణీ చేసి, టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షుడు శేఖర్, రీజియన్ నాయకుడు ఐలయ్యతో పాటు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

నేడు సద్దుల బతుకమ్మ సంబురం – గౌరమ్మను కొలువనున్న ఆడపడుచులు

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా పల్లెలు పట్టణాల్లో పండుగ సందడి.. పూల సోయగాలతో ముస్తాబవుతున్న బతుకమ్మలు

జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు జగిత్యాల జిల్లా ముస్తాబవుతోంది ప్రకృతిలో సహజంగా లభించే రంగురంగుల పూలనే పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే అపురూపమైన పండుగగా బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉంది ఆడపడుచుల ఆత్మీయతకు కుటుంబ బంధాలకు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేడుకలకు జిల్లాలోని పల్లెలు పట్టణాలు సిద్ధమవుతున్నాయి నేడు నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ సంబురాలతో ఎటుచూసినా పూల పరిమళాలు సంప్రదాయ పాటలు మహిళల కోలాటాలతో పండుగ వాతావరణం నెలకొననుంది పూలతో పేర్చిన ప్రకృతి సౌందర్యం బతుకమ్మప్రకృతి ప్రసాదించిన పూలతో పండుగను జరుపుకునే బతుకమ్మ మనకు ప్రకృతితో కలిసి జీవించాలనే సందేశాన్ని అందిస్తుంది పూలను పెంచడం చెట్లను సంరక్షించడం పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడం వంటి అలవాట్లను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది

బతుకమ్మ వేడుకల సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి సహజసిద్ధమైన పూలను ఉపయోగించడం వేడుకలు నిర్వహించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం నిమజ్జనం అనంతరం పూల వ్యర్థాలను సక్రమంగా తొలగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించవచ్చు

తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ఓ జీవన ప్రతీక

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రకృతి ప్రేమకు, సాంస్కృతిక వైభవానికి బతుకమ్మ పండుగ అద్దం పడుతుంది పూలతో పేర్చిన బతుకమ్మలో ప్రకృతి అందాలు కనిపిస్తే దాని చుట్టూ పాడే పాటల్లో తెలంగాణ జీవన గమనం వినిపిస్తుంది మహిళల చేతుల్లో అందంగా రూపుదిద్దుకున్న బతుకమ్మలు మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయి నేటి సద్దుల బతుకమ్మ వేడుకలతో జగిత్యాల జిల్లా పూల సోయగాలతో సంప్రదాయ పాటలతో ఆడపడుచుల ఆనందోత్సాహాలతో కళకళలాడనుంది గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ కుటుంబ సౌభాగ్యాన్ని కోరుకుంటూ మహిళలు బతుకమ్మ సంబురాల్లో పాల్గొననున్నారు పూలను పూజించే పండుగ ప్రకృతిని ఆరాధించే పండుగ ఆడపడుచుల ఆత్మీయతను చాటే పండుగ అదే మన బతుకమ్మ పండుగ!

బతుకమ్మ ఘాట్ లను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్లను శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ లతో కలిసి సందర్శించారు పట్టణానికి ఆనుకొని ప్రవహిస్తున్న పెద్దవారు మినీ ట్యాంక్ బండ్ ప్రాంతాలను సందర్శించి బతుకమ్మ నిమజ్జనం సందర్భంగా ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సానిటరీ ఇన్స్పెక్టర్ఇతర మున్సిపల్ అధికారులు సిబ్బంది పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వార్డ్ కౌన్సిలర్లు తోట గంగాధర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎడ్ల రమేష్ తెడ్డు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర పండుగ సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా రేపు సాయంత్రం మినీ ట్యాంక్ బండ్ పైన మున్సిపల్ ఆధ్వర్యంలో జరగనున్న బతుకమ్మ సంబరాల ఏర్పాట్లను ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ & ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు గారు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,కౌన్సిలర్లు మరియు స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్దపల్లి పట్టణంలోని మహిళలందరూ చిన్న పెద్ద తేడా లేకుండా అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొనాలని మున్సిపల్ ఆధ్వర్యంలో మినీ ట్యాంక్ బండ్ పై అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అలాగే పెద్దపల్లి పట్టణ మహిళ సోదర సోదరీమణులందరికీ ముందస్తు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం SRSP D 83 కాలువ ద్వారా ఎల్లమ్మ గుండమ్మ చెరువుకు వస్తున్న నీటిని పరిశీలించారు వారు మాట్లాడుతూ సూపర్ ఎల్ నీ నో వలన రానున్న రోజుల్లో పెద్దపల్లి పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య మరియు కౌన్సిలర్ల సహకారంతో జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించి చెరువును నింపడం జరుగుతుందని రానున్న మూడు నాలుగు రోజులు SRSP కాలువ ద్వారా నీళ్లు రావడం జరుగుతుందని పూర్తిస్థాయిలో ఎల్లమ్మ గుండమ్మ చెరువును నింపాలని చైర్మన్ మరియు కమిషనర్ గారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గారు,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ గారు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ 14వ వార్డు కౌన్సిలర్ రెంజర్ల కళ్యాణి పిలుపుమేరకు 14వ వార్డులో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పండి ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కౌన్సిలర్ ఎడ్ల జలజ రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ జిందం లక్ష్మీనారాయణ ఎడ్ల రమేష్ వెంకటేష్ మేకల నర్సయ్య స్థానిక అవార్డు ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ సంక్షేమానికి కట్టుబడి ఉన్నా

- **దరూర్ క్యాంప్ గ్రౌండ్‌లో అవసరమైన వసతుల కల్పనకు కృషి**
- **ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

జగిత్యాల అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల దరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని వాకర్స్ సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉంటానన్నారు ఎస్ కే ఎన్ ఆర్ వివేకానంద మినీ స్టేడియం దరూర్ క్యాంప్ గ్రౌండ్‌లో వాకర్స్‌కు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తున్నానని తెలిపారు వాకర్స్ సౌలభ్యం కోసం ఇప్పటికే ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తరపున నిరంతరం కృషి చేస్తున్నామన్నారు ప్రభుత్వంతో సమన్వయంతో పని చేస్తూ జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు కొందరు రాజకీయ నాయకులు కావాలనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తన జీవితం తెరిచిన పుస్తకమన్నారు జగిత్యాల ప్రజలు తన పని తీరును గుర్తించి రెండపసారి ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు జగిత్యాల మెడికల్ కాలేజీ చుట్టూ రహదారుల అభివృద్ధి చేపట్టడం ద్వారా పట్టణం మరింత సుందరంగా మారుతుందని తెలిపారు రామాలయం నుంచి కమ్మర్ రోడ్డు వరకు 1కోటి రూపాయల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందన్నారు రామాలయం ట్రాక్ అభివృద్ధికి కూడా తనవంతుగా కృషి చేస్తానని మొదటగా వాకర్స్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాక్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కేడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు కౌన్సిలర్ ప్రశాంత్ రావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సయ్య వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు గాడి పెళ్లి చంద్రశేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి దేవనపల్లి సత్యనారాయణ ఉపాధ్యక్షులు విటల్ కోశాధికారి రాణా ప్రతాప్ సంయుక్త కార్యదర్శి గుగులోత్ రాజేష్ తుమ్మనపల్లి రమేష్ ప్రచార కార్యదర్శి సల్ల లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు.మాజీ అధ్యక్షులు వెంకటేశ్వర రావు సర్పంచ్ సురేందర్ రంగు రాజయ్య నాయకులు వాకర్స్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ ఫ్లాగ్ డే.. ఆన్‌లైన్‌లో విద్యార్థులకు ఆసక్తికర పోటీలు

పెద్దపల్లి, (రామగుండం) అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిల్మ్ రూపొందించే వారికి రాష్ట్ర స్థాయి ఆన్‌లైన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించ నున్న వారోత్సవాల్లో భాగంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**ఫోటోగ్రఫీ, షార్

వుదయం

కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మహబూబ్‌నగర్, వుదయం ప్రతినిధి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎనిమిదవ రోజు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, మహిళా ఉద్యోగినుల కోలాటాలు, సంప్రదాయ గీతాలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగినులతో పాటు పురుష ఉద్యోగులు సైతం ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి.హరిప్రియ బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు.అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగినులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలు చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంబరాల్లో మునిగిపోయారు. పూల పండుగ ప్రత్యేకతను చాటుతూ పరస్పరం ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామీణాభివృద్ధి శాఖ (డిఆర్‌డిఓ), మెప్మా, జిల్లా పౌర సంబంధాల శాఖ, ఉప కార్యనిర్వాహక సమాచార ఇంజినీర్ కార్యాలయాలకు చెందిన మహిళా ఉద్యోగినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో డి . ఆర్.ఓ. నిర్మలా, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్‌స్పేషన్ ఇంజినీర్ ఇశా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మపురిలో ఘనంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు

- కాళరాత్రి రూపంలో భక్తులకు అభయమిచ్చిన అమ్మవారు
- మహాఅన్న ప్రసాద వితరణ

ధర్మపురి,అక్టోబర్ 17(వు దయం ప్రతినిధి):

ధర్మపురి పట్టణంలోని న్యూ టీటీడీ కల్యాణ మండపంలో నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో దేవి శరన్నవరా త్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నా యి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శనివారం అమ్మవారిని కాళరాత్రి రూ పంలో పూజించి, ప్రత్యేక పూలతో అలంకరించారు.వేద పండితులు కాసర్ల వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం చతుష్షష్టి పూజ, సాయంత్రం విశేష పూజలు, దేవి భాగవత పురాణ ప్రవచనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శాశ్వత మహా అన్నదాన దాత లు చాడ పద్మ బుచ్చన్న, చాడ రమ్య హరి కృష్ణ,శ్రీ మేధా,శ్రీ మేఘనల సహకా రంతో మధ్యాహ్నం మహా అన్నప్రసాద విత రణ చేపట్టారు.సాయంత్రం దాత గుండా రాజేశ్వర్ సహకారంతో అల్పా హారం వితరణ చేశారు.ఈ కార్యక్రమం లో భక్తులు,నవాదుర్గా సేవా సమితి సభ్యులు,భవానీ దీక్షా పరులు పాల్గొన్నారు.

మహాశక్తి సేవా సమితి ఆధ్వర్యం లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు

- కాళరాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు
- అమ్మవారికి బోనాలు సమ ర్పించిన మహిళలు

ధర్మపురి అక్టోబర్17(వుదయం ప్రతినిధి):

ధర్మపురి పట్టణంలోని మహాశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఏ ర్పాటుచేసిన దుర్గామాత నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శని వారం అమ్మవారు కాళరాత్రి రూపంలో భక్తులకు దర్శనమి చ్చారు.వేద పండితులు మధు.నటరాజ్,పెండ్యాల. అశ్విన్,పెండ్యాల రాజేష్, బావి.రాజేష్ ఆధ్వర్యంలో అమ్మ వారికి చతుష్షష్టి ఉపచార పూజ, విశేష పూజ మంగళ హారతి మంత్ర పుష్పం నిర్వహిం చారు.పాడి,పంటలతో అలంక రణ చేశారు.సా యంత్రం వేళలో మహిళలు సామూహికంగా బోనాలు తయారు చేసి నెత్తిన పెట్టుకొని శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆల యం వద్ద కొబ్బ రికాయ కొట్టి బోనాల ఉత్సవా లు ప్రారంభించారు.మహిళలు ఆలయం నుండి డప్పు వాయి ద్యాలతో,ఆటపాటలతో,చిన్నారులు అమ్మవారి రూపాల్లో ము స్తాబై కోలాటల నృత్యాలతో ఆడిపా డుతూ శోభాయాత్ర గా నంది చౌక్ మీదుగా వచ్చి అమ్మవారికి బోనం సమర్పించి మొ క్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ గావించారు.మున్సిపల్ చైర్మన్ వేముల. నాగలక్ష్మి రాజేష్, మహాశక్తి సేవాసమితి సభ్యులు,భవాని దీక్షాపరులు, స్థానిక మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదులో అసలు విద్యార్హ త ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

మహబూబ్‌నగర్, వుదయం ప్రతినిధి

ఎస్ఐఆర్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు.శనివారం, ఎస్ఐఆర్,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా నుండి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న విచారణలను త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై కూడా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హమైన నమోదు (లేదా) డూప్లికేట్ వివరాలు లేకుండా బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ లెవెల్ అధికారులు తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ దరఖాస్తులను ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో క్షుణ్ణంగా పరిశీలించి, నకిలీ, తప్పుడు, డూప్లికేట్ దరఖాస్తులు లేకుండా అర్హతలను నిర్ధారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి హరిప్రియ మాట్లాడుతూ.. ఫారం-6, ఫారం-7, ఫారం-8లకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి, పెండింగ్ లో లేకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీ

మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల పరిధిలో పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీ, వాటి పంపిణీ, విచారణలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అధికారి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ఓటరు జాబితాలో చేర్చేందుకు అర్హత ఉన్న వారి వివరాలను పరిశీలించి, సంబంధిత ప్రక్రియ పూర్తయిన వెంటనే తుది ఓటరు జాబితాలోకి చేర్చాలని ఆదేశించారు. నో మ్యాపింగ్, లాజికల్ డిస్క్రెపెన్సీ కేటగిరీల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైన ధ్రువీకరణల అనంతరం పరిష్కరించాలని సూచించారు. అనర్హులుగా గుర్తించిన కేసుల్లో నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించి, సంబంధిత ఆధారాలతో కూడిన స్పీకింగ్ ఆర్డర్‌ను ఏఈఆర్ఓ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసుల నిమిత్తం నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, తదుపరి సమీక్షా సమావేశం నాటికి స్పష్టమైన పురోగతి చూపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ ఎ. నిర్మల, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ జాఫర్, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర నియోజకవర్గాల ఎన్నికల అధికారులు, డిప్యూటీ తహశీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్లలకు వరం కల్యాణ లక్ష్మి

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:



పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రవేశ పెట్టిన కల్యాణ లక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం పేద కుటుంబాల్లో ఆనందం నింపిందని పేర్కొన్నారు. భీంపూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడపిల్లల వివాహ సమయంలో పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా కల్యాణ లక్ష్మి పథకం తోడ్పడుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గౌరీ శంకర్ కాలనీని సందర్శించిన డీఎంహెచ్ఓ

మహబూబ్‌నగర్ , వుదయం ప్రతినిధి

డెంగు లక్షణాలతో బాధపడుతున్న గౌరీ శంకర్ కాలనీ (బాదేపల్లి) లోని బాలుని ఇంటిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు శనివారం రోజు సిబ్బందితో కలిసి సందర్శించి ఇంటివారికి మరి ఇంటి చుట్టూ ఉన్నవారికి వ్యాధి గురించిన అవగాహన కల్పించడం జరిగింది. సిబ్బంది ఇంటింటికి తిరిగి యాంటీ లార్వా ఆపరేషన్ మరియు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మొత్తం 101 ఇళ్లలో పైరేత్రం స్ప్రే చేయడం జరిగింది. అంతకుముందు డెంగ్యూ లక్షణాలతో జిల్లా జనరల్ ఆస్పత్రి, పిల్లల వార్డులో చికిత్స పొందుతున్న 11 సంవత్సరాల జడ్చర్ల బాలున్నీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు గారు మరియు జిజిహెచ్ సూపరింటెండెంట్ రంగా అజ్మీర గారు పరిశీలించి, బాలుడు కోలుకుంటున్నాడని అని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజు డిఎల్ఓ, నరసింహారెడ్డి జిల్లా మాస్ మీడియా అధికారి, హనుమంతు హెల్త్ ఎడ్యుకేటరు, అశోక్ రాజు,సుభాష్ చంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

మహబూబ్‌నగర్, వుదయం ప్రతినిధి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భూత్పూర్ ను శనివారం రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు ఆకస్మికముగా తనిఖీ చేయడం జరిగినది. డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎ శ్రీనివాసులు గారు మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ, ల్యాబ్,వార్డులను పరిశీలించి, రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. పీహెచ్సీ లోపల మరియు బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్దుల్ రబ్,డాక్టర్ శివకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి

చండూరు,అక్టోబర్17(వుదయం):

చండూరు మండలం పుల్లెంల గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీపతి అంజయ్య (46) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విధులు ముగించుకుని బైక్‌పై స్వగ్రామమైన చల్మారెడ్డిగూడెం వెళ్తుండగా ఎస్ఎల్‌బీసీ సమీపంలో పంది అడ్డురావడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. అంజయ్య మృతిపై సహచర ఉద్యోగులు, అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల మంజూరులో జాప్యం వద్దు

ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:

పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా కల్యాణ లక్ష్మి చెక్కులను త్వరితగతిన మంజూరు చేసి, పంపిణీ చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. భోరాజ్ మండల కేంద్రంలో భోరాజ్, జైనథ్, బేలా మండలాలకు చెందిన లబ్ధిదారులకు నిర్వహించిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు బాధ్యతాయుతంగా, చొరవతో పనిచేసి లబ్ధిదారులకు సకాలంలో చెక్కులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పేద కుటుంబాలు తమ ఆడబిడ్డల వివాహాల కోసం బయట అప్పులు చేసి, అధిక వడ్డీలు చెల్లించాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వివాహం జరిగిన 7 నుంచి 10 రోజుల్లోపే లబ్ధిదారులకు చెక్కులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తాను సూచించినట్లు తెలిపారు. సంక్షేమ పథకాల పేరుతో మధ్యవర్తులను నమ్మి లబ్ధిదారులు మోసపోవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ శాఖలో వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

జిల్లా ఆయుష్ నోడల్ అధికారి

మంచిర్యాల /అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)

ఆయుష్ శాఖ పరిధిలో పొరుగు సేవల పద్ధతిన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఆయుష్ నోడల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 4 మెడికల్ ఆఫీసర్, 1 ఫార్మసిస్ట్, 1 సైకోసోషల్ కౌన్సిలర్ (సంవత్సరానికి కనీసం 200 సందర్శనలు), 1 యోగ ప్రొఫెషనల్, 3 మల్టీ పర్పస్ వర్కర్ (MPW) పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం/ సంస్థ నుంచి ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతిలో సంబంధిత విద్యార్హతతో పాటు తప్పనిసరి ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలని, ఫార్మసిస్ట్ పోస్టుకు డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఫార్మా-డి అర్హతతో పాటు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలని, సైకోసోషల్ కౌన్సిలర్ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సోషల్ వర్క్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి ఉండాలని, యోగ ప్రొఫెషనల్ పోస్టుకు సంబంధిత విభాగంలో నిర్దేశిత విద్యార్హతతో పాటు నేచురోపతి, యోగిక్ సైన్సెస్‌లో డిప్లొమా అర్హత ఉండాలని, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, సైకిల్ / మోటార్ సైకిల్ నడపగలగాలని తెలిపారు.

అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలు, కుల ధ్రువీకరణ పత్రం వర్తించే సందర్భంలో, ఇతర అవసరమైన పత్రాలు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అర్హత పరీక్షలో మార్కులు, వెయిటేజీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుందని, మెరిట్ లిస్ట్ వెబ్ సైట్‌లో ఉంచడం జరుగుతుందని తెలిపారు, మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులకు ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 28వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు సమర్పించే ముందు అధికారిక నోటిఫికేషన్‌లోని పూర్తి నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్లు, ఎంపిక విధానాన్ని పరిశీలించాలని తెలిపారు.

సైబర్ వలలో చిక్కొద్దు.. అప్రమత్తతే రక్ష

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:

సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని, అప్రమత్తతతోనే వారి బారిన పడకుండా ఉండవచ్చని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలో గత వారం రోజుల్లో సైబర్ మోసాలకు సంబంధించి 24 ఫిర్యాదులు నమోదయ్యాయని, వీటిలో 13 యూపీఐ లావాదేవీలకు సంబంధించినవని వెల్లడించారు. గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని, ఓటీపీ, యూపీఐ పిన్, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. జిల్లాలో నమోదైన ఫిర్యాదుల్లో నకిలీ క్యూఆర్ కోడ్లు, వస్తువుల విక్రయ ప్రకటనలు, నకిలీ ఏఐ సబ్‌స్క్రిప్షన్లు, పశువుల విక్రయాల పేరుతో మోసాలు జరిగినట్లు వివరించారు. వ్యక్తిగత వివరాల దొంగతనానికి సంబంధించి మూడు ఫిర్యాదులు నమోదయ్యాయని, మొబైల్ హ్యాకింగ్, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్, క్రెడిట్ కార్డు పరిమితి పెంచుతామనే పేరుతో బాధితుల నుంచి రూ.1,27,595 మోసపూరితంగా వసూలు చేసినట్లు తెలిపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో డీజే బాక్స్ డెలివరీ పేరుతో జీపీఎస్ విడుదల ఛార్జీలు వసూలు చేసి రూ.12,040 మోసం చేసిన ఘటనపై ఒక ఫిర్యాదు నమోదైంది. అలాగే ఈకేవైసీ పేరుతో వాట్సాప్ వీడియో కాల్ ద్వారా క్రెడిట్ కార్డు వివరాలు సేకరించి రూ.1,22,811 నష్టం కలిగించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఆన్‌లైన్ ఆదాయం, ఉద్యోగాల పేరుతో మరో రెండు మోసాల ఫిర్యాదులు నమోదయ్యాయని వివరించారు. వాట్సాప్ స్టేటస్‌లు వీక్షిస్తే ఆదాయం వస్తుందని, ఇంటి నుంచే ఉద్యోగం కల్పిస్తామని నమ్మించి డబ్బులు వసూలు చేసినట్లు పేర్కొన్నారు.

ప్రజలు క్రెడిట్ కార్డు వివరాలు, సీవీవీ, ఓటీపీ, యూపీఐ పిన్‌లను ఇతరులతో పంచుకోవద్దని ఎస్పీ సూచించారు. తక్కువ సమయంలో అధిక ఆదాయం వస్తుందనే హామీలను నమ్మవద్దని, ఆన్‌లైన్‌లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు విక్రేతల విశ్వసనీయతను నిర్ధారించుకోవాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ కోరారు.

మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

లక్షెట్టిపేట్, అక్టోబర్ 17 (వుదయం న్యూస్):

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అయిన 'బతుకమ్మ సంబరాలను పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి, మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మహిళా కౌన్సిలర్లు, మహిళ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి కార్యాలయానికి తీసుకొచ్చారు.

అనంతరం బతుకమ్మలతో మున్సిపల్ ఆవరణమంతా పూలవనంగా మారటం తో పాటు బతుకమ్మ పాటలతో మహిళా కౌన్సిలర్లు, ఉద్యోగి నులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాంగిడి గ్రామానికి ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలి

యువజన కాంగ్రెస్ నేత సామ రూపేష్ రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:

లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న సాంగిడి గ్రామానికి మూడు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్ జాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం ఎస్ఈని కలిసి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను వివరించారు. గ్రామంలో లోవోల్టేజ్ కారణంగా నీటి అవసరాలకు వినియోగించే మోటార్లు పనిచేయడం లేదని, రాత్రి వేళల్లో ఫ్యాన్లు, కూలర్లు సైతం సరిగా తిరగడం లేదని రూపేష్ రెడ్డి వివరించారు. నిత్యావసరాలకు విద్యుత్ వినియోగించుకునే విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామానికి మూడు 63 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎస్ఈ సుభాష్ జాదవ్ సంబంధిత డీఈతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. సమస్య పరిష్కారానికి స్పందించిన ఎస్ఈకి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జిమ్మ శేఖర్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు సకల ఏర్పాట్లు

దండేపల్లి: అక్టోబర్ 17 (వుదయం పిలేకల)

సద్దుల బతుకమ్మ నిమజ్జనానికి మండలంలోని ఆయా గ్రామాల్లో సకల ఏర్పాట్లు చేస్తున్నారు ఆదివారం జరిగే వేడుకల్లో ఆడపడుచులకు ఇబ్బందులు కలగకుండా సర్పంచులు,కార్యదర్శులు,పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది చర్యలు చేపట్టారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలు, కాలువలు, వాగుల వద్ద బతుకమ్మలు ఆడుకునే ప్రదేశాలను ట్రాక్టర్లు,బండ్ల సాయంతో చదును చేస్తున్నారు. విద్యుత్ దీపాలు,ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. పండుగను సంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

22 నుంచి మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు

ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 17:

ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ నెల 22 నుంచి సీసీఐ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించనున్నట్లు ఏఎంసీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పత్తి కొనుగోళ్లలో తేమ శాతం నిర్ధారణపై ఏఎంసీ, సీసీఐ, ఐకేపీ, వీఓఏ సిబ్బందికి శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు మార్కెట్‌కు పత్తిని తీసుకొచ్చే ముందే తేమ శాతంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోళ్ల ప్రక్రియ సజ

పండగకు ఊరెళ్లండి.. దొంగలకు ఛాన్స్ ఇవ్వొద్దు

- ఇంటికి తాళం వేసి ఊరెళ్తున్నాం.. దొంగలతో మనకేంటి అంటే అది ప్రమాదమే..., జరభద్రం
- పండగలు, సంబురాలలో పడి జాగ్రత్తలు మరవద్దు!
- ఊరెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి.. ఇంటి భద్రత, ప్రయాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వండి
- వేగం పెంచి ప్రమాదాన్ని ఆహ్వానించొద్దు.. జాగ్రత్తగా ప్రయాణించి కుటుంబంలో పండుగ ఆనందాన్ని నింపండి
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):-

దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్తున్నారా? కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవడానికి ప్రయాణమవుతున్నారా? అయితే బయలుదేరే ముందు ఒక్కసారి మీ ఇంటి భద్రతను పరిశీలించండి. ఎందుకంటే, మీ ఇంటికి వేసిన తాళం దొంగలకు ఆహ్వానం కాకూడదు. దసరా పండగ సందర్భంగా ప్రజలు తమ సొంత గ్రామాలకు,ఇతర ప్రాంతాలకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సూచించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

దొంగలు ఎప్పుడు వస్తారో చెప్పలేం.. కానీ మన జాగ్రత్తలతో వారి ఆట కట్టించవచ్చు.

–ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి.

–ఊరికి వెళ్లే ముందు నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇచ్చి, ఇంటి డోర్స్,పరిసరాలను గమనించాలని కోరాలి.

–ఇంటికి నాణ్యమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, వీలైతే మొబైల్ ఫోన్ ద్వారా పర్యవేక్షించేలా అనుసంధానం చేసుకోవాలి.

–ఇంటి లోపల, బయట అవసరమైన చోట్ల లైట్లు వెలిగేలా చూసుకోవాలి. వాహనాలను సురక్షిత ప్రదేశంలో పార్కింగ్ చేసి, హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ కూడా వేయాలి.

–ప్రయాణ వివరాలను, ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా వెల్లడించకూడదు.

–కాలనీలు, గ్రామాల్లో గస్తీ నిర్వహణకు సహకరించాలి.

112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం

అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. దసరా పండుగ ప్రయాణాల్లో రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలని, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని తెలిపారు. మద్యం

సేవించి వాహనాలు నడపరాదని, రాత్రివేళ ప్రయాణించేటప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపకుండా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పండుగను ఆనందంగా జరుపుకుంటూనే భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, పోలీసు శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ తో మెరుగైన సేవలు

ఎస్ ఇ ఉత్తమ్. జాడె

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

రియల్‌టైమ్ ఫీడర్ మానిటరింగ్ సిస్టమ్ (ఆర్టీఎఫ్ఎంఎస్)ను విస్తృత స్థాయిలో అమలు చేస్తూ కుమురంభీమ్ ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలోని అన్ని (34) సబ్‌స్టేషన్లు స్కాడాతో అనుసంధానం పూర్తి అయ్యిందని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరచడం, అంతరాయాలను తగ్గించడం, సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించడం, ఫీడర్ల పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించడం ద్వారా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని వివరించారు. వినియోగదారులకు మరింత నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నట్లు ఎస్ఈ స్పష్టం చేశారు. ఆర్టీఎఫ్ఎంఎస్ ద్వారా విద్యుత్ ఫీడర్ల పనితీరును రియల్‌టైమ్‌లో పర్యవేక్షించడంతో పాటు విద్యుత్ అంతరాయాలు, ఓవర్‌లోడ్, వోల్టేజ్ హెచ్చుతగ్గులు తదితర సమస్యలను తక్షణమే గుర్తించి, సంబంధిత క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయవచ్చని తెలిపారు.

ఆర్టీఎఫ్ఎంఎస్ తో ప్రధాన ప్రయోజనాలు..

– స్కాడా కంట్రోల్ రూమ్ నుంచే విద్యుత్ సరఫరా పరిస్థితిని రియల్‌టైమ్‌లో పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.

– ఫీడర్‌లో విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే రియల్‌టైమ్ అలర్ట్‌లు అందుబాటులోకి వస్తాయి.

– ఫీడర్లపై ఓవర్‌లోడ్ ఏర్పడిన వెంటనే తక్షణ హెచ్చరికలు వస్తాయి.

– విద్యుత్ వినియోగం, వోల్టేజ్ స్థాయిలు,లోడ్ తదితర వివరాలను రియల్‌టైమ్‌లో సేకరించి విశ్లేషించే అవకాశం ఉంటుంది.

– విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం సులభం అవుతుంది.

– క్షేత్రస్థాయి సిబ్బంది స్పందన వేగాన్ని పెంచి, విద్యుత్ అంతరాయ సమయాన్ని తగ్గించే వీలు ఉంటుంది.

– విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయవచ్చు. విద్యుత్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగిస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే దిశగా టీజీఎన్పీడీసీఎల్ ముందుకు సాగుతోందని ఎస్ఈ వివరించారు.

ఎస్ఐఆర్ పురోగతి, క్లెయిమ్స్, అభ్యంతరాలపై సమీక్ష

కామారెడ్డి, అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):-

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ), హైదరాబాద్, రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (SIR) పురోగతితో పాటు క్లెయిమ్స్, అభ్యంతరాల స్థితిగతులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులకు నిర్దేశించిన మార్గదర్శకాలు, సూచనలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, ప్రో డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్,(వుదయం ప్రతినిధి):

జాతీయ ఆయుష్ మిషన్ కింద జిల్లాలోని ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న 10 పోస్టులను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22 నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పోస్టుల్లో ఒక ఆయుష్ మెడికల్ ఆఫీసర్ (పీజీ), ముగ్గురు ఆయుష్ మెడికల్ ఆఫీసర్లు, ఒక డైటీషియన్, ఒక సైకోసోషల్ కౌన్సిలర్, ఒక యోగా ప్రొఫెషనల్, ముగ్గురు మల్టీపర్పస్ వర్కర్లు ఉన్నారు. అభ్యర్థులు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవసరమైన ధ్రువపత్రాలపై గెజిటెడ్ అధికారి సంతకాలు చేయించి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఎఫ్–25 బ్లాక్, ఐడీఓసీ, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చిరునామాలో స్వయంగా దరఖాస్తులు సమర్పించాలి. పూర్తి అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనల వివరాల కోసం [జిల్లా అధికారిక వెబ్‌సైట్]https://asifabad.telangana.gov.in/?utm_source=chatgpt.com సందర్శించాలని కలెక్టర్ సూచించారు.

జీఎం ఆఫీస్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మంచిర్యాల/మందమర్రి/అక్టోబర్ 17(వుదయం ప్రతినిధి)

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జీఎం) కార్యాలయంలో శనివారం రోజున బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను జీఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులందరూ కలిసికట్టుగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, 'సేవా' అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ హాజరయ్యారు. ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలతో కలిసి ఆటపాటలతో వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ...

ప్రకృతిలో లభించే రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి, పూలనే దైవంగా పూజించే గొప్ప సాంప్రదాయం ఒక్క మన బతకమ్మ పండగ మాత్రమే అని అన్నారు. అనంతరం ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ.. "బతుకమ్మ పండుగ అనేది కేవలం సంబరం మాత్రమే కాదు, అది మన ఐక్యతకు, స్నేహభావానికి నిదర్శనం. ప్రకృతికి మానవాళికి ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ తెలియజేస్తుంది. చెరువులు నిండి, పూలవనాలు వికసించే ఈ శరదృతువులో ఆడపడుచులందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలి. సంస్థలోని మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు." తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి. ఎల్. ప్రసాద్, శాంతిని ఖని ఏజెంట్ సంతోష్ కుమార్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పిఒ సత్యనారాయణ, లేడీస్ క్లబ్ సభ్యులు లక్ష్మి , వాసవి, పద్మప్రియ, సృజన,గీతిక, జీఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ అమరవీరుల స్మారక ప్రీమియర్ లీగ్ టోర్నీ ప్రారంభం

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మారకార్థం బెజ్జూర్ మండల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ఘనంగా ప్రారంభమైంది. మండలంలోని యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడం, గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో ఈ టోర్నీని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా తెలంగాణ జావిద్ మాట్లాడుతూ... తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ వారి పేరిట క్రీడా టోర్నీ నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇది యువతలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, దేశభక్తిని నింపుతుందని కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు కొండ్ర జగ్గా గౌడ్ మాట్లాడుతూ... క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా మానసిక ఉల్లాసాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొని తమ గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. బెజ్జూర్ ఉప సర్పంచ్ రాచకొండ ఆదర్శ్ మాట్లాడుతూ... క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి ఉంటేనే విజయం సాధ్యమవుతుందని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. బిజెపి నాయకులు సామల తిరుపతి మాట్లాడుతూ. . గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, సరైన వేదిక లేక వెనుకబడుతున్నార న్నారు. ఇలాంటి మండల్ స్థాయి టోర్నీలు వారి ప్రతిభను వెలికి తీసి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లేందుకు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దీక్షిత్ ఫర్టిలైజర్స్ ప్రొప్రైటర్ కవ్వాల సాయి, కాంగ్రెస్ నాయకులు కొండ్ర జగ్గా గౌడ్, మండల అధ్యక్షులు శ్రీవర్ధన్, బీజేపీ నాయకులు సామల తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు బూస సారయ్య, అమీరుద్దీన్, తెలంగాణ జావిద్, నిర్వాహకులు : సురేష్ గౌడ్, వైకుంఠం, కాజా శంషుద్దీన్ (బాబు) తదితరులు పాల్గొన్నారు.

టెలిఫోన్ భవన్‌కు కేటాయించిన స్థలంలో ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలెలా?

- కేటాయించిన భూమి ఇతరుల చేతుల్లోకి ఎలా వెళ్లింది?
- గతంలో జరిగిన కేటాయింపులపై విచారణ ఏదీ.
- నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?

నర్సింహులపేట, అక్టోబర్ 17 వుదయం ప్రతినిధి.

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించినట్లు చెబుతున్న టెలిఫోన్ భవన్ స్థలంలో ప్రైవేట్ వ్యక్తులు ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారనే అంశం చర్చనీయాంశంగా మారింది. గ్రామపంచాయతీ ఏర్పడిన తొలినాళ్లలో మొట్టమొదటి సర్పంచ్‌గా పనిచేసిన మనోహర్ రెడ్డి హయాంలో టెలిఫోన్ భవన్‌కు కేటాయించినట్లు పేర్కొంటున్న ఈ స్థలం ప్రస్తుతం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఎలా వెళ్లింది? అసలు ఆ స్థలాన్ని ఎవరికి, ఏ ప్రాతిపదికన కేటాయించారు? అనంతరం ఇతరులకు విక్రయించేందుకు అవకాశం ఎలా ఏర్పడింది? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

వంకూరు వెంకట నరసయ్య కు ఈ స్థలం ఎలా కేటాయించబడింది? ఆయన నుంచి ఇతర ఓ గ్రామ ఉపసర్పంచ్ ఎలా కొనుగోలు చేశారా? కొనుగోలు చేసినట్లయితే అందుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, గ్రామపంచాయతీ రికార్డులు ఏమి చెబుతున్నాయి? ప్రభుత్వ లేదా ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలమైతే ప్రైవేట్ వ్యక్తులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు ఎలా మంజూరయ్యాయి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే, ఇవన్నీ ఆరోపణలు, సందేహాలుగానే ఉన్న నేపథ్యంలో సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

అక్రమ నిర్మాణాలపై అధికారుల అలసత్వమెందుకు?

మండల కేంద్రంలో రహదారుల హద్దులను దాటి నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇళ్ల మెట్లు, నిర్మాణాలు రోడ్డుపైకి రావడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసే సమయంలో స్థల హక్కులు, హద్దులు, రహదారి స్థలం తదితర అంశాలను పరిశీలించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయినప్పటికీ ఇలాంటి వివాదాలు తెరపైకి రావడం అధికారుల పర్యవేక్షణ తీరుపై విమర్శలకు తావిస్తోంది.

సమగ్ర విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలి!

టెలిఫోన్ భవన్‌కు కేటాయించినట్లు చెబుతున్న స్థలానికి సంబంధించిన పాత గ్రామపంచాయతీ తీర్మానాలు, భూమి రికార్డులు, యాజమాన్య పత్రాలు, నిర్మాణ అనుమతులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి. స్థలం కేటాయింపులోనూ, బదిలీలోనూ లేదా నిర్మాణ అనుమతుల జారీలోనూ నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. రహదారి స్థలాల ఆక్రమణలపై కూడా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి. ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాల పరిరక్షణలో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, ఈ వ్యవహారంపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని స్థానికులు కోరుతున్నారు.

అడెల్లి గంగనీళ్ల జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి)17 అక్టోబర్ 2026

నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్ మండలం సాంగ్వి గ్రామ సమీపంలోని గోదావరి నది వద్ద నిర్వహించనున్న అడెల్లి మహా పోచమ్మ గంగనీళ్ల జాతర సందర్భంగా 250 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బందోబస్తు విధులకు కేటాయించిన పోలీసు అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారు బ్రీఫింగ్ సమావేశం నిర్వహించి, విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, గోదావరి నది పరిసరాల్లో భద్రత, అవాంఛనీయ ఘటనల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో విధులు నిర్వహించాలని, అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణమే స్పందించాలని సూచించారు.

భక్తులకు పోలీసుల ముఖ్య సూచనలు:

– గోదావరి నదిలో స్నానం చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లకూడదు.

– పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలి.

– రద్దీ ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమపద్ధతిలో ముందుకు సాగాలి.

– పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టకూడదు.

– వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు.

– మద్యం సేవించి నదిలోకి దిగకూడదు. నీటి లోతు తెలియని ప్రాంతాల్లోకి వెళ్లకూడదు.

– అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలి.

– నగలు, నగదు, మొబైల్ ఫోన్లు వంటి విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

భక్తులందరూ పోలీసులకు సహకరిస్తూ భద్రతా సూచనలు పాటించాలని, అడెల్లి మహాపోచమ్మ గంగనీళ్ల జాతరను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, IPS, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్‌తో పాటు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి పోలీస్ సిబ్బందికి సూచనలు

కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిషోర్ ఝా

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీస్ స్టేషన్‌ను శనివారం సాయంత్రం కాళేశ్వరం జోన్–I డీఐజీ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, రిసెప్షన్, వివిధ విభాగాలు, సీసీటీఎన్ఎస్, ఆన్‌లైన్ సాంకేతిక వ్యవస్థల నిర్వహణను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. రెబ్బెన మండల శాంతిభద్రతల పరిస్థితులు, స్థానిక సమస్యలు, నమోదైన కేసుల వివరాలను ఎస్ఐ అడిగి తెలుసుకున్నారు. గ్రామ పోలీస్ అధికారులు (విపీఓ)తో మాట్లాడి, తమ పరిధిలోని గ్రామాల పరిస్థితులను సమీక్షించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసుల పురోగతిని సమీక్షించారు. రెబ్బెన పరిధిలో జాతీయ రహదారి ఉన్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని, విజిబుల్ పోలీసింగ్ ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించాలని, పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఎస్ఐ ఏ. వెంకటకృష్ణకు సూచించారు.

కారుణ్య నియామకం కింద ఆరుగురికి ఉద్యోగాలు

జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్,(వుదయం ప్రతినిధి):



జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు కారుణ్య నియామకాల కింద ఆరుగురికి ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్‌లతో కలిసి అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. వీరిలో ముగ్గురిని జూనియర్ అసిస్టెంట్లుగా, మరో ముగ్గురిని కార్యాలయ సబార్డినేట్లుగా నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో శిక్షణ ఉప పాలనాధికారి జాస్టిన్ జోయల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర కమిటీలో దండేపల్లికి చోటు

దండేపల్లి: అక్టోబర్ 17 (వుదయం విలేకరి)

PRTUTS రాష్ట్ర 6వ కౌన్సిల్ సమావేశాలు నల్గొండలో అక్టోబర్ 15,16 రెండు రోజుల పాటు జరిగాయి ఈసమావేశంలో 2026–2028 సంవత్సరాలకు నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రాష్ట్ర కార్యవర్గంలో దండేపల్లి మండలం నుండి రాష్ట్ర శాఖలో అసోసియేట్ అధ్యక్షులుగా అప్పాల మనోహర్,ఉపాధ్యక్షులుగా పాత రమేష్,నక్క విజయ్ చందర్,ముత్తే వెంకటమల్లు రాష్ట్ర కార్యదర్శులుగా, కుడెల్లి సత్యనారాయణ, ఏసుగుల రమేష్,బండారి శ్రీనివాస్,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఆవుల నరసింహులు,సయీద్ సయ్యదుద్దీన్, పొలంపల్లి శ్రీనివాస్,మహిళా కార్యదర్శిగా నంబాల మల్లీశ్వరి ఎన్నిక కావడం జరిగిందని PRTUTS మంచిర్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొట్టే శంకర్,బచ్చ మోహన్ రావు తెలిపారు.ఎన్నిక కాబడిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరినీ,జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రావేనవేని రవి,మల్యాల మల్లేష్, మండల కార్యవర్గ సభ్యులు యాగండ్ల గంగన్న, రామరాజు,మల్లూరి వినోద్, బుచ్చయ్య,సురేష్,వసంత, జయప్రద,వాణి,శ్రీలత,సాయి దీపిక,తదితరులు అభినందించారు.

సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి , అక్టోబర్ 17 (వుదయం ప్రతినిధి):

సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని వర్ధన్నపేట నియోజకవర్గం ప్రజలకు, ముఖ్యంగా ఆడబిడ్డలకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని, ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ మన రాష్ట్ర ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ ఆడబిడ్డలు ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సద్దుల బతుకమ్మ ప్రతి